WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

నినాదం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం, ఫిబ్రవరి 28, 2024 | సంపుటి - 20 | సంచిక 168 | వెల - 6 | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

ఎల్ఆర్ఎస్ ఉచితంగా అమలు చేయాలి

లేదంటే ప్రజలకు క్షమాపణలు చెప్పాలి: హరీష్

హైదరాబాద్:

కాంగ్రెస్ నేతలకు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా లేఅవుట్ల క్రమబద్ధీకరణ పథకంను ఉచితంగా అమలు చేయాలని, లేదంటే మోసపూరిత హామీ ఇచ్చినందుకు ప్రజలకు క్షమాపణ చెప్పాలని సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు డిమాండ్ చేశారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో హరీష్ రావు ఎక్స్(ట్విటర్) వేదికగా స్పందించారు.

02

రాడిసన్ డ్రగ్స్ కేసులో డైరెక్టర్

- తెరపైకి క్రిష్ జాగర్లమూడి పేరు
- సినీ సెలబ్రిటీల పాత్రపైనా పోలీసులు ఆరా

02

హైదరాబాద్,ఫిబ్రవరి27(నినాదం న్యూస్):

గచ్చిబౌలి రాడిసన్ హోటల్ డ్రగ్స్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో టాలీవుడ్ డైరెక్టర్ క్రిష్ జాగర్లమూడి పేరు తెరపైకి వచ్చింది. ఈ కేసుకు సంబంధించిన ఎఫ్ఐఆర్లో గచ్చిబౌలి పోలీసులు డైరెక్టర్ క్రిష్ పేరును చేర్చారు.

సోనియా మాటిస్తే శిలాశాసనమే..

ఆర్థికంగా ఇబ్బందులున్నా 6 గ్యారెంటీలు అమలు చేస్తాం

మరో రెండు గ్యారెంటీలకు శ్రీకారం చుట్టిన రేవంత్ రెడ్డి

అమల్లోకి వచ్చిన గృహజ్యోతి, 500కే సిలిండర్ పథకాలు

సచివాలయంలో లాంఛనంగా ప్రారంభించిన సిఎం

02

హైదరాబాద్,ఫిబ్రవరి27(నినాదం న్యూస్):

కాంగ్రెస్ హామీ ఇచ్చిన మేరకు మరో గ్యారెంటీలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మాటిస్తే కాంగ్రెస్ వెనకడుగు వేయబోదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇక సోనియాగాంధీ మాటిస్తే అది శిలాశాసనమని చెప్పారు. సెక్రటేరియట్లో 200 యూనిట్ల ఫ్రీ కరెంట్, రూ.500లకే గ్యాస్ సిలిండర్ పథకాలను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. ఇచ్చిన మాట ప్రకారం హామీలు అమలు చేస్తున్నామని చెప్పారు.

మూడు చోట్ల ఫార్మా విలేజెస్

- దావోస్ పర్యటనతో 40వేల కోట్ల పెట్టబడు వచ్చాయి
- ఫార్మా కంపెనీలకు అన్ని విధాలుగా ప్రభుత్వం అండ
- బయో ఏషియా సదస్సు ప్రారంభోత్సవంలో సిఎం రేవంత్

02

తెలంగాణలో మూడు చోట్ల ఫార్మా విలేజెస్ ఏర్పాటు చేయబోతున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. హెచ్ఐసీసీలో బయో ఆసియా `2024 సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో మూడు చోట్ల ఫార్మా విలేజెస్ ఏర్పాటు చేయబోతున్నామన్నారు. దావోస్ వేదికగా 40 వేల కోట్ల పెట్టుబడులు తెలంగాణకు తీసుకొచ్చామన్నారు. జినోమ్ వ్యాలీ ఫేజ్`2ను త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. మీ కలలను సాకారం చేసేందుకు అన్ని విధాలుగా సహకరిస్తామని రేవంత్ రెడ్డి తెలిపారు.

త్వరలోనే మెగా డిఎస్సీ

- భారీ స్థాయిలో ఉద్యోగాలు భర్తీ చేస్తాం
- తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం వచ్చింది
- పార్లమెంట్ ఎన్నికల్లోనూ సత్తా చాటాలి
- రాజీవ్ ఆరోగ్య శ్రీ రూ.10 లక్షలకు పెంచాం
- చేవెళ్ల సభలో సీఎం రేవంత్ రెడ్డి

02

మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ ఉపఎన్నిక షెడ్యూల్ విడుదల

మార్చి 11వ తేదీతో నామినేషన్ల స్వీకరణ

మార్చి 28న పోలింగ్, ఏప్రిల్ 2న ఓట్ల లెక్కింపు

హైదరాబాద్:

తెలంగాణలో మరో ఉపఎన్నికకు రంగం సిద్ధమయింది. మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు షెడ్యూల్ విడుదలయ్యింది. మార్చి 4న నోటిఫికేషన్ వెలువడనుండగా.. అదే రోజు నుండి నామినేషన్లు స్వీకరణ ఉంటుంది. మార్చి 11వ తేదీతో నామినేషన్లు స్వీకరణ గడువు ముగుస్తుంది. మార్చి 12న నానేషన్ల పరిశీలిస్తారు. మార్చి 14 వరకూ నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంటుంది. మార్చి 28న పోలింగ్, ఏప్రిల్ 2న ఓట్ల లెక్కింపు ఉంటుంది.

తరువాయి 2లో..

ప్రపంచ వాణిజ్యానికి ప్రధాన కేంద్రంగా భారత్

- దేశ సముద్ర బలాన్ని పెంచడంపై దృష్టి
- దక్షిణ ప్రాంత అభివృద్ధిని వేగవంతం చేయడానికి కృషి
- ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడి
- అంతరిక్ష మౌలిక సదుపాయాల ప్రాజెక్టుకు శంకుస్థాపన

వివరాలు 2లో..

నేటినుంచి పెరగనున్న ఉష్ణోగ్రతలు

హైదరాబాద్ : తెలంగాణలో బుధవారం నుంచి క్రమంగా ఉష్ణోగ్రతలు పెరగనున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. రెండు నుంచి మూడు డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు పెరగనున్నట్లు తెలిపింది. మార్చి రెండో వారం నుంచి ఉష్ణోగ్రతలు మరింత పెరుగుతాయని, మరో వైపు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశమూ ఉందని వెల్లడించింది.

కెటిఆర్ డిజాస్టర్ రాజకీయ నేత

- కెటిఆర్‌ను సిఎంగా ప్రకటిస్తే 3 సీట్లు మాత్రమే వచ్చేవి
- మేడిగడ్డ కుంగుబాటుపై బాధ్యతారాహిత్య ప్రకటనలు
- రోజా పులుసు రాణి అంటూ బండ్ల గణేశ్ విమర్శలు

02

నిమిషం ఆలస్యమైనా నో ఎంట్రీ

నేటినుంచి ఇంటర్ పరీక్షలు

- భారీగా ఏర్పాట్లు చేసిన బోర్డు అధికారులు
- సెంటర్ల వద్ద 144 సెక్షన్ అమలు

హైదరాబాద్,ఫిబ్రవరి27(నినాదం న్యూస్):

నేటినుంచి ఇంటర్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు బోర్డు అధికారులు తెలిపారు. అలాగే పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. నిముషం నిబంధన ఖచ్చితంగా అమలు చేస్తారు. మార్చి 19 వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. పరీక్షలకు సంబంధించిన హాల్‌టికెట్లను ఇంటరోబోర్డు ఇప్పటికే అందుబాటులో ఉంచినసంగతి తెలిసిందే. వెబ్‌సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపింది.

తరువాయి 2లో..

ఆయా తేదీల్లో ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. పరీక్షల నిర్వహణ కోసం రాష్ట్ర వ్యాప్తంగా 1,521 సెంటర్లను అధికారులు ఏర్పాటుచేశారు. వీటిలో 880 సెంటర్లను ప్రైవేట్ కాలేజీల్లో, 407 సెంటర్లను ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో, మరో 234 సెంటర్లను గురుకులాల్లో ఏర్పాటు చేశారు.

పరీక్షల కోసం 27,900 మంది ఇన్విజిలేటర్లు,విధులు నిర్వర్తించ నున్నట్లు ఇంటర్ బోర్డు తెలిపింది. అన్ని జిల్లాల్లోనూ అవసరాలకు తగ్గట్టుగా ప్రభుత్వ పాఠశాలల టీచర్లు, సిబ్బందిని పరీక్షల విధుల్లోకి తీసుకొంటున్నట్టు వివరించారు. కలెక్టర్లు, పోలీసు అధికారులు పరీక్షాకేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారు. చీఫ్ సూపరింటెండెంట్లు`1,521 మంది ఫ్లయింగ్ స్కాడ్`75 మంది సిట్టింగ్ స్కాడ్ ` 200 మంది విధులు నిర్వహించనున్నారు.

అడ్డగోలు ఆక్రమణలు..

- ఫుట్‌పాత్ లపై అక్రమ దుకాణాలు
- ప్రభుత్వాస్పత్రి పరిసరాలను వదలని వైనం
- ఇబ్బందులకు గురవుతున్న ప్రజలు
- జిఎంఆర్‌ను వేడుకున్నా ఫలితం సున్నా
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు, పట్టని అధికారులు

- మునగాల,ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్):

02

1న చలో మేడిగడ్డకు బిఆర్ఎస్ పిలుపు

కాళేశ్వరంపై రేవంత్ కుట్రలు బహిర్గతం చేస్తాం

- కాళేశ్వరం కొట్టుకుపోవాలన్నదే కాంగ్రెస్ నేతల ప్లాన్
- మరమ్మత్తులు చేయాల్సిందిపోయి విమర్శలతో కాలయాపన
- తెలంగాణలో ఎత్తిపోతలకు తప్ప మరో మార్గం లేదు
- బిఆర్ఎస్‌ను బద్నాం చేసే క్రమంలో రైతుప్రయోజానలకు దెబ్బ
- మీడియా సమావేశంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

హైదరాబాద్:

కాళేశ్వరం ప్రాజెక్టును కూల్చే కుట్ర చేస్తున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వం పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు. తమపై తప్పులు తోసే ప్రయత్నంలో భాగంగా కాళేశ్వరాన్ని తక్కువ చేసి చూపే ప్రయత్నాలు చేస్తున్నారని నిప్పులు చెరిగారు. కాళేశ్వరంలో నిజానిజాలను తెలియచేసేందుకు మార్చి1న 'ఛలో మేడిగడ్డ'కు కెటిఆర్ పిలుపునిచ్చారు. మంగళవారం నాడు మాజీమంత్రులతో కలసి తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన కేటీఆర్.. రేవంత్ సర్కార్‌పై తీవ్ర విమర్శలు చేశారు.

తరువాయి 2లో..

ఇసుక దందా

కోరలు చాస్తున్న ఇసుక మాఫియా

అక్రమ రవాణాకు రాజకీయ రంగు

విలాసాగర్ గ్రామమే అడ్డా

జయశంకర్ భూపాలపల్లి-జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్):

సహజ ప్రకృతి సంపదకు నిలయమైన తూర్పు మండలాల పై ఇసుక మాఫియా కన్ను పడింది. సహజ వనరైన ఈ ఇసుక దోపిడీకి పలువురు రాజకీయ అండను ఎంచుకున్నారు. గోదావరి నది తీరం వెంబడి ఉన్న కాటారం మండలంలోని విలాసాగర్ గ్రామాన్ని టార్గెట్ చేసుకొని ఇసుక వ్యాపారం జోరుగా సాగిస్తూ అడ్డగోలు దందా నిర్వహిస్తున్నారు.

02

రాడిసన్ డ్రగ్స్ కేసులో డైరెక్టర్

మొదటిపేజీ తరువాయి

క్రిష్ పేరు తెరపైకి రావడంతో మరోసారి టాలీవుడ్ ఇండస్ట్రీలో డ్రగ్స్ కలకలం మొదలైంది. మరికొందరు సినీ సెలబ్రిటీల పాత్రపైనా పోలీసులు ఆరా తీస్తున్నారు. డ్రగ్స్ పెడ్లర్ అబ్బాస్ స్టేట్‌మెంట్‌లో క్రిష్ పేరు ప్రస్తావించినట్లు పోలీసులు పేర్కొన్నారు. పార్టీ జరిగే సమయంలో వివేకానందతో పాటు.. రాడిసన్ హోటల్‌లో డైరెక్టర్ క్రిష్ ఉన్నట్లు తెలిపారు. గజ్జెల వివేక్ నిర్వహించిన పలు పార్టీలకు క్రిష్ హాజరైనట్లు పోలీసులు గుర్తించారు. దీంతో ఈ కేసులో ఆయన పేరును కూడా చేర్చారు. అయితే, ఆయన డ్రగ్స్ తీసుకున్నారా లేదా అనేది తెలియాల్సి ఉంది. హైదరాబాద్‌లోని స్టార్ హోటల్‌లో డ్రగ్స్‌తో పార్టీలు చేసుకుంటున్న రాజకీయ, వ్యాపార, సినీ పరిశ్రమతో సంబంధమున్న ముఠాను ఎస్‌వోటీ పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. సైబరాబాద్ కమిషనరేట్‌లో సీపీ అవినాశ్ మహంతి వెల్లడిరచిన వివరాల ప్రకారం.. గచ్చిబౌలిలోని ర్యాడిసన్ బ్లూ హోటల్‌లో కొకైన్‌తో డ్రగ్ పార్టీ జరుగుతున్నట్టు సమాచారం అందడంతో పోలీసులు హోటల్‌పై దాడిచేశారు. అప్పటికే ముఠా పరారు కావడంతో పార్టీ నిర్వాహకుడైన మంజీర గ్రూప్ ఆఫ్ కంపెనీస్ డైరెక్టర్ గజ్జల వివేకానంద ఇంటికి వెళ్లి సోదాలు చేశారు. అక్కడాయనకు పరీక్షలు నిర్వహించగా డ్రగ్స్ వాడినట్టు తేలడంతో అదుపులోకి తీసుకున్నారు. ఆయన ఇచ్చిన సమాచారంతో సయ్యద్ అబ్బాస్ అలీ జెఫ్రీ, నిర్భయ్, కేదార్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. పరారీలో ఉన్న మరో ఆరుగురి కోసం వేట ప్రారంభించారు. నిందితుల నుంచి కొకైన్ వాడిన కవర్లు, డ్రగ్స్‌కు ఉపయోగించిన పేపర్లు, మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. వివేకానంద బీజేపీ నేత కొడుకు కాగా, కేదార్ అలియాస్ కేదార్‌నాథ్ పలు కంపెనీల్లో డైరెక్టర్‌గా ఉన్నాడు. సినిమా నిర్మాతగానూ వ్యవహరిస్తున్నట్టు సమాచారం. వీరిద్దరి సెల్‌ఫోన్లను విశ్లేషిస్తున్నట్టు పోలీసులు తెలిపారు. వారు ముందుగానే ఫోన్లలోని డాటాను డిలీట్ చేశారని, ప్రత్యేక సాఫ్ట్‌వేర్ సాయంతో ఆ సమాచారాన్ని రిట్రీవ్ చేస్తున్నట్టు తెలిపారు. ఈ కేసులో మొత్తం పది మందిపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ కేసులో ఇప్పటికే పలువుర్ని అరెస్ట్ చేసిన పోలీసులు.. మిగతా వారి కోసం గాలిస్తున్నారు.

ఎల్ఆర్ఎస్ ఉచితంగా అమలు చేయాలి

మొదటిపేజీ తరువాయి

'హామీల అమలుపై మాట మార్చడం కాంగ్రెస్‌కు అలవాటుగా మారింది. అధికారంలోకి రాగానే, ఎల్ఆర్ఎస్‌ను రద్దు చేస్తామని, ఉచితంగా క్రమబద్ధీకరణ చేస్తామని చెప్పి ఇప్పుడు మాట తప్పి.. ఫీజు వసూలు చేసేందుకు సిద్ధమైంది. నో ఎల్ఆర్ఎస్ ` నో బీఆర్ఎస్ అంటూ గతంలో ప్రజలను రెచ్చగొట్టి.. ఇప్పుడు ఫీజు వసూలు చేస్తామనడం కాంగ్రెస్ నేతల మోసపూరిత మాటలకు నిదర్శనం. కాంగ్రెస్ నేతలకు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా, గతంలో మేం చేసిన ప్రకటనలకు అనుగుణంగా ఎల్ఆర్ఎస్‌ను ఎలాంటి ఫీజులు లేకుండా అమలు చేయాలి'అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

నిమిషం ఆలస్యమైనా నో ఎంట్రీ

మొదటిపేజీ తరువాయి

ఈ ఏడాది ఇంటర్ పరీక్షలకు మొత్తం 9,80,978 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. వీరిలో 4,78,718 మంది విద్యార్థులు పరీక్షలు రాయనుండగా.. ద్వితీయ సంవత్సరం నుంచి 5,02,260 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. సెకండియర్ పరీక్షలకు హాజరయ్యే వారిలో 58,071 మంది ప్రైవేట్ విద్యార్థులున్నారు.

ఇంటర్ వార్షిక పరీక్షలకు నిమిషం ఆలస్య మైనా అనుమతించబోమని అధికారులు తెలిపారు. విద్యార్థులు ఎలాంటి మానసిక ఒత్తిడికి లోను కాకుండా పరీక్షలు రాయాలని ఇంటర్ బోర్డ్ కార్యదర్శి శృతి ఓజా సూచించారు. పరీక్షల నేపథ్యంలో ఆమె సోమవారం హైదరాబాద్ నాంపల్లిలోని ఇంటర్‌బోర్డు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని చెప్పారు. అన్నిశాఖలతో సమన్వయం చేసుకుని.. గతానికి భిన్నంగా పరీక్షలు నిర్వహించాలని తాము సంకల్పించినట్టు పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, డ్యూయల్‌డెస్క్ బెంచీలు వంటి వసతులు కల్పించామని తెలిపారు. ఇంటర్ వార్షిక పరీక్షలకు నిమిషం ఆలస్యమైనా అనుమతించరు. సెల్‌ఫోన్లపై కఠిన ఆంక్షలు విధించారు. మాల్ ప్రాక్టీస్, కాపీయింగ్‌ను ప్రోత్సహించిన యాజమాన్యాలపై సెక్షన్ `25 ప్రకారం కఠిన చర్యలు తీసుకొంటారు. ప్రతీ పరీక్ష కేంద్రాల వద్ద 144వ సెక్షన్ అమల్లో ఉంటుంది. తెలంగాణలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల హాల్‌టికెట్లు విడుదలయ్యాయి. ఇంటర్ బోర్డు అధికారిక వెబ్‌సైట్‌లో హాల్‌టికెట్లు అందుబాటులో ఉంచారు. మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఎస్సెస్సీ లేదా మొదటి ఏడాది హాల్‌టికెట్ నంబరుతో థియరీ పరీక్షల హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. రెండో ఏడాది వారు మొదటి సంవత్సరం లేదా రెండో ఏడాది హాల్‌టికెట్ నంబరుతో డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. హాల్‌టికెట్లలో ఫోటోలు, సంతకాలు, ఇతర సవరణలు అవసరమైతే కళాశాల ప్రిన్సిపల్ దృష్టికి తీసుకువెళ్లి, సరిచేయించుకునే వెసులుబాటు ఉంటుంది.

కెటిఆర్ డిజాస్టర్ రాజకీయ నేత

హైదరాబాద్: కేటీఆర్ రాజకీయ పరంగా డిజాస్టర్ అని కాంగ్రెస్ నేత, సినీ నిర్మాత బండ్ల గణెళిష్ పేర్కొన్నారు. వందల యూ ట్యూబ్ ఛానెల్స్ పెట్టి రేవంత్‌ని తిట్టిస్తున్నారన్నారు. కేటీఆర్ కాల్ చేస్తే ఆ పార్టీ అభ్యర్థులు పారిపోతున్నారన్నారు. మేం ఆరు గ్యారంటీలతో పాటు స్వేచ్ఛ అనే 7వ గ్యారెంటీ ఇచ్చామన్నారు. మీ హయాంలో ముఖ్యమంత్రికి చెప్పు చూపిస్తే ఎన్‌కౌంటర్ చేయించే వాళ్లని.. రాళ్లతో కొట్టి చంపించే వాళ్లన్నారు. కేటీఆర్‌ని ముఖ్యమంత్రిగా ప్రకటిస్తే 3 సీట్లు కూడా రాకపోయేవని బండ్ల గణెళిష్ అన్నారు. ఈ మేరకు బండ్ల గణెళిష్ మంగళవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై రెచ్చిపోయారు. గాంధీ భవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడుతూ.. తండ్రి పేరు అడ్డు పెట్టుకునే కేటీఆర్ రాజకీయాల్లోకి వచ్చారన్నారు. కేసీఆర్ కొడుకుగా తప్ప కేటీఆర్‌కి ఏ గుర్తింపూ లేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పోరాట యోధుడని.. బీఆర్ఎస్ పెట్టిన చిత్ర హింసలు, మానసిక క్షోభను అధిగమించి మరీ ముఖ్యమంత్రి అయ్యారని బండ్ల గణెళిష్ పేర్కొన్నారు. కేటీఆర్ చుట్టూ వై, లాగా ఈగో ఉంటుందన్నారు. రేవంత్ సీఎం కావడంతో కేటీఆర్ బాధపడుతున్నాడన్నారు. ఇల్లు కొనుక్కోవడానికి కేటీఆర్ అమెరికా వెళ్లారన్నారు. కేటీఆర్ హయాంలో పని చేసిన ఆఫీసర్ల దగ్గర కోట్లాది రూపాయల నల్లధనం దొరుకుతోందన్నారు. ఏపీ మంత్రి రోజాపైనా బండ్ల గణెళిష్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రోజా డైమండ్ రాణి అని.. రేవంత్ ఫైటర్, జగన్ ఆక్సిడెంట్ సీఎం అని పేర్కొన్నారు. తండ్రి చనిపోతే సీఎం అయిన వ్యక్తులు ఉన్నారన్నారు. పులుసు వండి పెట్టావ్ కాబట్టి.. పులుసు రాణి మాత్రమే కాకుండా రోజా ఐటం రాణి అని పేర్కొన్నారు. మేడిగడ్డ కి వెళ్లి బీఆర్ఎస్ నాయకులు ఏం చేస్తారని ప్రశ్నించారు. మేడిగడ్డను ఎలా నాశనం చేశారో చూసి వస్తారా? అని బండ్ల గణెళిష్ ప్రశ్నించారు. మేడిగడ్డ కూలిపోతే మాదే బాధ్యత అని బీఆర్ఎస్ చెప్పాలన్నారు. పనికిరానప్పుడు తీసేయడం తప్ప ఏం చేస్తారని ప్రశ్నించారు. మూడు పిల్లర్లు ముప్పై పిల్లర్లు కాకుండా కాపాడుతున్నామని బండ్ల గణెళిష్ పేర్కొన్నారు.

సోనియా మాటిస్తే శిలాశాసనం

మొదటిపేజీ తరువాయి

పేదల ఇండ్లలో వెలుగులు నింపుతున్నా మన్నారు. చేవెళ్లలో లక్షమంది మహిళల ముందు రెండు గ్యారంటీలను ప్రారంభించాలను కున్నాం కానీ ..మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నిక కోడ్ వల్ల చేవెళ్లలో ప్రారంభించలేక పోయామని సిఎం అన్నారు. అందుకే సెక్రటేరియట్ లో రెండు గ్యారంటీలను ప్రారంభిస్తున్నామని చెప్పారు. పేదలకు గ్యాస్ సిలిండర్ ఇవ్వాలన్న ఆలోచన కాంగ్రెస్ దేనన్నారు. ఆనాడు దీపం పథకం కింద మహిళలకు రూ. 400 లకే కాంగ్రెస్ గ్యాస్ సిలిండర్ ఇచ్చిందన్నారు. బీజేపీ వచ్చాక గ్యాస్ సిలిండర్ ధర రూ.1200 లకు పెరిగింది.. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా రూ. 500లకే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామని చెప్పారు. తాము ఇచ్చిన హామీలను నమ్మే ప్రజలు కాంగ్రెస్ కు ఓటేశారు..ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు. సోనియా మాటిస్తే తెలంగాణలో తప్పకుండా చేస్తామన్నారు. ఆర్థికంగా నియంత్రణ పాటిస్తూ ముందుకెళ్తున్నామని చెప్పారు. నూటికి నూరుశాతం గ్యారంటీలు అమలు చేస్తాం.. ఎవరెన్ని ఎలాంటి దుష్ప్రచారాలు చేసినా నమ్మొద్దని సూచించారు. దేశంలో తెలంగాణ నమూనా తీసుకొస్తామని తెలిపారు. కట్టెల పొయ్యి నుంచి మహిళలకు విముక్తి కల్పించాలని ఆనాటి యూపీఏ ప్రభుత్వం భావించి.. రూ.1,500కే దేశంలోని పేదలందరికీ గ్యాస్ కనెక్షన్లు ఇచ్చింది. రూ.400 ఉన్న గ్యాస్ సిలిండర్ ధరను కేంద్రంలోని భాజపా రూ.1,200కి పెంచింది. పేదలకు గ్యాస్ సిలిండర్ భారం తగ్గించాలని రూ.500కే సిలిండర్ ఇస్తున్నాం. ఎన్నికలప్పుడు ప్రచారాలు చేసినా మా ప్రభుత్వం ఆర్థిక నియంత్రణ పాటిస్తూ.. ఆరు గ్యారంటీలు అమలు చేసి తీరుతుంది' అని సీఎం స్పష్టం చేశారు. కార్యక్రమంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతోపాటు మంత్రులు, అధికారులు పాల్గొన్నారు.ఎన్నో ఆర్థిక ఇబ్బందులున్నా పథకాలు అమలు చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కఅన్నారు. విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంటున్నామన్నారు. బడుగుబలహీన వర్గాల కోసం ఈ ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు. దేశమంతా ఈ రెండు గ్యారంటీల కోసం ఎదురు చూస్తుందన్నారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా వెనకడుగు వేయబోమన్నారు. ఆర్థిక పరిస్థితిని చక్కబెడుతూనే హామీలు అమలు చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలపై బీఆర్ఎస్ రోజూ దష్ప్రచారం చేస్తోందన్నారు. 200 యూనిట్లు వాడే వారికి మార్చిలోపు జీరో కరెంట్ బిల్లు వస్తుందని చెప్పారు భట్టి. పథకాల అమలులో ఎలాంటి ఆంక్షలు విధించడం లేదన్నారు. అసాధ్యాన్ని సుసాధ్యం చేయడమే కాంగ్రెస్ లక్ష్య మన్నారు. అర్హులు మిగిలి ఉంటే మండలాఫీసుల్లో అప్లై చేసుకోవాలి..ఇది నిరంతర ప్రక్రియ అని భట్టి విక్రమార్క చెప్పారు. ఎన్నో ఆర్థిక ఇబ్బందులున్నా పథకాలు అమలు చేస్తున్నామన్నారు. విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంటున్నామని చెప్పారు. బడుగుబలహీన వర్గాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. దేశమంతా ఈ రెండు గ్యారంటీల కోసం ఎదురుచూస్తుందన్నారు. ఎన్ని ఇబ్బందులున్నా హామీల అమలులో వెనకడుగు

వేయబోమని తెలిపారు. ఆర్థిక పరిస్థితిని చక్కబెడుతూనే హామీలు అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్ర చరిత్రలో ఈరోజు శుభపరిణామం అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. రెండు గ్యారంటీలు మహిళలు మర్చిపోలేని అద్భుత పథకాలన్నారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతీ కుటుంబానికి ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పారు. గ్యాస్ సిలిండర్ ధర ఎంతున్న రూ.500లకే ఇస్తామన్నారు. 40 లక్షల కుటుంబాలకు లబ్ది చేకూరుతుందని చెప్పారు. అర్హులు ఎవరైనా ఉంటే బాధపడొద్దని..ఆరు గ్యారంటీల్లో త్వరలోనే మరో రెండు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పారు.

మూడు చోట్ల ఫార్మా విలేజెస్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్‌ను లైఫ్ సైన్సెస్‌కు రాజధానిగా మారుస్తామన్నారు. ఫార్మా ఉత్పత్తుల్లో 1/3 హైదరాబాద్ నుంచే వస్తున్నాయన్నారు. ఫార్మా రంగానికి హైదరాబాద్ ప్రపంచ వేదికగా ఉందని.. ప్రభుత్వం తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని రేవంత్ తెలిపారు. ఫార్మా విలేజ్‌లకు రూపకల్పన చేశామన్నారు. కరోనా ఎన్నో ఇబ్బందులను సృష్టించిందన్నారు. ఆ సమయంలో హైదరాబాద్‌లో ఉత్పత్తి అయిన కరోనా టీకాలు ప్రపంచ వ్యాప్తంగా సరాఫరా అయ్యాయన్నారు. ఫార్మా రంగానికి చెందిన ప్రతినిధులతో ఇటీవలే సమావేశమయ్యానన్నారు. ఎలాంటి సమయంలోనైనా సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని హామీ ఇస్తున్నామన్నారు. హైదరాబాద్‌లో పెట్టుబడులు పెడుతున్న ఫార్మా రంగ ప్రతినిధులకు రేవంత్ అభినందనలు తెలిపారు. ప్రతిష్టాత్మక 21వ బయో ఆసియా సదస్సుకు హైదరాబాద్ వేదిక అయిందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. హెచ్ఐసీసీలో బయో ఆసియా`2024 సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. ప్రపంచ ఆర్థిక సదస్సులో తెలంగాణకు 40వేల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయన్నారు. కొత్త ప్రభుత్వంపై పెట్టుబడిదారులకు ఉన్న నమ్మకానికి ఇది నిదర్శనమన్నారు. పారిశ్రామికవేతలకు ప్రభుత్వం అన్ని రకాల ప్రోత్సాహాన్ని అందిస్తామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కొత్త జీవ వైద్య విధానాన్ని అందుబాటులోకి తీసుకోస్తామని చెప్పారు. కేవలం పరిశ్రమల స్థాపనే కాకుండా సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకొని ఉద్యోగాల కల్పన చేసే విధంగా పాలసీ రూపొందిస్తామన్నారు. రాష్ట్రాన్ని నైపుణ్య శిక్షణ కేంద్రంగా మార్చేలా సీఎం రేవంత్ రెడ్డి ప్రణాళిక సిద్ధం చేశారన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు ఆయా రంగాల్లో నైపుణ్యం సాధించేలా తగిన శిక్షణ ఇచ్చేలా విధానం రూపొందిస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడిరచారు. రాష్ట్ర రాజధానిలో 21వ బయో ఆసియా ` 2024 సదస్సు మంగళవారం ప్రారంభమైంది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సదస్సులో పాల్గొన్నారు. జీవవైవిధ్య, సాంకేతిక రంగాల్లో విప్లవాత్మక మార్పులపై ఇందులో చర్చించనున్నారు. పరిశోధనలు చేస్తున్న అంకుర సంస్థలకు ప్రోత్సాహకాలు, చేయూతపై నిర్ణయాలు తీసుకోనున్నారు.

ఇసుక దందా

మొదటిపేజీ తరువాయి

పల్లెల్లో సిసి రోడ్లు కోసం పర్మిషన్ తెచ్చుకొని మానేరు నుండి ట్రాక్టర్ ద్వారా సమీప విలాసాగర్ గ్రామం లో ఇసుక డంపులు చేసి ఆ డంపు ఇసుకను లారీలో నింపి హైదరాబాదుకు తరలిస్తున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఇసుక మాఫియా సులువు మార్గంలో డబ్బు సంపాదించే తపనతో ఈ ఇసుక దందా నిర్వహిస్తున్నారు.ప్రజలు నాయకులకు ఇచ్చిన అధికారాన్ని ప్రజల శ్రేయస్సుకు ఉపయోగించకుండా దుర్వినియోగం చేస్తూ ఇసుక మాఫియాతో చేతులు కలిపి అధికారులను ఆట బొమ్మలను చేసి సహజ వనరుల దోపిడీకి పాల్పడుతున్నారు. ప్రశ్నించే వారిని నయానో భయానో ఒప్పించడం, సూటిగా వెళ్లే అధికారులపై ఒత్తిడి తేవడంతో వారు చేష్టలుడికి చోద్యం చూస్తున్నారు. దీంతో జనానికి చట్టం పై నమ్మకం పోతున్నది. గోదావరి తీర ప్రాంతం వరకు ఉన్న గ్రామాలను ఆధారంగా చేసుకుని ఇసుకను పక్క జిల్లాలకు తరలిస్తూ అడ్డదారిలో సొమ్ము చేసుకుంటున్నారు. అధికారులు దాడులు నిర్వహించి సంబంధిత ప్రోక్లైన్లను, లారీలను, ట్రాక్టర్లను అదుపులోకి తీసుకున్నా అరగంటలో ఒక్క ఫోన్ కాల్ తో విడిపించుకొని వెళ్లడం పరిపాటిగా మారిపోయింది. దీంతో పలు ట్రాక్టర్ యజమానులు సైతం ఇసుక తరలించడం పనిగా పెట్టుకుని పైరవీలతో ముందుకు సాగుతున్నారు. ఇంటి పని కోసం ట్రక్కు ఇసుక తెచ్చుకుంటే అడ్డగించి వేలాది రూపాయలు జరిమానా వేసే రెవెన్యూ సిబ్బంది అక్రమంగా పక్కదారుల గుండా తరలించే తంతును తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తూ చేతులు తడుపుకొని, చల్లగా ఉంటున్నారని జనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితి ఇలాగే కొనసాగితే చట్టాల్ని చూరులో పెట్టి మాఫియా ముఠాలు, రాజకీయ అండదండాలతో ఏదేచ్చగా ఇసుక దోపిడీ చేస్తారనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. అడ్డువచ్చే అధికారులను ఉన్నత స్థాయి అండదండలతో కొందరు నేతలు తమ పని చెల్లుబాటు చేయించుకుంటున్నారని, ప్రశ్నించే వారిని, అడ్డుకునే వారిని అధికారం పేరుతో నాయకులు భయపెడుతున్నారు. ఈ ప్రాంతంలో పుట్టగొడుగుల్లాగా పుట్టుకొస్తున్నారు. అక్రమ ఇసుక దందాకు కేరాఫ్ అంటూ అధికారం దాని స్వేచ్ఛతకు మచ్చ తెచ్చే విధంగా వ్యక్తిగత ప్రయోజనాల కోసమే రాజకీయాలు చేయడం పట్ల జనం అసహించుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు పారదర్శకంగా వ్యవహరించి చట్టం పట్ల జనానికి గౌరవం పోకుండా ఉండేవిధంగా ప్రవర్తించాలని, అక్రమార్కుల జేబుల్లో చట్టం బీటలుగా మారకుండా ప్రకృతి నిలయలైన గోదావరి మానేరు ఇసుక అక్రమ దందాలను అడ్డుకట్ట వేయాలని కోరుతున్నారు.

త్వరలోనే మెగా డిఎస్సీ

హైదరాబాద్ :

తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నిర్వహించిన'జనజాతర' బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో చూపించిన మాదిరి పార్లమెంట్ ఎన్నికల్లోనూ సత్తా చాటాలని పార్టీ నేతలకు పిలుపునిచ్చారు. గత ప్రభుత్వంలో అణిచివేతకు గురైన అందరూ కాంగ్రెస్ వైపు ఉన్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ విజయంలో ఎందరో కార్యకర్తలు శ్రమ, రక్తం ఉందన్నారు. కార్యకర్తల త్యాగాన్ని ఎప్పటికీ మర్చిపోలేనన్నారు. వాళ్ల రుణం తీర్చుతానని టైమ్ వచ్చిందన్నారు. సోనియా గాంధీ సెప్టెంబర్ 17వ తేదీన తెలంగాణకు వచ్చి ఆరు గ్యారంటీలు మాట ఇచ్చిందని గుర్తు చేశారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాజీవ్ ఆరోగ్య శ్రీ రూ.10 లక్షలకు పెంచామని తెలిపారు. ఇవాళ్ల పేద ప్రజలు సైతం పెద్ద పెద్ద కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్లి చికిత్సలు చేయించుకుంటున్నారని అన్నారు. పేదల గురించే కాదు.. నిరుద్యోగుల గురించి కేసీఆర్ ఏనాడూ ఆలోచించలేదని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు.2 లక్షల ఉద్యోగాలను పూర్తి చేస్తామన్నారు. గత ప్రభుత్వం ప్రాణహిత– చేవెళ్ల ప్రాజెక్టు పక్కకు పెట్టి ఈ ప్రాంతానికి నీళ్లురాకుండా చేసిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అంతకు ముందు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రెండు గ్యారెంటీలను అమలు చేసి చూయించిందన్నారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ హస్తంలో ఆరు గ్యారంటీలను ఖచ్చితంగా అమలు చేస్తామన్నారు. ఈ పదేళ్లలో మోదీ సర్కార్ తెలంగాణకు ఇచ్చింది ఏమీ లేదన్నారు. విభజన హామీలను నెరవేర్చని బీజేపీకి ఎందుకు ఓటు వేయాలని ఆయన ప్రశ్నించారు.

ప్రపంచ వాణిజ్యానికి ప్రధాన కేంద్రంగా భారత్

తిరువనంతపురం :

ప్రధాని నరేంద్ర మోదీ మంగళవారం దక్షిణాది రాష్ట్రాల్లో పర్యటనను ప్రారంభించారు. ఈ సందర్భంగా తిరువనంతపురంలోని విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్‌లో అంతరిక్ష మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను మోదీ ప్రారంభించారు. ఆయన కేరళతో పాటు తమిళనాడులో పర్యటించనున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కేరళలోని కొచ్చిలో రూ. 4,000 కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ ప్రాజెక్టులలో కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ వద్ద 310–మీటర్ల పొడవు గల న్యూ డ్రై డాక్ ఇంటర్నేషనల్ షిప్ రిపేర్ ఫెసిలిటీ, పుతువైపీన్‌లోని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ ఇంపోర్ట్ టెర్మినల్ ఉన్నాయి. ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ఈ రోజు, భారత దేశం ప్రపంచ వాణిజ్యానికి ప్రధాన కేంద్రంగా మారుతున్నప్పుడు, దేశ సముద్ర బలాన్ని పెంచడంపై దృష్టి పెడుతున్నామన్నారు. ఈ ప్రాజెక్టులు దేశంలోని దక్షిణ ప్రాంత అభివృద్ధిని వేగవంతం చేయడానికి సహాయపడతాయని ఆయన అన్నారు. దీంతో తిరువనంతపురం పోలీసులు ఉదయం 5 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నగరంలో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. బుధవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉంటాయి. అంతర్జాతీయ టెర్మినల్‌కు వెళ్లే వారు వెంపాలవట్టం, చక్కా ఫ్లై ఓవర్, ఈంచక్కల్ వద్ద ఉన్న అనంతపురి హాస్పిటల్ సర్వీస్ రోడ్డు మీదుగా వెళ్లాలని తెలిపారు.

అడ్డగోలు ఆక్రమణలు..

మునగాల,ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్): నేషనల్ హైవే 65 మునగాల మండల కేంద్రం ప్రారంభంలో యూటర్న్ సమీపంలో ప్రభుత్వ హాస్పటల్ ఎదురుగా,సర్వీస్ రోడ్డు పక్కన ఫుట్ పాత్ స్థలాలు పూర్తిగా కబ్జా చేసి ఎవరికి వారే తమ తమ దుకాణాలను ఏర్పాటు చేసుకొని అటు ప్రజలకు, ఇటు ప్రయాణికులకు, వాహనదారులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న సంబంధిత అధికారులు కానీ, పోలీసులు కానీ ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని మునగాల ప్రజలతో పాటు, తరచూ వివిధ అవసరాల కోసం మండల కేంద్రానికి వచ్చే వివిధ గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. అసలు విషయం ఏమిటంటే..... మునగాల మండల కేంద్రం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా సర్వీస్ రోడ్డు పక్కన పాదాచారులకు ఉపయోగపడే ఫుట్ పాత్ స్థలాన్ని గ్రామానికి చెందిన కొందరు ఆక్రమించి డబ్బా కోట్లు,షట్టర్లు, హోటల్ లను ఏర్పాటు చేసుకొని యదేచ్చగా తమ తమ వ్యాపారాలను మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగిస్తూ... ద్విచక్ర వాహనాలతో పాటు భారీ వాహనాలు, ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. నిత్యం రద్దీతోపాటు, బస్ స్టాప్ అదే ప్రదేశంలో నేషనల్ హైవే యుటర్న్ ఉండటంతో సహజంగా జనాల రద్దీ ఉంటుంది. అటువంటి ప్రదేశంలో కనీసం ప్రయాణికులు నిలబడటానికి కనీసం స్థలం కూడా లేకుండా లేకుండా పోవడంతో ఎండలోనాన కష్టాలు అనుభవిస్తున్నారు. గతంలో యూటర్న్ సమీపన అనేక రోడ్డు ప్రమాదాలు జరిగి అనేకమంది మృత్యువాతతో పాటు, తీవ్ర గాయాల పాలు కావడం అనేది కోకొల్లలుగా ఉన్నాయి. ఒకరకంగా ఈ ప్రదేశం యాక్సిడెంట్లకి డేంజర్ స్పాట్... అని అటు పోలీసులకు, ఇటు ప్రజా ప్రతినిధులకు, గ్రామంలో ఉన్న చిన్న పెద్దలతో పాటు అందరికీ తెలిసిన జగమెరిగిన సత్యం.... అంతా తెలిసి కూడా ప్రమాదాల నివారణకు, వాహనదారుల ఇబ్బందులకు, ట్రాఫిక్ నియంత్రణకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయం. నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రదేశంలో దుకాణాల వద్ద జనాలు గుమి కుడటం, తగాదాలు, పంచాయతీలు జరగటం వల్ల ట్రాఫిక్ సమస్య ఏర్పడి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాహనదారులు ఆరోపిస్తున్నారు.

కెటిఆర్ డిజాస్టర్ రాజకీయ నేత

హైదరాబాద్ :

కేటీఆర్ రాజకీయ పరంగా డిజాస్టర్ అని కాంగ్రెస్ నేత, సినీ నిర్మాత బండ్ల గణెళిష్ పేర్కొన్నారు. వందల యూ ట్యూబ్ ఛానెల్స్ పెట్టి రేవంత్‌ని తిట్టిస్తున్నారన్నారు. కేటీఆర్ కాల్ చేస్తే ఆ పార్టీ అభ్యర్థులు పారిపోతున్నారన్నారు. మేం ఆరు గ్యారంటీలతో పాటు స్వేచ్ఛ అనే 7వ గ్యారెంటీ ఇచ్చామన్నారు. మీ హయాంలో ముఖ్యమంత్రికి చెప్పు చూపిస్తే ఎన్‌కౌంటర్ చేయించే వాళ్లని.. రాళ్లతో కొట్టి చంపించే వాళ్లన్నారు. కేటీఆర్‌ని ముఖ్యమంత్రిగా ప్రకటిస్తే 3 సీట్లు కూడా రాకపోయేవని బండ్ల గణెళిష్ అన్నారు. ఈ మేరకు బండ్ల గణెళిష్ మంగళవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై రెచ్చిపోయారు. గాంధీ భవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడుతూ.. తండ్రి పేరు అడ్డు పెట్టుకునే కేటీఆర్ రాజకీయాల్లోకి వచ్చారన్నారు. కేసీఆర్ కొడుకుగా తప్ప కేటీఆర్‌కి ఏ గుర్తింపూ లేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పోరాట యోధుడని.. బీఆర్ఎస్ పెట్టిన చిత్ర హింసలు, మానసిక క్షోభను అధిగమించి మరీ ముఖ్యమంత్రి అయ్యారని బండ్ల గణెళిష్ పేర్కొన్నారు. కేటీఆర్ చుట్టూ వై లాగా ఈగో ఉంటుందన్నారు. రేవంత్ సీఎం కావడంతో కేటీఆర్ బాధపడుతున్నాడన్నారు. ఇల్లు కొనుక్కోవడానికి కేటీఆర్ అమెరికా వెళ్లారన్నారు. కేటీఆర్ హయాంలో పని చేసిన ఆఫీసర్ల దగ్గర కోట్లాది రూపాయల నల్లధనం దొరుకుతోందన్నారు. ఏపీ మంత్రి రోజాపైనా బండ్ల గణెళిష్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రోజా డైమండ్ రాణి అని.. రేవంత్ ఫైటర్, జగన్ ఆక్సిడెంట్ సీఎం అని పేర్కొన్నారు. తండ్రి చనిపోతే సీఎం అయిన వ్యక్తులు ఉన్నారన్నారు. పులుసు వండి పెట్టావ్ కాబట్టి.. పులుసు రాణి మాత్రమే కాకుండా రోజా ఐటం రాణి అని పేర్కొన్నారు. మేడిగడ్డ కి వెళ్లి బీఆర్ఎస్ నాయకులు ఏం చేస్తారని ప్రశ్నించారు. మేడిగడ్డను ఎలా నాశనం చేశారో చూసి వస్తారా? అని బండ్ల గణెళిష్ ప్రశ్నించారు. మేడిగడ్డ కూలిపోతే మాదే బాధ్యత అని బీఆర్ఎస్ చెప్పాలన్నారు. పనికిరానప్పుడు తీసేయడం తప్ప ఏం చేస్తారని ప్రశ్నించారు. మూడు పిల్లర్లు ముప్పై పిల్లర్లు కాకుండా కాపాడుతున్నామని బండ్ల గణెళిష్ పేర్కొన్నారు.

మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ ఉపఎన్నిక షెడ్యూల్ విడుదల

మహబూబ్ నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గ కోటాలో ఎమ్మెల్సీగా ఉన్న కసిరెడ్డి నారాయణరెడ్డి.. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేశారు. బీఆర్ఎస్ ను వీడి.. హస్తం అందుకున్న ఆయన.. కల్వకుర్తి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ తరపున పోటీ చేసి గెలిచారు. ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన ఆయన.. ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయడంతో ఆ స్థానం ఖాళీ అయింది. దీంతో అక్కడ ఉపఎన్నిక అనివార్యమైంది. లోక్ సభ ఎన్నికలకంటే ముందే ఇక్కడ ఎమ్మెల్సీ ఉపఎన్నిక నిర్వహించాలని ఈసీ నిర్ణయించింది. ఈ మేరకు సోమవారం షెడ్యూల్ విడుదల చేసింది. కాగా.. ఇటీవల జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి పోటీ చేసిన ఎమ్మెల్యేలుగా గెలిచిన కడియం శ్రీహరి, కౌశిక్ రెడ్డి సైతం ఎమ్మెల్సీ పదవులకు రాజీనామా చేశారు. కడియం శ్రీహరి స్టేషన్ ఘన్ పూర్ నుంచి, కౌశిక్ రెడ్డి హుజూరాబాద్ నుంచి పోటీ చేసి విజయం సాధించారు. ఆ ఎమ్మెల్సీ స్థానాలను కాంగ్రెస్ దక్కించుకుంది. పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, ఎన్ఎస్ యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ ఎమ్మెల్సీలయ్యారు. గవర్నరర్ కోటాలో ప్రొఫెసర్ కోదండరాం, మీర్ అమీర్ అలీఖాన్ లు ఎంపికయ్యారు. ఈ క్రమంలో మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ స్థానాన్ని కూడా కాంగ్రెస్ దక్కించుకుంటుందా లేక బీఆర్ఎస్ గెలుస్తుందా అన్నది ఆసక్తిగా మారింది.

1న చలో మేడిగడ్డకు బిఆర్ఎస్ పిలుపు

మొదటిపేజీ తరువాయి

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన 3 బ్యారేజీలు కొట్టుకుపోవాలని సీఎం రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. మేడిగడ్డకు తక్షణమే మరమ్మత్తులు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో అనేక ప్రాజెక్టులకు ఇలాంటి దుస్థితి వచ్చిందని కొన్ని రుజువులు చూపారు. కాళేశ్వరం ప్రాజెక్టుల వల్లే పాతాళ గంగ పైకి వచ్చిందని.. భూగర్భజలమట్టం పెరిగిందని అన్నారు. తెలంగాణలో ఎత్తిపోతలకు తప్ప మరోమార్గం లేదని అన్నారు. ఇందుకోసం ఎంతడబ్బయినా ఖర్చుచేసి నీరు వాడుకో వాల్సిందే అన్నారు. ప్రజల అవసరాల ముందు డబ్బు ఖర్చు లెక్క కాదన్నారు. అయితే ఈ వాస్తవాలను వక్రీకరించి కాంగ్రెస్ నేతలు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని మండిపడ్డా. తెలంగాణకు నీరు కావాలంటే ఎత్తి పోయాల్సిందేనని కేటీఆర్ వివరించారు. తెలంగాణ రాష్ట్ర భౌగోళిక పరిస్థితి అలా ఉందని, మరో ప్రత్యామ్నాయం లేదన్నారు. ఇంజినీర్స్ చెప్పారు కాబట్టే ఎత్తి పోతలకు డిజైన్ చేశామని కేటీఆర్ వివరించారు. ఖర్చులు లాభాల లెక్కలు వేస్తే హాస్పిటల్స్, ఐఐటిలు కట్టొద్దని వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని కేటీఆర్ ఫైర్ అయ్యారు. నీళ్లు రాకుండానే తెలంగాణ భూముల ధరలు పెరిగాయా? అని ప్రశ్నించారు. అసలు పనిని తాము చేశామని.. మిగిలిపోయిన కొసరు పని చేయకుండా తమను బద్నాం చేస్తున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ నిప్పులు చెరిగారు.కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని ఆరోపించిన కేటీఆర్.. మార్చ్ 1వ తేదీన 'చలో మేడిగడ్డ' కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఆ రోజున ఉదయం 8 గంటలకు 200 మందితో మేడిగడ్డకు వెళ్తామన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సహా ముఖ్య నేతలందరితో కలిసి దశల వారీగా కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శిస్తామని చెప్పారు. 'ఛలో మేడిగడ్డ' కార్యక్రమానికి కాంగ్రెస్ వాళ్లు వస్తానంటే వాళ్లను కూడా తీసుకెళ్తామన్నారు. అన్ని వాస్తవాలను ప్రజలకు వివరిస్తామని కేటీఆర్ తెలిపారు. దురదృష్టవశాత్తు రెండు పిల్లర్లకు పగుళ్లు వచ్చాయని.. గతంలో కూడా ఇలాంటి ఘటనలు జరిగాయని పేర్కొన్నారు కేటీఆర్. బెంగాల్‌లో ఫరక్కా బ్యారేజ్ కూలిందని గుర్తు చేశారు. తెలంగాణలో కడెం ప్రాజెక్టు, సింగూరు, మూసి గేట్లు కొట్టుకుపోయాయని, గుండ్లవాగు ప్రాజెక్ట్ సైతం కొట్టుకు పోయిందని కేటీఆర్ పేర్కొన్నారు. గుజరాత్‌లో మచ్చు ప్రాజెక్ట్ కూలిపోతే 2వేల మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. మేడిగడ్డ బ్యారేజీలో మూడు పియర్స్ కుంగితే సరి చేయొచ్చనని కేటీఆర్ చెప్పారు. మేడిగడ్డలో కాఫర్ డ్యామ్ కట్టి రిపేర్ చేయొచ్చన్నారు. మేడిగడ్డపై విచారణ చేయాలని.. బాధ్యులు పై చర్యలు తీసుకోవాలని కేటీఆర్ పునరుద్ఘాటించారు. కాళేశ్వరం అంటే ఒక మేడిగడ్డ మాత్రమే కాదని.. 3 బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 21 పంప్ హౌజ్ లు, 203 కిలోమీటర్ల సొరంగాలు, 1,531 కిలో మీటర్ల మేర కాలువలు, 98 కిలో మీటర్ల ప్రెజర్ మెయిన్స్, 141 టిఎంసీల స్టోరేజ్ కెపాసిటీ, 530 మీటర్ల ఎత్తుకు నీళ్ల ఎత్తిపోత, 240 టీఎంసీల వినియోగం.. ఇలా అన్నింటి సమహారమే కాళేశ్వరం అని కేటీఆర్ వివరించారు. కాళేశ్వరం అంటే కేవలం మేడిగడ్డ మాత్రమే అన్నట్లు ప్రభుత్వం దుష్ప్రచారం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'అందుకే కాళేశ్వరంలో పొంగిపొర్లుతున్న నీళ్లను ప్రజలకు చూపిస్తాం. మేడిగడ్డకు కూడా మా పార్టీ ప్రతినిధి బృందం వెళ్తుంది. 40 లక్షల ఎకరాలకు నీరు అందించే కామధేనువు కాళేశ్వరం ప్రాజెక్టు. కాంగ్రెస్ పార్టీ ఎన్నో కేసులు వేసి ప్రాజెక్టు కట్టకుండా అడ్డంకులు సృష్టించింది. ఈ ప్రాజెక్టు పూర్తైతే కేసీఆర్ కి పేరు వస్తుందని దుర్మార్గంగా వ్యవహరించింది. కాంగ్రెస్ కుట్రలకు దాటుకుని 400 పైగా అనుమతులు సాధించాం.' అని పేర్కొన్నారు. ఆకలికేకల తెలంగాణ అన్నం గిన్నెగా మారిందని... దేశానికి అన్నపూర్ణగా రూపొందుకుందని అన్నారు. 'రైతులు 3 కోట్ల టన్నుల ధాన్యం పండిరచారు. ఎకరం రూ.3 లక్షలు ఉన్నది ఈ రోజు రూ.30 లక్షలైంది. ఇవన్నీ కాళేశ్వరం ద్వారా అందిన ప్రతిఫలాలు కాదా అని ప్రశ్నించారు. మీడియా సమావేశంలో మాజీమంత్రులు గంగుల కమలాకర్, జగదీష్ రెడ్డి, శ్రీనివాసగౌడ్, సత్యవతి రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్ రికవరీ బ్రాంచ్-1 (కోడ్-05172)
2వ అంతస్తు, TSRTC బిల్డింగ్ కమ్యూటర్స్ అమెనిటి సెంటర్, కోఠి,
హైదరాబాద్ -500095, తెలంగాణ రాష్ట్రం, ఇ-మెయిల్ ఐడి: sbi.05172@sbi.co.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధనలతో చదవబడు విధంగా స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/కుదువ పెట్టిన దిగువ తెలిపిన స్థిరాస్తిని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెక్యూర్డ్ క్రెడిటార్ వారి చీఫ్‌మేనేజర్/అధీకృత అధికారి స్వాధీనము చేసుకొని క్రింద తెలిపిన బకాయిలను వసూలు చేసుకొనుటకు సదరు ఆస్తులను **"ఎక్కడ ఎలా ఉందో మరియు ఏది ఎలా ఉందో అది అలానే ప్రాతిపదికన" తేది: 12.03.2023**న విక్రయించెదరు. ఆస్తుల రిజర్వు ధర మరియు బయానా కూడా దిగువ తెలుపబడినవి.

1) రుణగ్రహీత పేరు: శ్రీ యాదగిరి బాలయ్య తునికి (రుణగ్రహీత), తండ్రి: టి. ఎన్. బాలయ్య, నివాసం: ఇం.నెం. 29-88, సుభాష్ నగర్, తిరుమలగిరి, సికింద్రాబాద్-500015. **గృహ రుణ ఖాతా నెం. 10422011747 /AUCA 38573189649.**

మొత్తం బకాయిలు: 26.02.2024 నాటికి రూ. 19,82,465/- (రూపాయలు పంతొమ్మిది లక్షల ఎనభై రెండు వేల నాలుగు వందల అరవై ఐదు ఎనిమిది మాత్రమే) మరియు హైదరాబాద్, ఎల్.బి. నగర్, ఎస్‌సిజెలో డిక్రీ చేసిన రేటు ఓ.ఎస్. 260/2011 ప్రకారం భవిష్య వడ్డీ మరియు 27.02.2024 నుండి అనుషంగీక ఖర్చులు, వ్యయాలు, ఖర్చులు మరియు ఇతర అనుషంగీక వ్యయములు.

స్థిరాస్తిపై ఉన్న తెలిసిన అక్రమణల యొక్క సంక్షిప్త వివరణ: రంగారెడ్డి, అంబర్‌పేట ఎస్ఆర్‌ఓ, టి.బి. యాదగిరి పేరున ఉండి సేల్ డీడ్ నెం. 10023/2003, తేది: 23.10.2003 ప్రకారం రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా పెద్దఅంబర్‌పేట్, రంగారెడ్డి జిల్లా, హయత్‌నగర్ రెవెన్యూ మండలం, కవాడిపల్లి గ్రామం మరియు గ్రామ పంచాయితీ వద్దవున్న ఉదయ గార్డెన్స్‌లోని సర్వే నెం.లు 103, 178 మరియు 170/బి లలోని 200 చ.గ.లు లేదా 167.23 చ.మీ.ల విస్తీర్ణం గల ప్లాట్ నెం. జె-9 గల భూమి యావదాస్తి. **సరిహద్దులు:** ఉత్తరం: ప్లాట్ నం. జె-8, దక్షిణం: ప్లాట్ నం. జె-10, తూర్పు: 33' వెడల్పు రోడ్డు, పడమర: 33' వెడల్పు రోడ్డు.

రిజర్వు ధర: రూ. 11,70,000/-,	బయానా: రూ. 1,17,000/-,
బయానా దాఖలుకు ఆఖరు తేది: 11.03.2024	బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 20,000/-
వేలం తేది: 12.03.2024,	వేలం సమయం: మ. 03.00 గం॥ల నుండి సా. 4.00 గం॥ల వరకు.

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసిన తాకట్టు రుణ భారములు: రుణగ్రహీత 19.09.2003న బ్రాంచ్‌కు ఆస్తిని తనఖా పెట్టినారు మరియు బ్యాంక్ వారికి తనఖా విడిపించకుండా డాక్యుమెంట్ నెం. 10644/2005 తేది: 30.11.2005 ప్రకారం వత్సవాయి వెంకట రామకృష్ణం రాజుకు విక్రయించినారు.

ఆస్తి ఐడి నం. SBIN10422011747

2) రుణగ్రహీత పేరు: శ్రీ సత్యనారాయణ బి (రుణగ్రహీత), తండ్రి: బి. వల్లభ రావు, నివాసం: ఇం.నెం. 29-88, సుభాష్ నగర్, తిరుమలగిరి, సికింద్రాబాద్ -500015. **గృహ రుణ ఖాతా నెం. 10422011703/ AUCA 33753249897**

మొత్తం బకాయిలు: 26.02.2024 నాటికి రూ. 15,90,426/- (రూపాయలు పదిహేను లక్షల తొంభై వేల నాలుగు వందల ఇరవై ఆరు మాత్రమే) మరియు హైదరాబాద్, ఎల్.బి. నగర్, ఎస్‌సిజెలో డిక్రీ చేసిన రేటు ఓ.ఎస్. 261/2011 ప్రకారం భవిష్య వడ్డీ మరియు 27.02.2024 నుండి అనుషంగీక ఖర్చులు, వ్యయాలు, ఖర్చులు మరియు ఇతర అనుషంగీక వ్యయములు.

స్థిరాస్తిపై ఉన్న తెలిసిన అక్రమణల యొక్క సంక్షిప్త వివరణ: సత్యనారాయణ బి పేరున ఉండి సేల్ డీడ్ నెం. 602/2004, తేది: 27.01.2004 ప్రకారం రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా పెద్దఅంబర్‌పేట్, రంగారెడ్డి జిల్లా, హయత్‌నగర్ రెవెన్యూ మండలం, కవాడిపల్లి గ్రామం మరియు గ్రామ పంచాయితీ వద్దవున్న ఉదయ గార్డెన్స్‌లోని సర్వే నెం.లు 103, 178 మరియు 170/బి లలోని 200 చ.గ.లు లేదా 167.23 చ.మీ.ల విస్తీర్ణం గల ప్లాట్ నెం. హెచ్-23 గల భూమి యావదాస్తి. **సరిహద్దులు:** ఉత్తరం: ప్లాట్ నం. హెచ్-24, దక్షిణం: ప్లాట్ నం. హెచ్-22, తూర్పు: ప్లాట్ నం. హెచ్-12, పడమర: 33' వెడల్పు రోడ్డు.

రిజర్వు ధర: రూ. 11,70,000/-,	బయానా: రూ. 1,17,000/-,
బయానా దాఖలుకు ఆఖరు తేది: 11.03.2024	బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 20,000/-
వేలం తేది: 12.03.2024,	వేలం సమయం: మ. 03.00 గం॥ల నుండి సా. 4.00 గం॥ల వరకు.

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసిన తాకట్టు రుణ భారములు: రుణగ్రహీత 16.09.2003న బ్రాంచ్‌కు ఆస్తిని తనఖా పెట్టినారు మరియు బ్యాంక్ వారికి తనఖా విడిపించకుండా డాక్యుమెంట్ నెం. 4408/2008 తేది: 13.11.2008 ప్రకారం టి. దినేష్‌కు విక్రయించినారు.

ఆస్తి ఐడి నం. SBIN10422011703

ఔత్సాహిక బిడ్డర్లను కోరడమేమనగా: ఎ) ఔత్సాహిక బిడ్డర్లందరూ వారంతటవారే **https://ibapi.in->Bidders**లో నమోదై ఉండవలెను. పైన తెలిపిన ఆస్తి యొక్క ఇ-వేలములో పాల్గొనుటకు వేలం తేదీ కంటే ముందే బిడ్డర్లు రిజిస్ట్రేషన్ లేదా బ్రౌజింగ్ ద్వారా URL: **https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp** బ్రౌజ్ చేసుకొనవలెను. బి) వేలం నిర్వహించుటకు ప్రక్రియను తెలుసుకొనుటకు కాగోరు కొనుగోలుదారులు వీడియోలను డౌన్‌లోడ్ చేసుకొనుటకు "బయ్యర్ గైడ్ ఫర్ లాగిన్ & రిజిస్ట్రేషన్" సెక్షన్ ద్వారా తెలుసుకోవలసిందిగా కోరుతున్నాము. సి) అమ్మకము యొక్క వివరణాత్మక నియమనిబంధనల కొరకు వెబ్‌సైట్ **URL: https://ibapi.in->**కు అనుసంధానము చేయదమైనది. **ALL**,గా వేలం తేది ఏర్పాటు ద్వారా ఆస్తిని వెతుకుతున్నప్పుడు ఎస్‌బిఐ బ్యాంక్‌ను సెలెక్ట్ చేసి నియమనిబంధనలపై అంగీకారము తెలిపి మరియు వెతకవలెను. **తదుపరి వివరముల కొరకు క్రింద తెలిపిన అధికారులలో ఎవరినైనా ఏదైన పనిదినము వంద ముందస్తు అనుమతితో 11.03.2024న సా. 05.00 గం॥లకు పూర్వమే** సంప్రదించవచ్చును. **1) శ్రీమతి శౌరి ప్రభు దాసరి, అధీకృత అధికారి మరియు చీఫ్ మేనేజర్, మొబైల్ నం. 7022155913. 2) శ్రీ శైలేంద్ర రావు జోషి, మేనేజర్, మొబైల్ నం. 9701070592**

తేది: 26.02.2024, ప్రదేశము: హైదరాబాద్
సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

IN THE COURT OF THE HOB'BLE PRL.SENIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT:: L.B.NAGARE

E.P.No, 191 OF 2022

BETWEEN:
Smt.Madduru Savitri & others
...... D.Hrs.
AND
Y.Srinivas
....J.Dr.

To,Y.Srinivas, S/o. Y.Narsaiah,
Aged about 47 years, Occ: Business,
R/o. H.No.3-28, Hanuman Nagar,
Chaitanyapuri, Saroornagar,
Ranga Reddy District

It is informed to you that the D.Hrs., filed the above E.P., seeking for the relief of implementation of Judgment & Decree dated 27.06.2022 passedin O.S.No.1521/2019 on the file of the Hon'ble Pri. Senior Civil Judge and you arethe J.Dr., in the above E.P. But the 'Notice' could not be served on you inthe above E.P., and as such the above said Hon'ble Court directed theD.Hrs., to cause paper publication to intimate you regarding the above E.P.,filed against you and as such you are hereby informed that the above case isposted to 11.03.2024 for your appearance in the above E.P., and as suchyou are hereby informed to attend the above E.P., before above said Hon'bleCourt by 10.30 a.m., in person or through your counsel duly instructed onthe said date. Otherwise, the above matter will be decided exparte i.e., in your absence.

By order of the Court
(GAJJALA VENKTA REDDY)
ADVOCATE
Chamber of Lawyer's Collective
Plot No.80/B, H.No. 11-13-177/1
Road No.3, Green Hills Colony,
Kothapet, Hyd-500102
Mobile No: 9989286688

IN THE COURT OF THE HOB'BLE PRL. SENIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT: L.B.NAGARE

E.P.No. — 189 OF 2022

BETWEEN:
Smt.Madduru Savitri & others
.....D.Hr
AND
R.M.Jaya Babu
..J.Dr.

To,
R.M.Jaya Babu, S/o. R.V.Subrahmanyam, Aged about 55 years, Occ: Employee, R/o. H.No.11-61, Telephone Colony, Sri Ramakrishnapuram, Kothapet, Saroornagar, R.R.District.

It is informed to you that the D.Hrs., filed the above E.P., seeking forthe relief of implementation of Judgment & Decree dated 29.10.2019 passedin O.S.No.1843/2019 on the file of the Hon'ble Prl, Senior Civil Judge and you arethe J.Dr., in the above E.P. But the 'Notice' could not be served on you inthe above E.P., and as such the above said Hon'ble Court directed theD.Hrs., to cause paper publication to intimate you regarding the above E.P.,filed against you and as such you are hereby informed that the above case isposted to 11.03.2024 for your appearance in the above E.P., and as suchyou are hereby informed to attend the above E.P., before above said Hon'bleCourt by 10.30 a.m., in person or through your counsel duly instructed onthe said date. Otherwise, the above matter will be decided exparte i.e., in your absence.

By order of the Court
(GAJJALA VENKATA REDDY)
ADVOCATE
Chamber of Lawyers' Collective
Plot No.80/B, H.No.11-13-177/1
Road.No.3, Green Hills Colony,
Kothapet, Hyd.-500102
Mobile No: 9989286688

IN THE COURT OF THE HON'BLE II ADDL SEINIOR CIVIL JUDGE MEDCHAL -MALKAJGIRI DISTRICT, AT MALAJGIRI

O.S.No. 2072 of 2022

Between:
Smt.G.Shilpa.
...Plaintiff
And
D.D.Ravinder And others ...
...Defendants

To,
D-8. N.Laxmi Narsaiah, S/o. Balaiah,R/o.H.No.1-10-1/1, Kushaiguda Main Road, Hyderabad — 500 062

Take notice that the above named Plaintiff filedDeclaration and Perpetual Injunction against the Defenof the Suit Schedule Property and the said suit is stancyour appearance and Written Statement. Hence.before the above Court on 15-03-2024 at 10-30 A.MAdvocate, failing which the matter will be decideson record.

(BY ORDER OF THE COURT)

M/S Kanchi Rajagopal,
Advocate,
Hyderabad
Counsel for the Plaintiff

IN THE COURT OF THE HONERABLE ADDU SENIOR CIVIL JUDGE MEDICHEAL MALAKJGIRI DISTRICT AT MALAKJGIRI

O.S.NO. 1098 /2022 (OLD 192/2017)

BETWEEN
Smt D Laxamamma Rep by her GPA Holder, Heerakar Mahesh
...Plaintiffs
AND
1 St. Bade Maliki Zabihullan
2 Syed Mohammed Abdul Samad
S/o Syed Mohammed Abdul Qadeer, Aged about 38 years. Occ Business Elo H No 5-9-47/11, Bhsheerbagh Himatnagar.. Hyderabad TS 3.Syed Asif Ali s/o Sued Yousif A Aged about 38 years, Occ Business Rio H No 13-1-108, Aziz Baghm Chisti Chaman, Asif nagar, Karwan sahu. Hyderabad
...Defendant

WHEREAS the above named Petitioner/Plaintiff has made an application to this Court, YOU are Defendant No 2 & 3 hereby wanted to appear in this court in person or through advocate duly instructed on the 28- 2-2024 January at 10-30 am. to show Cause against the Application falling which the said Application will be hearea and determines expertly.

(BY ORDER OF THE HON'BLE COUR)
NR BHAGAVAN
ADVOCATE
F203 SIVA SAI RESIDENCY BUDHANAGER NEAR UPPAL BUS DEPOT HYDERABAD 500092.
Phone : 9848911958

రిజిస్ట్రేషన్ కాగితాలు పోయినవి

నేను అనగా వల్లూరి అనంతలక్ష్మి w/o. లేట్ వెంకట్రావు, మిర్యాలగూడ పట్టణానికి చెందిన నాయొక్క ప్లాట్ రిజిస్ట్రేషన్ కాగితాలు నా ఇంటి నుండి మిర్యాలగూడ బస్ స్టాండ్ కు బైక్ పై వెళ్లుచుండగా తేదీ. 22-01-2024 నాడు పోయినవి. దస్తావేజు నంబర్ 397/1982 గలవి. దొరికినవారు cell. 9848885671 కు తెలియజేయగలరు.

రిజిస్ట్రేషన్ కాగితాలు పోయినవి

నేను అనగా షేక్ ఖాశిం సాహెబ్ . H. No. 3-5-131/c/9. జమ్మిగడ్డ, సూర్యాపేట పట్టణానికి చెందిన నాయొక్క ప్లాట్ రిజిస్ట్రేషన్ కాగితాలు నా ఇంటి నుండి సూర్యాపేట బస్ స్టాండ్ కు బైక్ పై వెళ్లుచుండగా తేదీ. 25-02-2024 నాడు పోయినవి. దస్తావేజు నంబర్ 235/2016 గలవి. దొరికినవారు cell. 9948364344 కు తెలియజేయగలరు.

SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

SMFG Grihashakti
Nayi Asha. Naya Vishwas.

(పూర్వపు ఫుల్లర్‌టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)
కార్పొరేట్ కార్యాలయం: 503 & 504, 5వ అంతస్తు, జి-బ్లాక్, ఇన్స్పైర్ బికెసి, బికెసి మెయిన్ రోడ్, బాంద్ర కుర్లా కాంప్లెక్స్, బాంద్ర (ఇ), ముంబయి- 400051, మహారాష్ట్ర.
రిజిస్టర్డ్ కార్యాలయం: మేఘ్ టవర్స్, 3వ అంతస్తు, ఓల్డ్ నెం. 307, న్యూ నెం. 165, పూనమల్లీ హై రోడ్, మధురవోయల్, చెన్నై-600095, తమిళనాడు.

స్థిరాస్తి కొరకు స్వాధీనతా నోటీసు ((అనుబంధం-IV) రూల్-8(1))

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** (పూర్వపు ఫుల్లర్‌టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్), ఒక హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ [నేషనల్ హౌసింగ్ బ్యాంక్ వద్ద రిజిస్టర్ చేయబడి (పూర్తిగా ఆర్‌బిఐ సొంతమైన) (ఇకపై **"SMHFC"**గా అని రెఫర్ చేయబడు)] యొక్క అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద రుణగ్రహీతలకు (పేర్లు క్రింద తెలుపబడ్డాయి) జారీచేసిన డిమాండ్ నోటీసు ప్రకారము సదరు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము మరియు దానిపై వడ్డీతో సదరు నోటీసు స్వీకరణ తేది నుండి **60 రోజులలో**గా తిరిగి చెల్లించమని కోరడమైనది. కానీ సదరు రుణగ్రహీతలు క్రింద తెలిపిన మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) క్రింద తనకు సంక్రమించిన అధికారములు వినియోగించుకొనుచూ దిగువ తెలిపిన ఆస్తిని క్రింది సంతకందారు **లాంఛనముగా స్వాధీనం** చేసుకోవడమైనదని దిగువ తెలిపిన రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి దిగువ తెలిపిన రుణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదని ఒకవేళ జరిపినట్లయితే **"SMHFC"** వారికి చెందవలసిన క్రింద తెలియజేసిన బకాయి మొత్తము మరియు దానిపై వడ్డీ క్రింద వర్తించును.

క్ర. సం.	రుణగ్రహీత(లు)/హామీదారు(లు) పేరు రుణ ఖాతా నెం.	సెక్యూర్డ్ ఆస్తుల వివరణ (స్థిరాస్తి)	డిమాండ్ నోటీసు తేది & మొత్తం	లాంఛనముగా స్వాధీనతా తేది
01.	రుణ ఖాతా నెంలు.: 606107510362815 & 606139510776773 1. దొమ్మట లలిత (మరణించినారు) 2. దొమ్మట బాలకృష్ణ, తండ్రి: అంజయ్య 3. దొమ్మట బలరాం, తండ్రి: అంజయ్య 4. దుబ్బాక వనజ, తండ్రి: దొమ్మట అంజయ్య 5. వినోధ అలివాడ, తండ్రి: దొమ్మట అంజయ్య 6. విజయదుర్గ పాట్ మార్కెట్	తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, కాప్రా మున్సిపాలిటీ, ఘట్‌కేసర్ మం॥, చెర్లపల్లి గ్రా॥ వద్ద సర్వే నెం. 291 భాగములో ప్లాట్ నెం. 38 పడమటి భాగములో 113 చ॥గ॥లు లేదా 94.46 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఇంటి నెం. 2-3-2/1/3, పిటిఐఎన్ నెం. 1010200934 యావదాస్తి, సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 38 తూర్పు భాగము, దక్షిణం: 60 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 39, ఉత్తరం: ప్లాట్ నెం. 27.	తేది: 08.12.2023 రూ. 35,12,815/- (రూపాయలు ముప్పై ఐదు లక్షల పన్నెండు వేల ఎనిమిది వందల పదిహేను మాత్రమే) వడ్డీతో సహా	22.02.2024 (లాంఛనప్రాయ స్వాధీనత)
02.	రుణ ఖాతా నెం.: 606107210445603 1. ఫిరోజ ముల్ల (మరణించినారు) యోనస్ మహమ్మద్ ముల్లకు చెందిన చట్టబద్ధవారసులు 2. యోనస్ మహమ్మద్ ముల్ల 3. మాజిక్ టచ్	సికింద్రాబాద్, తిరుమలగిరి, ఆర్‌టిసి కాలనీ వద్ద సర్వే నెం. 111/1లో గల లేక్ క్యాజిల్ ప్లాట్ నెం. 2లో 153 చ॥గ॥ల విస్తీర్ణములో 2700 చ॥అ॥ల బిల్టప్ ఏరియా కలిగిన జిహెచ్‌ఎంసి డోర్ నెం. 1-33-225/2 (పాతది 1- 33-20/8/2) గల ఇంటి యావదాస్తి, సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 1, దక్షిణం: ప్లాట్ నెం. 3, తూర్పు: రోడ్డు, పడమర: రోడ్డు.	తేది: 08.12.2023 రూ. 37,28,372/- (రూపాయలు ముప్పై ఏడు లక్షల ఇరవై ఎనిమిది వేల మూడు వందల డెబ్బై రెండు మాత్రమే) వడ్డీతో సహా	22.02.2024 (లాంఛనప్రాయ స్వాధీనత)

సం/-
ప్రదేశం: రంగారెడ్డి/సికింద్రాబాద్, తెలంగాణ.
తేది: 22.02.2024
అధీకృత అధికారి, SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
(పూర్వపు ఫుల్లర్‌టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)

SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

SMFG Grihashakti
Nayi Asha. Naya Vishwas.

(పూర్వపు ఫుల్లర్‌టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)
కార్పొరేట్ కార్యాలయం: 503 & 504, 5వ అంతస్తు, జి-బ్లాక్, ఇన్స్పైర్ బికెసి, బికెసి మెయిన్ రోడ్, బాంద్ర కుర్లా కాంప్లెక్స్, బాంద్ర (ఇ), ముంబయి- 400051, మహారాష్ట్ర
రిజిస్టర్డ్ కార్యాలయం: మేఘ్ టవర్స్, 3వ అంతస్తు, ఓల్డ్ నెం. 307, న్యూ నెం. 165, పూనమల్లీ హై రోడ్, మధురవోయల్, చెన్నై-600095, తమిళనాడు.

స్థిరాస్తుల అమ్మకము కొరకు అమ్మకపు ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)లోని నిబంధనలతో చదవబడుతూ స్థిరాస్తుల అమ్మకం కొరకు 30 రోజుల ఇ-వేలం అమ్మకపు ప్రకటన

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణప్రజానీకమునకు తెలియజేయడమేమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/కుదువ పెట్టిన దిగువ తెలిపిన స్థిరాస్తులను ("సెక్యూర్డ్ అస్సెట్స్") **అధీకృత అధికారి** ద్వారా స్వాధీనము చేసుకొని SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (పూర్వపు ఫుల్లర్‌టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్) (ఇకముందు SMHFCగా పిలువబడుతుంది) ("సెక్యూర్డ్ క్రెడిటార్") వారికి రావలసిన దిగువ తెలిపిన బకాయి మొత్తం మరియు విడిపించుకొనే తేదీ వరకు తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో వసూలు చేసుకొనేందుకు దిగువ తెలిపిన తేదీ మరియు సమయమున **"ఎక్కడ ఎలా ఉందో ఏది ఎలా ఉందో మరియు ఏదైతే ఎలా ఉందో అది అలానే"** ప్రాతిపదికన అమ్మబడును.

క్ర. సం.	రుణగ్రహీత(లు)/ హామీదారు(లు)/రుణ ఖాతా	స్థిరాస్తుల వివరణ	రిజర్వు ధర (రూ.లలో) / ధరావత్తు (రూ. లలో)	ఇ-వేలం తేది & సమయం	ధరావత్తు దాఖలుకు తేది
01.	రుణ ఖాతా నెం. 606107210487315 1. కందకట్ల సంగీత (దరఖాస్తుదారు) 2. కందకట్ల ప్రభాకర్ (సహ-దరఖాస్తుదారు) 3. మారుతీ ఆటో ఏజెన్సీస్ (సహ-దరఖాస్తుదారు)	వరంగల్ సబ్ రిజిస్ట్రార్ (ఆర్ఓ)చే నిర్వహించబడి మరియు రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ అధికార పరిధిలో మరియు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వరంగల్ సిటీ మరియు అర్బన్ జిల్లా, కొత్తవాడ వద్ద 55 చ॥గ॥ల విస్తీర్ణమునకు సమానమైన 45.98 చ॥మీ॥లలో నిర్మించబడిన జిడబ్ల్యుఎంసి ఇంటి నెం. 11-25-1199/2 నందు (7 సం॥రాల వయస్సు గల గృహము) (గ్రౌండ్ ఫ్లోర్ 480 చ॥అ॥లు మరియు 1వ అంతస్తులో 570 చ॥అ॥లు విస్తీర్ణము గల ఆర్‌సిసి రూఫ్ ఇంటి యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** కె. శ్రీనివాస్ కె. మల్లికార్జున్ మరియు ప్రభాకర్‌ల ఇళ్లులు, **పడమర:** కె. ప్రభాకర్‌కు చెందిన ఇం.నెం. 11-25-1199/1, **ఉత్తరం:** సి.సి. రోడ్డు, **దక్షిణం:** ఇం.నెం. 11-25-12000.	27,30,000/- 2,73,000/-	02.04.2024 న ఉ. 11.00 గం॥ల నుండి మ. 01.00 గం॥ల వరకు	01.04.2024
02.	రుణ ఖాతా నెం. 606107210487315 1. పాగ మహేందర్ కుమార్ (దరఖాస్తుదారు) 2. పాగ సుధారాణి (సహ-దరఖాస్తుదారు)	సికింద్రాబాద్, లాలాపేట్, లక్ష్మీనగర్ వద్ద 84.5 చ॥గ॥లు లేదా 70.65 చ॥మీ॥లకు సమానమైన ఇంటి నెం. 12-1-1బి/8 (ఎం.సి. నెం. 1426) నందు గల యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** పొరుగువారి ఇల్లు, **దక్షిణం:** ఇం.నెం. 12-1-1/బి/9, **తూర్పు:** పొరుగువారి ఇల్లు, **పడమర:** ఇం.నెం. 12-1-1/బి/7 మరియు 10 అడుగుల వెడల్పు లేన్.	26,40,000/- 2,64,000/-	02.04.2024 న ఉ. 11.00 గం॥ల నుండి మ. 01.00 గం॥ల వరకు	01.04.2024

అమ్మకము యొక్క సవివరమైన నియమనిబంధనల కొరకు మా/సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్/లింక్ **(https://disposalhub.com and https://www.grihashakti.com/pdf/E-auction.pdf)** కు రెఫర్ చేస్తూ అనుసంధానం చేయదమైనది. ఔత్సాహిక బిడ్డర్లు శ్రీ గిరీష్ కుమార్, అతని మొబైల్ నెం. **9176914699,** ఇ-మెయిల్: **Girish.kumar2@grihashakti.com**, శ్రీ సుశీల్ పాటిల్, అతని మొబైల్ నెం. **8828888998,** ఇ-మెయిల్: **sushil.patil1@grihashakti.com**కు సంప్రదించవచ్చును.

సం/-
ప్రదేశం: వరంగల్/సికింద్రాబాద్, తెలంగాణ
తేది: 28.02.2024
అధీకృత అధికారి, SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
(పూర్వపు ఫుల్లర్‌టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)

చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

Chola
Enter a better life

కార్పొరేట్ ఆఫీస్: చోళ క్రెస్ట్, సూపర్ బి, సి54 & సి55, 4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600 032,

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("ది యాక్ట్") మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ('ది రూల్స్') నిబంధనల క్రింద

సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన డిమాండ్ నోటీసు(ల)లోని రూల్ 3తో చదువబడు విధంగా చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** (ది సెక్యూర్డ్ క్రెడిటార్) **అధీకృత అధికారి** అయిన దిగువ సంతకముదారు సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోగా సంబంధిత నోటీసులలో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించవల్సిందిగా రుణగ్రహీతలను కోరారు. డిమాండ్ నోటీసులను స్వీకరించకుండా రుణగ్రహీతలు తప్పించుకుంటున్నారని క్రింది సంతకముదారు సహేతుకంగా విశ్వసిస్తున్నారు. అందువలన నిబంధనల ప్రకారం అతికించడం మరియు ప్రచురణ ద్వారా నోటీసు అందజేస్తున్నారు. డిమాండ్ నోటీసు(ల) సారాంశం దిగువ పేర్కొనబడినవి.

క్ర. సం.	రుణగ్రహీత/లు & సహ-రుణగ్రహీత/ల పేరు మరియు చిరునామా	రుణ మొత్తం	డిమాండ్ నోటీసు తేది మరియు చెల్లించవలసిన బకాయి మొత్తం	ఆస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ
1.	రుణ ఖాతా నం.(లు).: HL02HBD000004357 1. శ్రీ/శ్రీమతి సయ్యద్ రఫీక్ హాసన్ 2. శ్రీ/శ్రీమతి సయ్యద్ యూసఫ్ హాసన్ మొబైల్ నెం. 8919768925 ఇ-మెయిల్ ఐడి: syedrafeeq1714@gmail.com ఇరువురి నివాసం: ఇం.నెం. 9-4-57/89/బి, హాకీంపేట్ కుంట, పారామౌంట్ కాలనీ దగ్గర, గేట్ నెం. 3, గోల్కొండ, తెలంగాణ-500008 మరియు ప్లాట్ నెం. 26,27,28, హాకీంపేట్ గ్రా॥, టోలిచౌకి, గోల్కొండ, హైదరాబాద్, మెట్రో లిప్స్ స్కూల్ దగ్గర, గోల్కొండ-500008.	రూ. 35,92,832/- పునర్నిర్మించిన మొత్తం రూ. 37,78,531/-	24.02.2024 తేది: 21.02.2024 నాటికి రూ. 49,52,433/- (రూపాయలు నలభై తొమ్మిది లక్షల యాభై రెండు వేల నాలుగు వందల ముప్పై మూడు మాత్రమే)	తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, గోల్డెన్ హిల్స్, హాకీంపేట్ గ్రా॥ వద్ద ప్లాట్ నెంలు. 26, 27 మరియు 28 భాగములో 123 చ॥గ॥లు లేదా 103.23 చ॥మీ॥ల విస్తీర్ణములో గల మున్సిపల్ ఇంటి నెం. 9-4-51/35/11/ఎ/7, (పిటిఐ నెం. 1070914955) (గ్రౌండ్, మొదటి & 2వ అంతస్తుల ఇంటి యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** పొరుగువారి ఇల్లు, **దక్షిణం:** పొరుగువారి ఇల్లు, **తూర్పు:** ఇం.నెం. 9-4- 51/35/11/ఎ/4, **పడమర:** రోడ్డు.

డిమాండ్ నోటీసులను పాటించవలసిందిగా మరియు చెల్లింపు వసూలయ్యే తేది వరకు వర్తించు వడ్డీ అదనపు వడ్డీ, బౌన్స్ ఛార్జీలు, వ్యయం మరియు ఖర్చులతో పాటు అందులో మరియు ఇకమీదట పేర్కొన్న డిమాండ్ మొత్తాన్ని ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి **60 రోజులలో**గా చెల్లించవల్సిందిగా రుణగ్రహీత(ల)కు ఇందుమూలంగా తెలియజేయదమైనది.చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ సెక్యూర్డ్ క్రెడిటార్ అని మరియు రుణగ్రహీత(లు) వినియోగించుకున్న రుణ సదుపాయం రుణగ్రహీత(ల)చే తనఖా పెట్టబడిన సెక్యూర్డ్ ఆస్తి(లు) అయినటువంటి స్థిరాస్తి/ఆస్తులపై సెక్యూర్డ్ రుణమని రుణగ్రహీత(లు) గమనించవలెను. రుణగ్రహీత(లు) నిర్దేశిత కాలవ్యవధిలోగా పూర్తిగా, రుణ బాధ్యతలు చెల్లించడంలో విఫలమైతే అందులోని చట్టం క్రింద మరియు అందులోని నిబంధన క్రింద అమ్మకం లేదా లభించే ఏదేని ఇతర పరిష్కారం కోరడం ద్వారా దానిని పరిమిత బదిలీ కాకుండా దానితో పాటు సెక్యూర్డ్ ఆస్తి(ల)ను స్వాధీనం చేసుకొనుటకు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని హక్కులను వినియోగించుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్ హక్కు కలిగియుంటారు. అమ్మకం లేదా బదిలీకి గల హక్కులు వినియోగించుకునే ముందు సెక్యూర్డ్ ఆస్తి(ల) **అటాచ్ చేయుటకు మరియు లేదా సీలు వేయుటకు** కూడా సెక్యూర్డ్ క్రెడిటార్ సాధికారత కలిగియున్నారు. సెక్యూర్డ్ ఆస్తి(ల) అమ్మకం తరువాత సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించబడే బకాయిలను కవర్ చేయుటకు తనఖా పెట్టిన ఆస్తుల విలువ తగినంతగా లేనట్లయితే మిగిలిన బకాయిలను రాబట్టుకొనేందుకు ఏది చట్టపరమైన ప్రొసీడింగ్స్ చేపట్టే హక్కు కూడా సెక్యూర్డ్ క్రెడిటార్ కలిగి ఉన్నారు. ఏదేని చట్టం క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్‌కు లభించే అన్ని ఇతర పరిష్కారాలకు ఈ పరిష్కారం అదనంగా మరియు ఇండిపెండెంట్‌గా ఉంటుంది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనేందుకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8)ను మరియు తదుపరి చట్టంలోని సెక్షన్ 13(13)ను గమనించవలసిందిగా రుణగ్రహీత(ల)ను కోరడమైనది. దీని ద్వారా సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు వ్రాత పూర్వక సమ్మతి లేకుండా ఏదేని సెక్యూర్డ్ ఆస్తి(ల) అమ్మకం, లీజు లేదా ఇతరత్ర (సాధారణ వ్యాపార కార్యకలాపాలు కాకుండా) బదిలీ చేయుట లేదా సెక్యూర్డ్ ఆస్తి(ల)ను అమ్మకం లేదా వ్యవహారం నుండి రుణగ్రహీత(లు) నిరోధించబడినారు/నిషేధించబడినారు మరియు పైన తెలిపిన వాటిని పాటించకపోతే అది సదరు చట్టంలోని సెక్షన్ 29 క్రింద శిక్షార్హమైన నేరమవుతుంది. డిమాండ్ నోటీసు కాపీ దిగువ సంతకముదారు వద్ద లభిస్తుంది మరియు రుణగ్రహీత(లు) వారు కోరుకుంటే దానిని దిగువ సంతకముదారు నుండి ఏ పని రోజునైనా సాధారణ కార్యాలయ పనివేళలలో తీసుకోవచ్చును.

ప్రదేశం: హైదరాబాద్, తెలంగాణ
తేది: 24.02.2024
సం/- అధీకృత అధికారి
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరఫున

ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు ఎట్టి పరిస్థితుల్లో మాటతప్పొద్దని ప్రభుత్వం మళ్ళీ నిరూపించింది

గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శోభన్ రెడ్డి

హైదరాబాద్ ,(నినాదం న్యూస్) : సామాన్య ప్రజలకు అందుబాటులోకి మరో రెండు గ్యారెంటీలు అమల్లోకి తెచ్చిన తెలం గాణ ప్రభుత్వం కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో భాగంగా ఇప్పటికీ రెండు గ్యారెంటీలు ప్రజలకు అందుబాటులో ఉంటూ ఈరోజు మరో రెండు గ్యారెంటీలు సామాన్య ప్రజలకు అందుబాటులోకి తెచ్చింది ఇందులో భాగంగా 500 కు గ్యాస్ సిలిండర్ మరియు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా తెలంగాణ ప్రభుత్వం ప్రజల అందుబాటులోకి తెచ్చింది ఇందుకు గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మోతే శోబన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE I ADDL JUNIOR CIVIL JUDGE cum I ADDL METROPOLITAN MAGISTRATE MEDCHAL MALKAJGIRI DISTRICT AT :: MALKAJGIRI

O.S. No. 174 OF 2024

Between:
SMT. ENTHALA ARUNA JYOTHI& OTHERS
...PLAINTIFFS
AND
1. The Tahsildar, Keesara Mandal
2. All Concerned
...DEFENDANTS

To,
WHOMSOEVER IT MAY CONCERN,

Whereas the plaintiff above has filed the Suit for Declaration to declare as the legal heirs of Late Enthala Venkat Reddy @ E. Venkat Reddywho died on 30.08.2023. Anyone having any objection has to appear either in person or through pleader with defence if any on 20.03.2024 at 10.30 A.M on the said date before this Hon'ble court failing which the suit will be heard and determined ex-parte and orders passed accordingly.

//BY ORDER OF THE HON'BLE COURT//
P.V. SHRINIVASAN,
K. VAISHALI
ADVOCATES
207 & 208, Aditya Towers, Vinayak Nagar,
Neredmet, Secunderabad 500056.

నేటి నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు

ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

భీమదేవరపల్లి ఫిబ్రవరి 27(నినాదం న్యూస్) : ఈ నెల 28 నుంచి మార్చి 16 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు మంగళ వారం తెలిపారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరులోని తెలంగాణ మాడల్ స్కూల్, ఏకేవీఆర్ జూనియర్ కళాశాలలో పరీక్షా కేంద్రాలను సిద్ధం చేసారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్ష రాసే విద్యార్థులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యం కల్పించడం జరుగుతుందని అన్నారు. పరీక్ష నిర్వహణపై సిబ్బందితో అవగాహన సమావేశం నిర్వహించారు. నిమిషం నిబంధన అమలు ఉంటుందని, సమయంలోపు పరీక్ష కేంద్రంలో ఉండేలా చూసుకోవాలని విద్యార్థులకు సూచించారు. తెలిపారు. తెలంగాణ మాడల్ స్కూల్ పాఠశాల, ఏకెవిఆర్ జూనియర్, కాలేజ్ లలో మొత్తం 306 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ సూపరింటెండెంట్ ఎం. సదానందం, ప్రిన్సిపల్ బండి కుమార్, భూపతి శ్రీకాంత్, డిపార్టుమెంటల్ అఫీసర్లు జి. మొగిలి, ఎస్. ప్రభాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

CHROME SILICON LIMITED

(పూర్వపు విబిసి ఫెర్రో అల్లాయ్స్ లిమిటెడ్)
CIN: L27101TG1981PLC003223
రిజిస్టర్డ్ ఆఫీస్: 6-2-913/914, 3వ అంతస్తు, ప్రొగ్రెసివ్ టవర్స్, ఖైరతాబాద్,
హైదరాబాద్-500004, తెలంగాణ రాష్ట్రం, టెలి: +91 40 23301200/1230,
ఇ-మెయిల్ ఐడి: info@vbcfal.in; Website: www.vbcfal.in

పోస్టల్ బ్యాలెట్ మరియు ఇ-ఓటింగ్ సమాచారం ప్రకటన

ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా, కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్‌లు 108 మరియు 110లను అనుసరించి మరియు ఇతర వర్తించు నిబంధనలను అనుసరించి కంపెనీల చట్టం, 2013 ("చట్టము") క్రింద మరియు కంపెనీలు (మేనేజ్‌మెంట్ మరియు అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014 ప్రకారం కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ద్వారా జారీ చేసిన సాధారణ సర్క్యులర్ నెం.లు . 14/2020 తేది: 08 ఏప్రిల్ 2020, 17/2020 తేది: 13 ఏప్రిల్ 2020, 15 జూన్, 2020, 33/2020, తేది: 28 సెప్టెంబర్ 2020, 39/2020 తేది: 31 డిసెంబర్ 2020, 10/2021 తేది: 23 జూన్ 2021, 20/2021 తేది: 8 డిసెంబర్ 2021, 02/2022 తేది: 05 మే, 2022, 11/2022 తేది: 28 డిసెంబర్ 2022 మరియు 09/2023 తేది: 25 సెప్టెంబర్ 2023 లను అనుసరించి కంపెనీ వారు పోస్టల్ బ్యాలెట్ నోటీస్‌ను 27 ఫిబ్రవరి, 2024 నాటికి ఎలక్ట్రానిక్ విధానములో సభ్యుల రిజిస్టర్/ప్రయోజిత యజమానుల జాబితాలో తేది: 24 ఫిబ్రవరి, 2024 శనివారం నాటికి (కటాఫ్ తేది) డిపాజిటరీలు లేదా రిజిస్ట్రార్ అండ్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ అయిన మెస్సర్స్ వెంచర్ క్యాపిటల్ అండ్ కార్పొరేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ లేదా డిపాజిటరీల నుండి అందుకున్న సభ్యులతో కనిపించిన పేర్లతో ఎలక్ట్రానిక్ విధానం ద్వారా పోస్టల్ బ్యాలెట్ నోటీస్‌ను పంపి రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా 12 ఫిబ్రవరి, 2024 నాటి పోస్టల్ బ్యాలెట్ నోటీస్‌లో తెలిపినట్లు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తీర్మానమును ఆమోదించుట కొరకు సభ్యుల ఆమోదం కోరుతూ పంపినారు. అట్టి పోస్టల్ బ్యాలెట్ నోటీస్ కంపెనీ యొక్క వెబ్‌సైట్, సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్ ("CDSL") (https://www.evoting india.com) మరియు కంపెనీ యొక్క ఈక్విటీ షేర్లతో గల స్టాక్ ఎక్స్ఛేంజీలు అనగా BSE లిమిటెడ్ (BSE) (www.bseindia.com) నందు డౌన్‌లోడ్ కొరకు లభించును. సదరు కాపీ కంపెనీ యొక్క రిజిస్ట్రార్ అండ్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ అయిన మెస్సర్స్ వెంచర్ క్యాపిటల్ అండ్ కార్పొరేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ అనగా www.vccipl.com వద్దకూడా లభించును.

పోస్టల్ బ్యాలెట్ నోటీస్‌కు రెఫర్ చేసిన అన్ని పత్రములను తనిఖీ కొరకు క్రింద తెలిపిన ప్రత్యేక వ్యాపార సమయములలో రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా ఓటు వేయుటకు నిర్ణయించిన ఆఖరి తేదీ వరకు వ్యాపార పనివేళలలో (ఉ. 9.30 గం.ల నుండి సా. 5.30 గం.ల వరకు) తెరిచెదము.

1) కంపెనీ యొక్క నాన్ ఎగ్జిక్యూటివ్, నాన్ ఇండిపెండెంట్ డైరెక్టర్‌గా శ్రీమతి ఎం. శ్రీ మణి (DIN No. 1229624) యొక్క నియామకము.

2) సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్‌మెంట్స్)లోని రెగ్యులేషన్స్ 2015 ప్రకారం రెగ్యులేషన్స్ 45(1)లో ఉన్న నిబంధనలను తెలియజేయుటకు సంబంధించి ప్రాక్టీసింగ్ చార్టెడ్ అకౌంట్ నుండి సర్టిఫికెట్ తీసుకుని మరియు లోపాలను సరి చూసుకోగలరు.

రిమోట్ ఇ-ఓటింగ్:

సదరు చట్టము మరియు రూల్స్ క్రింద వర్తించు నిబంధనలతో చదవబడుతూ MCA సర్క్యులర్‌లను అనుసరించి సభ్యులు రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా వారి ఓటును వేయవచ్చును. ఇందుకు సంబంధించి కంపెనీవారు సభ్యుల సౌకర్యార్థం రిమోట్ ఇ-ఓటింగ్ సదుపాయం ఏర్పాటు కొరకు NSDL వారి సేవలను నియమించినారు. అట్టి రిమోట్ ఇ-ఓటింగ్ 28 ఫిబ్రవరి, 2024 బుధవారం ఉ. 9.00 గం. (IST) లకు ప్రారంభమై 28 మార్చి 2024 గురువారం సా. 5.00 గం.లకు (IST) మించకుండా ముగియును. అటు తర్వాత CDSL ద్వారా ఇ-ఓటింగ్ మ్యాడ్యూల్ పనిచేయదు. కటాఫ్ తేదీ నాటికి కంపెనీ యొక్క పెయిడ్-అప్ ఈక్విటీ షేర్ క్యాపిటల్‌లో షేర్లు కలిగినవారందరికి సమాంతరంగా షేర్లు కలిగిన సభ్యులందరికీ ఓటింగ్ హక్కు కలదు. రిమోట్ ఇ-ఓటింగ్ విధానం ద్వారా సభ్యులకు అట్టి సమాచారమును ఆరోహణ క్రమం లేదా అవరోహణ క్రమంలో తెలియజేయబడును. కటాఫ్ తేదీ నాటికి డిపాజిటరీల ద్వారా నిర్వహిస్తున్న ప్రయోజిత యజమానులు లేదా కంపెనీ యొక్క సభ్యుల రిజిస్టర్‌లో రికార్డు అయిన పేరుతో గల సభ్యులు మాత్రమే రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా వారి ఓటు వేయుటకు అర్హులు. తీర్మానముపై ఒకసారి ఓటు వేసిన సభ్యులు అనంతరం అతడు/ఆమె మార్చుకొనుటకు అనుమతించరు.

కంపెనీ/డిపాజిటరీల వద్ద నమోదుకాని ఇ-మెయిల్ చిరునామాలతో గల సభ్యులు పోస్టల్ బ్యాలెట్ నోటీస్‌ను అందుకొనుటకు ఇ-ఓటింగ్ కొరకు యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్ పొందుటకు **info@vccipl.com** వరకు ఒక వినతిని పంపవలసిందిగా కోరడమైనది.

కంపెనీ/డిపాజిటరీల వద్ద నమోదుకాని ఇ-మెయిల్ చిరునామాలతో గల సభ్యులు పోస్టల్ బ్యాలెట్ నోటీస్‌ను అందుకొనుటకు ఇ-ఓటింగ్ కొరకు యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్ పొందుటకు **info@vccipl.com** వరకు ఒక వినతిని పంపవలసిందిగా కోరడమైనది.

ఇ-ఓటింగ్‌కు సంబంధించి వివరముల కొరకు పోస్టల్ బ్యాలెట్ నోటీస్‌కు రెఫర్ చేయవలెను. ఒకవేళ ఇ-ఓటింగ్‌కు సంబంధించి ఏవైనా విచారణలు లేదా ఫిర్యాదులు విషయములున్నచో helpdesk.evoting@cdslindia.com వారికి ఇ-మెయిల్ ద్వారా మీరు వ్రాయవచ్చును. కావునా సభ్యులు శ్రీ రాకేష్ దల్వి, సీనియర్ మేనేజర్, CDSL టోల్‌ఫ్రీ నెం. 1800 22 55 33కు సంప్రదించవచ్చును.

రిమోట్ ఇ-ఓటింగ్ ప్రాసెస్ ద్వారా పోస్టల్ బ్యాలెట్‌ను స్వచ్ఛముగా మరియు పారదర్శకతతో నిర్వహించుటకు స్క్రూటినైజర్‌గా ప్రాక్టీసింగ్ కంపెనీ సెక్రటరీ శ్రీ ఎ.జె. శర్మను కంపెనీ యొక్క బోర్డు డైరెక్టర్‌లు నియమించినారు. పోస్టల్ బ్యాలెట్ యొక్క ఫలితమును 30 మార్చి, 2024, శనివారం సా. 5.00 గం.లు (IST) లోగా ప్రకటించబడును. అట్టి ఫలితములతో పాటు స్క్రూటినైజర్ రిపోర్ట్‌ను కూడా BSE కి తెలియజేసి మరియు కంపెనీ యొక్క వెబ్ సైట్ అనగా https://www.vbcfal.in మరియు CDSL యొక్క వెబ్ సైట్ అనగా www.evoting india.com నందు కూడా అప్‌లోడ్ చేయబడును.

బోర్ డైరెక్టర్‌ల ద్వారా మరియు తరఫున
For Chrome Silicon Limited
సం/- పి.వి. రావు
పూర్తి కాలపు డైరెక్టర్
(DIN 00149599)

ప్రదేశం: హైదరాబాద్
తేది: 27.02.2024

దివ్యశక్తి లిమిటెడ్

(పూర్వపు దివ్యశక్తి గ్రానైట్స్ లిమిటెడ్)
(CINo: L99999TG1991PLC012764)
రిజిస్టర్డ్ ఆఫీస్: ఫ్లాట్ నెం. 1-301 నుండి 304, దివ్యశక్తి కాంప్లెక్స్, 7-1-58,
అమీర్‌పేట్, హైదరాబాద్-500016. టెలి: 91 40 23730240, 23731141
ఇ-మెయిల్ ఐడి: **info@divyashakti.com**, వెబ్‌సైట్: **www.divyashakti.com**

పోస్టల్ బ్యాలెట్ మరియు ఇ-ఓటింగ్ సమాచారపు నోటీసు

ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్లు 108 మరియు 110ను మరియు ఇతర వర్తించు నిబంధనలు అనుసరించి కంపెనీ చట్టం, 2013 ("చట్టము")లో ఏవైనా ఉన్నచో, కంపెనీలు (మేనేజ్‌మెంట్ మరియు అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014 క్రింద మరియు కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వారు జారీ చేసిన సాధారణ సర్క్యులర్ల నంబర్లు 14/2020 తేది: ఏప్రిల్ 08, 2020, 17/2020, తేది: ఏప్రిల్ 13, 2020 తేది: జూన్ 15, 2020, 33/2020 తేది: సెప్టెంబర్ 28, 2020, 39/2020 తేది: డిసెంబర్ 31, 2020, 10/2021 తేది: జూన్ 23, 2021, 20/2021 తేది: డిసెంబర్ 8, 2021, 02/2022 తేది: మే 05, 2022 మరియు 11/2022 తేది: డిసెంబర్ 28, 2022తో చదువబడుతు కంపెనీ వారు ఫిబ్రవరి 27, 2024న కేవలం ఎలక్ట్రానిక్ విధానము ద్వారా మాత్రమే ఫిబ్రవరి 27, 2024 (కటాఫ్ తేది) శుక్రవారం నాటికి సభ్యుల రిజిస్టర్/ప్రయోజిత యజమానుల జాబితాలో వారి పేర్లతో నమోదైన సభ్యులందరికీ నమోదైన సభ్యుల వివరములు డిపాజిటరీలు లేదా రిజిస్ట్రార్ మరియు ట్రాన్స్‌ఫర్ ఏజెంట్, మెస్సర్స్ వెంచర్ క్యాపిటల్ & కార్పొరేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ లేదా డిపాజిటరీల నుండి అందుకున్న జాబితాకు పోస్టల్ బ్యాలెట్ నోటీసు పంపి మరియు రిమోట్ ఇ-ఓటింగ్ విధానము ద్వారా ఫిబ్రవరి 27, 2024 నాటి పోస్టల్ బ్యాలెట్ నోటీసులో పొందుపరిచినట్లు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తీర్మానమును జారీ చేయుట కొరకు సభ్యుల నుండి ఆమోదం కోరుతున్నారు. సదరు పోస్టల్ బ్యాలెట్ నోటీసు కంపెనీ యొక్క వెబ్‌సైట్: **https://www.divyashakti.com/wp-content/uploads/2024/02/Notice_of_Postal_Ballot_2024.pdf, www.divyashakti.com,** నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరి లిమిటెడ్ ("NSDL") (https://www.evoting.nsdl.com) మరియు కంపెనీ యొక్క ఈక్విటీ షేర్లు లిస్ట్ అయిన స్టాక్ ఎక్స్ఛేంజ్‌లు అనగా BSE లిమిటెడ్ ("BSE") (www.bseindia.com) వద్ద కూడా డౌన్‌లోడ్ కొరకు లభించును. రిజిస్ట్రార్ అండ్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ కంపెనీ అయిన మెస్సర్స్ వెంచర్ క్యాపిటల్ అండ్ కార్పొరేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్: www.vccipl.com వద్ద కూడా లభించును.

పోస్టల్ బ్యాలెట్ నోటీసుకు రెఫర్ చేసిన డాక్యుమెంట్ అన్నియూ రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా ఓటు వేయుటకు నిర్దిష్టపరిచిన ఆఖరి తేది వరకు అన్ని పని దినములలో వ్యాపార సమయములు (ఉ. 9.30 నుండి సా. 5.30 గం॥ల వరకు) తనిఖీ కొరకు తెరవబడును.

(1) శ్రీ నల్లపాటి సాయి వెంకటేశ్వర ప్రసాద్ (DIN: 07426498) గ్లోబల్ బిజినెస్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ (కార్యనిర్వాహకుడు) ఐదు సంవత్సరాల కాలానికి నియామకం ఫిబ్రవరి 10, 2024 నాటి నుండి అమలులోకి వచ్చింది, (2) శ్రీ మోహన్ కృష్ణ వమిడిముక్కల (DIN: 02032808) ఐదు సంవత్సరాల కాలానికి స్వతంత్ర డైరెక్టర్‌గా నియామకం ఫిబ్రవరి 11, 2024 నాటి నుండి అమలులోకి వచ్చింది, (3) శ్రీ శ్రీనివాస్ కరునేంద్ర జోస్తి (DIN: 01021857) ఐదు సంవత్సరాల కాలానికి స్వతంత్ర డైరెక్టర్‌గా నియామకం ఫిబ్రవరి 11, 2024 నాటి నుండి వచ్చింది.

రిమోట్ ఇ-ఓటింగ్

సదరు రూల్స్ మరియు చట్టము క్రింద వర్తించు నిబంధనలతో చదువబడుతూ MCA సర్క్యులర్లను అనుసరించి కేవలం రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా మాత్రమే సభ్యులు వారి ఓటును వేయవచ్చును. ఇందుకు సంబంధించి కంపెనీవారు రిమోట్ ఇ-ఓటింగ్ సదుపాయం ఏర్పాటు కొరకు NSDL వారి సేవలను నియమించినారు. **రిమోట్ ఇ-ఓటింగ్ మార్చి 1, 2024 శుక్రవారము ఉ. 09.00 గం॥లకు (IST)** ప్రారంభమై **మార్చి 30, 2024 శనివారము సా. 05.00 గం॥లు (IST)**కు ముగియును. ఇ-ఓటింగ్ మాడ్యుల్ అటు తరువాత NSDL ద్వారా నిలిపివేయబడును. **కటాఫ్ తేదీ** నాటికి పెయిడ్-అప్ ఈక్విటీ షేర్ క్యాపిటల్‌లో షేర్లు కలిగిన సభ్యులందరికీ సమాంతరముగా ఓటింగ్ హక్కులు కల్పించబడును. రిమోట్ ఇ-ఓటింగ్ సదుపాయం ద్వారా మాత్రమే సభ్యుల యొక్క సమ్మతి లేదా అసమ్మతి సమాచారమును తెలియజేయబడును. కంపెనీ యొక్క సభ్యుల రిజిస్టర్ లేదా డిపాజిటరీల ద్వారా నిర్వహిస్తున్న ప్రయోజిత యజమానులలో కటాఫ్ తేది నాటికి ఎవరి పేరుతో రికార్డు అయిన సభ్యులు మాత్రమే రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా ఓటు వేయుటకు అర్హులు. తీర్మానముపై ఒకసారి ఓటు వేసిన సభ్యులు అనంతరం మార్చుకొనుటకు అతను/ఆమెను అనుమతించబడరు.

కంపెనీ/డిపాజిటరీల వద్ద నమోదుకానీ ఇ-మెయిల్ చిరునామాలు గల సభ్యులు పోస్టల్ బ్యాలెట్ నోటీసును అందుకొనుటకు **evoting@nsdl.co.in**కు ఒకవినతిని పంపి ఇ-ఓటింగ్ కొరకు యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్ పొందవలసిందిగా కోరడమైనది.

ఇ-ఓటింగ్‌కు సంబంధించి వివరముల కొరకు పోస్టల్ బ్యాలెట్ నోటీసును రిఫర్ చేయగలరు.

ఒకవేళ ఏవైనా ఫిర్యాదులున్నచో మీరు వాటాదారుల కొరకు తరుచుగా అడుగు ప్రశ్నలు ("FAQs") మరియు **https://www.evoting.nsdl.com,** ఇ-మెయిల్: **evoting@nsdl.co.in**లోని డౌన్‌లోడ్ సెక్షన్ వద్ద లభించు వాటాదారుల ఇ-ఓటింగ్ యూజర్ మాన్యువల్‌ను రిఫర్ చేయవచ్చును, టోల్‌ఫ్రీ నెం. 1800 1020 990/ 1800 224 430. ఇందుకు సంబంధించి కంపెనీ యొక్క బోర్డు డైరెక్టర్లు రిమోట్ ఇ-ఓటింగ్ ప్రాసెస్ ద్వారా పోస్టల్ బ్యాలెట్‌ను స్వచ్ఛముగా మరియు పారదర్శకతతో నిర్వహించుటకు శ్రీ పుట్టపర్తి జగన్నాథం, కార్పొరేట్ అడ్వకేట్‌ను స్క్రూటినైజర్‌గా నియమించినారు.

పోస్టల్ బ్యాలెట్ యొక్క ఫలితములను **ఏప్రిల్ 1, 2024 సోమవారం సా. 05.00 గం॥లు (IST)**లోగా ప్రకటించబడును. సదరు ఫలితములు స్క్రూటినైజర్ యొక్క రిపోర్ట్‌తో కలిపి BSEకి సమాచారము అందజేయడము మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: **https://www.divyashakti.com** మరియు NSDL యొక్క వెబ్‌సైట్: **www.evoting.nsdl.com** నందు కూడా అప్‌లోడ్ చేయబడును.

దివ్యశక్తి లిమిటెడ్ కొరకు
(పూర్వము దివ్యశక్తి గ్రానైట్స్ లిమిటెడ్)
సం/-
(నీలిమ కుమారి)
కంపెనీ సెక్రటరీ & సంబంధిత అధికారి
M. No. A66577

హైదరాబాద్
ఫిబ్రవరి 27, 2024

సంపాదకీయం

రాజకీయ అవినీతిపై పక్షపాతధోరణి !

ఎన్నికల వేళ ఏ పార్టీ నాయకులైనా తమ చెప్పదల్చుకున్నది.. మాత్రమే చెబుతారు. తాము ఘనంగా పాలించామని చెప్పుకుంటారు. తాము ప్రజలకు అంతా మంచే చేశామని చెబుతారు. అయితే అది నమ్మ మనమంతా గుడ్డిగా ఓట్లు వేస్తే మరో ఐదేళ్లు ఓడిపోవాల్సిందే. గత 75 ఏళ్లుగా జరుగుతున్న తంతు ఇదే. అందుకే ప్రజలే నాయకులకు ఎజెండా సెట్ చేయాలి. సమస్యలేమిటన్నది గ్రామాల వారీగా గుర్తించి ప్రకటించాలి. తాగుసాగునీటి సమస్యలు మొదలు, నిరుద్యోగం, విద్య,వైద్యరంగాలు, పన్నుల వ్యవస్థ తదితర అంశాలపై ప్రజలు చర్చించాలి. అవసరమైతే సమస్యల గురించి తెలుసుకుని చర్చించాలి. నిజానికి రాష్ట్రాల్లో అధికారం వెలగబెట్టిన వారు కానీ, దేశంలో అధికారం వెలగబెట్టిన వారు కానీ ప్రజల సమస్యలపై శ్రద్ధ పెట్టడం లేదు. దేశ ప్రజల సమస్యలపై అధికారంలో ఉన్న బిజెపి చిత్తశుద్ధి ప్రవర్తించడం లేదు. అవినీతిపై యుద్ధం అంటూ వందకోట్ల లిక్కర్ స్కామ్‌లో ఢిల్లీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియాను అరెస్ట్ చేశారు. కానీ ఏడాదైనా కవిత విషయంలో చర్యలు లేవు. నిజంగానే అవినీతి జరిగివుంటే సిబైకి స్వేచ్ఛ ఇవ్వాలి. కాళేశ్వరంలో అవినీతి జరిగిందన్న మోడీ ఎందుకు చర్యలు తీసుకోలేదు. రైతుబంధులో అవినీతి జరిగింది. మిషన్ కాకతీయలో భారీ అవినీతి జరిగింది. బిజెపి నేతలకు చిత్తశుద్ధివుంటే ఈ అవినీతిపై ఎందుకు చర్యలు తీసుకోలేదు. అవినీతి కేసుల్లో బెయిల్‌పై ఉన్న జగన్‌ను ఇంతకాలం ఎందుకు రక్షించుకుంటూ వచ్చారు. ఇవన్నీ ఇప్పుడు ప్రజలముందున్న ప్రవ్నలు ఏ విషయంలో అయినా అవినీతి జరిగివుంటే తప్పకుండా చర్యలు తీసుకోవాల్సిందే. ఇదే సందర్భంలో అవినీతికి సంబంధించి ఎంతటి వారైనా ఉపేక్షించరాదు. వేలకోట్లు మింగిన అనేకమంది నేతలు, పారిశ్రామిక వేత్తలు, బ్యాంకు రుణాల ఎగవేతదారుల విషయంలో ఇదే వైఖరిని అవలంబించి ఉంటే బాగుండేది. విచారణలో స్వపక్షం, వ్యతిరేక పక్షం అన్న రీతిలో వ్యవహరించడం నయవంచన తప్ప మరోటి కాదు. లిక్కర్ కేసే కాదు..అవినీతి కేసులన్నింటినీ విచారించాల్సిందే. ప్రజాధనాన్ని లూటీ చేస్తున్న వారు ఎంతటి వారైనా బోనులో నిలబెట్టాల్సిందే. ప్రధానంగా రాజకీయ అవినీతిని దునుమాడాల్సిందే. రాజకీయాలను అడ్డం పెట్టుకుని ప్రజాధానం లూటీ చేసేవారు మళ్లీ పోటీచేయకుండా చూడాలి. బ్యాంకులకు రుణాలు ఎగవేసి దర్జాగా తిరుగుతున్న వారు ఎందరో ఇంకా దేశంలోనే ఉన్నారు. వారి చిట్టా తీయాల్సిందే. ఇకపోతే బిజెపికి అధికారం మీద ఉన్న యావ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో కానరావడం లేదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఎంపిసీట్లు తమవే అంటూ రంకెలు వేస్తున్నారు. నిజానికి రెండు తెలుగు రాష్ట్రాలకు బిజెపి ఒరగబెట్టిందేమీ లేదు. అలాగే నిధులకు సంబంధించి రాజ్యాంగానికి అనుగుణంగా నెరవేర్చాల్సిన బాధ్యతను కూడా చేయడం లేదు. విభజన సమస్యలను వదిలేశారు. మరి ఏం చేశారని బిజెపికి ఎంపి సీట్లు ఇవ్వాలో ఇక్కడి నేతలు చర్చించాలి. కేవలం కెసిఆర్ అవినీతి, జగన్ అక్రమాలు అంటూ చేసే విమర్శలతో ప్రజలకు సంబంధం ఏమిటో చెప్పాలి. అలా అయితే కేంద్రంగా ఎలాంటి చర్యలు తీసుకున్నారో చెప్పాలి. వారి అవినీతి గురించి తెలిసీ మిన్నకుండడం కూడా దేశద్రోహంగానే పరిగణించాలి. డబుల్ ఇంజిన్ అంటూ ఊదరగొడుతున్న వారు బిజెపి పాలిత రాష్ట్రాల్లో పాలనపై చెప్పగలుగుతారా అన్నది ఆలోచన చేయాలి. అందుకే బిజెపి నేతల తీరు ప్రజలకు స్వాంతన కలిగించేలా లేదు. ఒకవేళ కెసిఆర్ లేదా జగన్ అవినీతికి పాల్పడితే విచారణ చేయించకుండా ఎందుకు పిట్ట బెదరింపులు చేస్తున్నారో అర్థం కావడం లేదు. గతంలో ప్రగతిభవన్‌లోకి వస్తాం.. ఫాంహౌస్‌లోకి వస్తాం.. మీ సంగతి చూస్తాం.. అంటూ సీఎం కేసీఆర్‌ను,జగన్‌ను బెదరించడం ద్వారా తాత్కాలికంగా ఉద్రిక్తతలు రెచ్చగొట్టారు. ఇప్పుడేమో కాంగ్రెస్ గ్యారెంటీలు అమలు చేయడం లేదంటూ గగ్గోలు పెడుతున్నారు. నిజంగానే కెసిఆర్ అవినీతికి పాల్పడినట్లు తెలిసన తరవాత కూడా ఎందుకు ఆధారాలతో బయటపెట్టలేక పోయారో చెప్పాలి. ప్రజలముందు నిలదీసివుంటే బిజెపి నిజాయితీ నిలిచేది. రాష్ట్రంలో నెలకొన్న సమస్యలను ఎత్తిచూపితే తప్పు లేదు. కానీ వాటికి పరిష్కారం చూపాలి. కేంద్రం ఏం చేస్తున్నదో చెప్పాలి. ప్రాంతీయ పార్టీల పాలనను ప్రశ్నిస్తున్న వారు తాము ఏం చేస్తారో చెప్పలేక పోవడం రాజకీయ వైఫల్యం తప్ప మరోటి కాదు. సమస్యలపై ప్రజల పక్షాలన ఎవరైనా కొట్లాడాల్సిందే. ప్రభుత్వాల తప్పులను నిలదీయాల్సిందే. ఎపిలో విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలోనూ కేంద్రాన్ని నిలదీస్తున్నారు. విభజన సమస్యలపైనా నిలదీస్తున్నారు. వివిధ హామీలు, ఉద్యోగాలు, నీటి పంపకాల పైనా కేంద్రాన్ని అన్ని పార్టీలు విమర్శిస్తున్నాయి. ఇది ప్రజాస్వామ్యంలో అవసరమే. అయితే రాష్ట్రం లోని బిజెపి రాష్ట్ర సమస్యలపై కేంద్రం ఇచ్చిన హామీల గురించి కేంద్రాన్ని కూడా ప్రశ్నిస్తే మంచిది. వీటిని ఎందుకు ప్రశ్నించడం లేదు. అంతెందుకు విభజన సమస్యల్లో ఏవైనా ఎందుకు పరిష్కరించరని కేంద్రాన్ని ఎందుకు నిలదీయడం లేదో అన్నది స్థానిక బిజెపి నేతలు ఆలోచించాలి. కేవలం మోడీని కీర్తిస్తూ..నిత్య జపం చేస్తున్నంత మాత్రాన ప్రజల సమస్యలు తీరాయని అనుకుంటే పొరపాటు. ఆకలి, అధికధరలు, నిరుద్యోగం, విద్య,వైద్యం వంటి సమస్యలపై క్షేత్రస్థాయి అధ్యయనం చేసి, మోడీకి వివరించారా అన్నది చెప్పాలి. నిజానికి బిజెపి నేతలు ఎవ్వరూ ప్రజల సమస్యలను ప్రస్తావించే ప్రయత్నం చేయడంలేదు. ప్రజలు ఎదుర్కొంటున్న ధరలు, జిఎస్టీ మొదలు, గ్యాస్ భారం, నిత్యావసర ధరలపై ఒక్కమాటా మాట్లాడం లేదు. వీటిని ప్రధాని మోడీతో చర్చించే సాహసం చేయడం లేదు. ఓ జాతీయ పార్టీ అవలంబించాల్సిన రీతి వారిలో ఎక్కడా కానరావడంలేదు. ఇంతకన్నా దౌర్భాగ్యం మరోటి లేదు. ప్రజల సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకుని వెళతామన్న లక్ష్యాన్ని ఆయా రాష్ట్రాల బిజెపినేతలు ప్రకటించడం లేదు. మోడీ అంతా మంచే చేస్తున్నారని స్వామి భక్తి ప్రకటించి, ప్రజలను వంచించాల్సిన అసవరం లేదు. విశాఖ ఉక్కును తుక్కు కింద అమ్మేస్తున్నారు. ఇక కడప ఉక్కు రావడం కల్ల కాకమరోటి కాదు. బయ్యారం ఉక్కు, ఖాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుపై బిజెపి నేతలు ఎందుకు మాట్లాడరు. ఎందుకు స్పష్టత ఇవ్వడం లేదు. ఎదురుదాడితో సమస్యలను పక్కదారి పట్టించే పార్టీగా బిజెపి నిలుస్తోంది. అధికారం కావాలంటే ప్రజలకు మంచి పనులు చేయాలి. దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై బిజెపి వైఖరి ఏమిటీ చెప్పి ఓట్లు అడగాలి.

నిమిషం నిబంధన'తో భవిష్యత్తు అంధకారం

తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్ విద్యాశాఖ అధికారుల అనాలోచిత వైఖరి అసంఖ్యాక విద్యార్థులకు శాపంగా పరిణమిస్తోంది. ఏ రెండు గడియారా లు ఒకే సమయం చూపవన్న వాస్తవం తెలిసి కూడా నిమిషం నిబంధనను ఇంటర్ అధికారులు అమలు పరచడం వల్ల విద్యార్థుల బంగారు భవిష్యత్తు ప్రశ్నార్థకం అవుతున్నది. ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించేది లేదంటూ పరీక్షల నిర్వహణ సందర్భంగా విధిస్తున్న ఈ నిబంధన పలువురు విద్యార్థుల భవిష్యత్తుకు గొడ్డలిపెట్టుగా మారుతున్నది. ప్రభుత్వ విద్యా సంస్థల్లో లోపాల్ని పరిష్కరించవలసిన అధికారులు, ప్రైవేటు సంస్థల దూకుడును అడ్డుకోవడంలో విఫలమైన పాలకులు తాము సైతం ఏదో గొప్ప పని చేస్తున్నామని అభిప్రాయం కలిగించడానికి ఈ నిబంధన విధిస్తున్నారు. పరీక్షల నిర్వహణ వ్యవస్థ పట్ల సమాజంలో విశ్వాసం కలిగించేలా వ్యవహరించాల్సిన వారే అందుకు భిన్నమైన వైఖరి అవలంబించడం సిగ్గు పడాల్సిన విషయం.

"పరీక్షల పరమార్థం ఇదేనా"...

పరీక్షలు లక్ష్యాత్మక సోపానాలు. విద్యా వ్యవస్థలో అంతర్భాగంగా గుర్తింపు పొందిన పరీక్షలు కొన్ని దశాబ్దాలుగా కొనసాగుతున్నవి. విజ్ఞానాన్ని వెలికి తీయాల్సిన పరీక్షలు విద్యార్థుల ముందడుగుకు అవరోధం కాకూడదు. గతంలో లేనంత సాంకేతిక పరిజ్ఞానం ఇప్పుడు అందుబాటులోకి వచ్చింది. దీని వల్ల బోధన, అభ్యసన ప్రక్రియలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకోవాలి. అభ్యసన సులభ సాధ్యం కావాలి. కొత్త పరిశోధనలు ఆవిష్కరణలు విద్యా వ్యవస్థకు నూతనోత్తేజం కలిగించాలి.

కానీ ప్రస్తుతం ఇంటర్ విద్యా వ్యవస్థ లో కనీస వసతుల లోటు,సామర్థ్యం పటిమ నిండిన బోధకుల కొరత, యాంత్రికమైన బోధనా విధానాలు మొత్తం వ్యవస్థను నీరుగారుస్తున్నాయి. ఈ వాస్తవాన్ని పక్కన పెట్టి అధికారులు పరీక్షల కాలంలో విద్యార్థులను అనుక్షణం భయభ్రాంతులకు గురిచేసే నిమిషం నిబంధన రుద్దుతున్నారు. ఇదే విషయాన్ని విస్తృత ప్రచారంలోకి తెచ్చామని గర్వపడుతున్నారు. ఈ నిబంధన కారణంగా పలువురు విద్యార్థుల భవిష్యత్తు నాశనం అవుతున్న వాస్తవాన్ని వారు ఇప్పటికీ గుర్తించడం లేదు.

"అదొక అర్థరహిత నిబంధన"

ప్రస్తుతం రాష్ట్రంలో 1521 పరీక్ష కేంద్రాల్లో 9.80,978 మంది ఇంటర్ విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. ఫిబ్రవరి 28 న ప్రారంభమై, ఈ పరీక్షలు మార్చ్ 19 న పూర్తవుతాయి. గత ఇంటర్ పరీక్షల్లో నిజామాబాద్ జిల్లాలో పది మంది, వేములవాడలో ఇద్దరు నిమిషం నిబంధనతో పరీక్షలకు దూరమయ్యారు. పాలేరు నియోజకవర్గం నుంచి ఖమ్మం నగరానికి పరీక్ష రాయడానికి వచ్చిన భూక్య దేవి అనే విద్యార్థినికి సమయానికి బస్సు దొరకక పది నిమిషాలు ఆలస్యంతో ఇంటర్ పరీక్ష రాయలేక పోయింది. ఈ విధంగా నిమిషం నిబంధన చాలా మంది విద్యార్థుల బంగారు భవిష్యత్ ను ప్రశ్నార్థకం చేస్తున్నది. పరీక్షలకు ఎంత ముందుగా బయలుదేరి నా కొత్త చోటు, దూరం, రవాణా సౌకర్యాల కొరత వంటి సమస్యలు విద్యార్థుల ఆలస్యానికి కారణాలవుతున్నాయి. ట్రాఫిక్ స్తంభనలు, నడిరోడ్డుమీద ఊరేగింపులు, ధర్నాల వల్ల ఎదురయ్యే అవరోధాలు విద్యార్థులకు సవాళ్లు విసురుతున్నాయి. పరీక్ష పేపర్ల లీకేజీ, అవినీతి కార్యకలాపాల నియంత్రణ, సమయపాలన లక్ష్యాలుగా నిమిషం నిబంధన అమలు చేస్తున్నామని ప్రకటించుకున్నవారు, తన బాధ్యతల్ని తేలికగా తీసుకున్న సందర్భాలు అనేకం. పరీక్ష హాల్ టికెట్ పత్రాల్లో కేంద్రం పేరు ఒక దాని బదులు మరొకటి ఉండడం, చేతితో రాసిన పరీక్ష పత్రాలు పెట్టడం వంటి తప్పిదాలు సరి చేసుకోవడానికి అధికారులు ప్రయత్నించాలి. కానీ అర్థం పర్థం లేని నిమిషం నిబంధన చట్రాల్లో విద్యార్థులను బిగించవద్దు. కావున ఇంటర్ పరీక్షల విషయంలో భవిష్యత్తులో నిమిషంని బంధనను బేషరతుగా ఉపసంహరించడం ఉత్తమం.

ఆర్టికల్ రచయిత
సభావట్.కళ్యాణ్
ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్
90143 22572

ప్రపంచానికి భారతీయుల సైన్స్

సత్తా చాటిన రామన్ ఎఫెక్ట్

వైజ్ఞానిక రంగంలో ప్రపంచ దేశాలను తలదన్నేలా భారత్‌ను శక్తివంతంగా చూపి, అబ్బురపరిచే ప్రయోగాలకు నిలువెత్తు వేదికలా నిలిపి,సైన్సులో ఎవరూ చేయలేని సాహసాలను అత్యంత సునాయాసంగా చేధించి ప్రపంచ వినువీధిలో భారత కీర్తి పతాకాన్ని రెపరెపలాడించిన ధ్రువతార నోబెల్ గ్రహీత,భారతరత్న సర్ చంద్రశేఖర్ వెంకటరామన్ (సీవీ రామన్). విశ్వవిఖ్యాత సైంటిస్టు "భారతరత్న" డాక్టర్ సి.వి. రామన్ తన అనన్య సామాన్య పరిశోధనా సామర్థ్యంతో ఫిజిక్స్ రంగంలో "రామన్ ఎఫెక్ట్" కనుగొని చరిత్ర సృష్టించిన ఫిబ్రవరి 28న మన దేశంలో 1987 నుండి ప్రతి సంవత్సరం జాతీయ సైన్సు దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. 1928 ఫిబ్రవరి 28న సి.వి. రామన్ "రామన్ ఎఫెక్ట్" కనుగొని ప్రపంచాన్ని సంభ్రమాశ్చర్యాలలో ముంచాడు. మనదేశంలో పుట్టి, మనదేశంలోనే చదువుకొని, మనదేశంలోనే పరిశోధన చేసి, తన అత్యంత విశిష్ట కృషికి గుర్తింపుగా ఫిజిక్స్‌లో మొట్టమొదటిసారిగా నోబెల్ బహుమతిని పొంది చరిత్ర సృష్టించిన మహనీయుడు రామన్. నోబెల్ బహుమతి పొందిన మొట్టమొదటి శ్వేతేతర శాస్త్రజ్ఞుడు రామన్ కావడం గర్వకారణం. అంత వరకూ సైన్సులో నోబెల్ బహుమతులు అన్నీ తెల్ల జాతీయులైన పాశ్చాత్యులకే లభించాయి. కాని, రామన్ నూటికి నూరుపాళ్ళూ భారతీయునిగా ఈ గడ్డపై, యిక్కడ చదువుకొని, తలమానికమైన పరిశోధన జరిపి సైన్సులో భారతీయుల శక్తిసామర్థ్యాలను చాటిచెప్పిన విశిష్ట వ్యక్తి రామన్. 1913లో సాహిత్యంలో మనదేశం నుండి నోబెల్ బహుమతి పొందిన విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ అనంతరం సైన్సు రంగంలో విజయఢంకా మ్రోగించిన అఖండ ప్రజ్ఞాశాలి రామన్ కావడం అందరికీ గర్వకారణం. రామన్ పరిశోధనలు సైన్సులో ఒక క్రొత్త విభాగం.



"రామన్ స్పెక్ట్రోస్కోపీ" ఆవిర్భావానికి, శాస్త్రరంగంలోను, ఇండస్ట్రియల్ రంగంలోను క్రొత్తపుంతలు త్రొక్కడానికి దారితీసింది. రామన్‌కు 1954లో "భారతరత్న", 1957లో "లెనిన్ శాంతి బహుమతి" లభించాయి. సి.వి. రామన్ ఆప్టిక్స్‌లో కాంతి ప్రసరణపై జరిపిన పరిశోధనలకు నోబెల్ బహుమతి లభించింది. "1893 విశాఖపట్నం..ఒక ఐదు సంవత్సరాల పిల్లాడు తన తండ్రిచేయిపట్టుకొని సముద్రతీరంలో నడుస్తూవున్నాడు.. ఉన్నట్లుండి ఆ అబ్బాయి వాళ్ళ నాననను ఇలా అడిగాడు..నానా సముద్రం ఎందుకు నీలిరంగులో కనబడుతుంది. ఫిజిక్స్ లెక్చరర్ అయిన ఆ తండ్రి ,సముద్ర నీటిపై ఆకాశం నీడ పడినందువల్ల నీరు నీలిరంగులో వుంటుందని చెప్పాడు. అయినా ఆ అబ్బాయికి ఆ సమాధానం సరైనది కాదనిపించింది. ఆకాశం మబ్బులు కమ్మినప్పుడు మరి సముద్రం కూడా రంగు మారాలికదా?? అన్నాడు..తండ్రి సమాధానం చెప్పలేక నీళ్ళు నమిలాడు..ఆ పిల్లవాడే సి.వి రామన్ గారు. 1888 నవంబర్ 7 న తిరుచనాపల్లి లో జన్మించిన రామన్ గారు చిన్నతనం నుండే చాలా చురుకైన పిల్లాడుగా పేరుపొందాడు. తండ్రి మొదట తిరుచురాపల్లి లో ఉపాధ్యాయుడిగా వుండి తర్వాత ఫిజిక్స్ లో పిజి చేసి విశాఖపట్నం లో డిగ్రీకాలేజ్ లెక్చరర్ గాచేరడంతో రామన్ గారి చదువు మెట్రిక్ దాకా విశాఖలో సాగింది. 12 యేండ్లకే మెట్రిక్ లో గోల్డ్ మెడల్ సాధించాడు. 18 యేండ్లకే యం.ఎస్సీ (ఫిజిక్స్)లో మద్రాస్ యూనివర్సిటీకే ప్రప్రథముడిగా నిలిచాడు. తండ్రి కోరిక మేరకు సి ఏ యస్ రాసి మంచి ర్యాంక్ అకౌంటింగ్ డైరెక్టర్ గా చేరాడు. కానీ దానిని వదిలేసి కలకత్తా యూనివర్సిటీలో ఫిజిక్స్ ఆచార్యుడు గా చేరాడు..మళ్ళీ తన పరిశోధనలకు పదనుపెట్టాడు. "అసోసియేషన్ ఫర్ కల్టివేషన్ ఆఫ్ సైన్సులో పరిశోధనలకు అనుమతి పొందాడు..ఉదయం ఐదు గంటలకు లేసి ల్యాబ్ కు పోవడం,, పదిగంటలకు కాలేజ్ కువెళ్ళడం,సాయంత్రం 4 నుండి 10 వరకు మళ్ళీ ల్యాబ్ లోనే గడపడం దినచర్య అయిపోయింది. రామన్ గారి తల్లిగారు మంచి సంగీత విద్వాంసరాలు. సంగీత పరికరాలైన వీణ,మాండలిన్ ,తబల,గిటారు శబ్దాలపై పరిశోధన చేసి ఒక సిద్ధాంతాన్ని కనుగొని 1921లో లండన్ లో రాయల్ సైన్స్ సొసైటీలో దాని మీద ప్రసంగించాడు..కానీ ఒక శాస్త్రవేత్త రామన్ గారూ ఇలాంటి సంగీతపరికరాలపై పరిశోధన చేసి లండన్ రాయల్ సొసైటీలో సభ్యుడవైపోవాలని కలలుకంటున్నారా? ఏమిటి? అని హేళనగా మాట్లాడారు. దానితో రామన్ గారికి పట్టుదలపెరిగింది..తిరుగుప్రయాణంలో ఓడలో వస్తున్న రామన్ గారికి సముద్రం నీలిరంగులో కనబడగానే వెంటనే దానిపై పరిశోధన చేయాలనుకున్నాడు..ఇంకో ఇద్దరి సహకారంతో 1923లో కాంతిపరిక్షేపణ సిద్ధాంతం ప్రతిపాదించాడు. 1928 ఫిబ్రవరి 28 న "కాంతిపరిక్షేపణ" సిద్ధాంతం అమోదించబడింది. ..దాని గొప్పతనం గ్రహించి 1930 లో నోబుల్ బహుమతిని రామన్ గారికి బహూకరించారు. ఈ సిద్ధాంతం "రామన్ ఎపెక్ట్ "పేరుతో ప్రసిద్ధి చెందింది. దీని ద్వార .రసాయనిపదార్థాలలోని అణు,పరమాణు నిర్మాణమును కనుగొనవచ్చును. అనేక పరిశ్రమలలో కృత్రిమ రసాయనిక సమ్మేళనాలను కనుగొనేందుకు ఈ పద్ధతినే ఉపయోగిస్తారు.. మందుల పరిశ్రమలలో కూడా రామన్ ఎఫెక్ట్ ను వినియోగిస్తారు. 1970 లో చనిపోయేటప్పటికి భారత్ లో చాలా సైన్సు ప్రయోగశాలలను నెలకొల్పుటలో ఎంతో కృషి చేశారు రామన్ . రామన్ గొప్ప శాస్త్రవేత్త అనుటలో సందేహం లేదు. పరిక్షేపణ ప్రయోగానికి ఆయన తయారుచేసిన పరికరాల ఖర్చు రూపాయలు 200 మాత్రమే!! మెర్క్యూరీ ల్యాంప్ నుండి ఏకవర్ణ కాంతి తరంగాలను ఒక పారదర్శక యానకం గుండా ప్రసరింపజేస్తే, యానక ధర్మాలపై ఆధారపడి ఆ కాంతిలో కొంత భాగం వివర్తనం చెంది, తక్కువ తరంగదైర్ఘ్యం గల కాంతిగా బహిర్గతమౌతుంది. సముద్ర జలంపై ఇదే ప్రక్రియతో నీలిరంగు కాంతి బహిర్గతమవుతుంది. దీనినే 'రామన్ ఫలితం' (రామన్ ఎఫెక్ట్) అంటారు.

రామన్ ఫలితాన్ని ఉపయోగించి, యానక పదార్థం యొక్క నిర్మాణాన్ని విశ్లేషించవచ్చు. ఈ విధంగా ఎన్నో పదార్థాల స్ఫటిక నిర్మాణాలను అవగతం చేసుకోవటానికి రామన్ ఫలితం ఉపయోగపడింది. భారతదేశానికి సంబంధించి ముఖ్యమైన సమస్యల పరిష్కారంలో, మిగతా దేశాలతో మన దేశాన్ని సమవుజ్జీగా నిలపడంలో, ప్రపంచస్థాయిలో అగ్ర నాయకత్వ స్థితికి చేర్చడంలో, ఇలా ఇంకా ఎన్నో సాధించాలనుకోవడంలో, సాధించడంలో శాస్త్ర సాంకేతిక రంగాల పాత్ర, శాస్త్రజ్ఞుల పాత్ర విలువ కట్టలేనిది.

పిన్నింటి బాలాజీ రావు
భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయుడు
హనుమకొండ, 9866776286

ఇక పేర్లు లేవా, మనోభావాలు

అందరికీ ఒకటే

ఇది నిజంగా సిగ్గు పడాల్సిన విషయమే. ఈ విశ్వంలో ఏ పేర్లు లేనట్లు సింహాలకు సీత, అక్బర్ పేర్లు పెట్టడం క్షమించ రాని నేరం. నేరం అంటే ఇది ఏ క్రిమినల్ కొ పెట్టిన పేరు కాదు. సాక్షాత్తు యావత్ భారతీయులు దేవతగా కొలుస్తున్న సీత పేరు ఓ క్రూర జంతువుకు పెట్టడం శోచనీయం. అలాగని ఏ సాధు జంతువుకు కూడా అటువంటి పేర్లు పెట్టరాదు. ఇది హైందవులకే కాదు, మైనారిటీలు అయిన ముస్లిమ్స్ కు కూడా నచ్చనిది. ఇటీవల త్రిపుర లోని ఓ జూ పార్క్ నుంచి పశ్చిమ బెంగాల్ శిలిగుడి సఫారీ పార్క్ కు ఓ ఆడ సింహం, ఓ మగ సింహం ను తరలించారు. వాటిని సీత, అక్బర్ అని పిలుస్తూ ఒకే చోట ఉంచడంతో వివాదానికి దారి తీసింది. మగ సింహానికి 'రామ ' అని పేరు పెట్టినా కూడా తప్పే. అలాగే ఆడ సింహానికి జోద్ బాయి అని పెట్టినా తప్పే. ఇది అటు హిందువులకు, ఇటు మహమ్మదీయులకు కూడా నచ్చనిది. అక్బర్ అని మగ సింహానికి పేరు పెట్టడం కొంత మంది ముస్లిమ్స్ కు నచ్చిన కోట్ల కొలది హిందువులకు ఆడ సింహానికి సీత అని పేరు పెట్టడం హిందువుల అగ్రహావేషాలకు కారణమయింది. ముఖ్యంగా విశ్వహిందు పరిషత్ అగ్గి మీద గుగ్గిలం అయింది. అక్కడ నిరసన తెలియజేశారు. కలకత్త హై కోర్టు కూడా దీనిపై 'సీరియస్ 'అయింది. వాటికి ' రాజు, రాణి 'అని పేర్లు పెట్టింటే ఏ సమస్య వచ్చి ఉండేది కాదు. సాధారణంగా మనం చెప్పే కథలలో, మన పరిభాషలో అడవికి రాజు సింహం అని సంభోదిస్తూ ఉంటాం. రాజు అనగానే ఆటోమెటిగ్గా రాణి అని చెబుతూవుంటాం. ఈ పేర్లు మన కు ఉన్న అంత పట్టింపు ఉండదు. ఏతా వాత ఒక ఆదర్శపురుషుడు, కోట్లకొలది ఆరాధ్య దైవం అయిన ఆ శ్రీరామచంద్రుని భార్య అయినా సీత పేరు పెట్టడం తోనే వివాదం రాజకుంది. వివాదానికి కారణమైన 'జూ 'అధికారి కన్జర్వేటర్, అగర్వాల్ ను సస్పెండ్ చేశారు. కేవలం అతన్ని సస్పెండ్ చేసినంత మాత్రాన వివాదం సమసిపోదు. హిందువుల మనోభావాలు దెబ్బతిన్నాయి. ఇక పెర్లే లేనట్లుగా ఆడ సింహానికి అలా పేరు పెట్టడం నేరమే. ' సీత 'అంటే ఆమె ఓ సాధ్వి మణి, భారతీయుల సంస్కృతికి మచ్చు తునక. ఇక అక్బర్ యాభై ఏళ్ళ పాటు భారతా వనిని ఏలిన దీరోదాత్తుడు. అతని పట్టమహిషులు హైందవులే అయినా హిందూ సంప్రదాయం గౌరవించిన వ్యక్తి అక్బర్. హిందువులను ప్రేమగా చూసిన వ్యక్తి. అందుకే 'గ్రేట్ ' అంటారు. గ్రేట్ అనే పదం అందరికీ వర్తించదు. చరిత్రలో ఎందరో మహా మహులు ఉండవచ్చు. కాని గ్రేట్ అనే పదం చరిత్రలో ముగ్గురి కే ఇవ్వబడింది వారు అశోక, అక్బర్, అలెగ్జాండర్ మొదలగు వారికే ఇచ్చారు. మగ సింహానికి అక్బర్ పేరు పెట్టడం కొంత మందికి నచ్చ వచ్చేమో కాని చాలా మందికి అయిష్టమే. కాని జరిగిందేదో జరిగింది. ఇక నుంచి అటు జూ వారు అయినా ఇటు పెంపుడు జంతువులు పెంచుకుంటున్న వారైనా హిందువుల మనోభావాలకు ఆటంకం కలగకుండా వ్యవహరిస్తే మంచిది. మన సంప్రదయం కాపాడుకున్న వార మైతాం. ఇంతటితో ఈ వ్యవహారానికి ముగింపు పలికితే శ్రేయస్కరం. లేకపోతే ఇటువంటివే మతకలహాలకు, ఘర్షణలకు దారితీయవచ్చు. ఎప్పుడే కాని సయోధ్య వ్యక్తుల మధ్య అవసరం. దీనిని పెద్ద వివాదం కాకుండ చూస్తే ఇరు వర్గాలకు (హిందువులు, మహమ్మాదీయులు) మంచిది.

... కనుమ ఎల్లారెడ్డి,
ఆస్టిన్, టెక్సస్ స్టేట్,
అమెరికా,93915 23027.

జెడిఎస్ రాజ్యసభ అభ్యర్థిపై కేసు నమోదు

బెంగళూరు: కర్నాటకలో రాజ్యసభ ఎన్నికలలో పోటీ చేస్తున్న జెడిఎస్ అభ్యర్థి డి కుపేంద్ర రెడ్డిపై, ఆయన అనుచరులపైన బెంగళూరులోని విధాన సౌధ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైనట్లు జెడిఎస్ నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి హెచ్‌డి కుమారస్వామి మంగళవారం తెలిపారు. రాజ్యసభ ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ ఎమ్మెల్యేలను బెదిరించినందుకు జెడిఎస్ అభ్యర్థి కుపేంద్ర రెడ్డిపై పోలీసు స్టేషన్‌లో ఎఫ్‌ఐఆర్ నమోదైనట్లు ముఖ్యమంత్రి సిద్దరామయ్య కూడా ధ్రువీకరించారు. తమ ఎమ్మెల్యేలను ప్రలోభపెట్టారని, బెదిరించారని ఆరోపించిన కాంగ్రెస్ నాయకులు తమ పార్టీ అభ్యర్థి కుపేంద్ర రెడ్డిపైన, ఆయన అనుచరులపైన ఎఫ్‌ఐఆర్ కూడా నమోదు చేశారని కుమారస్వామి తెలిపారు. తనను ప్రలోభపెట్టారని ఫిర్యాదుచేసిన ఎమ్మెల్యే చెప్పలేదని, కాని మరి కొందరు ఎమ్మెల్యేలు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని ఆయన చెప్పారు. తన ఓటు కావాలని కొందరు తనను సంప్రదించిన మాట వాస్తవమేనని, అయితే తనను ఎవరూ ప్రలోభ పెట్టలేదని కర్నాటక సర్వోదయ పక్షకు చెందిన మేలుకోటె ఎమ్మెల్యే దర్శన్ పుట్టన్నయ్య చెప్పారని కుమారస్వామి తెలిపారు. జెడిఎస్‌కు చెందిన 19మంది ఎమ్మెల్యేల ఓట్లతోపాటు బిజెపికి ప్రాధాన్యతా ఓట్లతో తర్వాత మిగిలే ఓట్లు తమ అభ్యర్థి కుపేంద్ర రెడ్డికి లభించాలని నిర్ణయించామని యన వివరించారు. కాగా, తన అభ్యర్థి కుపేంద్ర రెడ్డిని గెలిపించుకోవడానికి కాంగ్రెస్ ఎమ్మెల్యేలను జెడిఎస్ ప్రలోభపెట్టేందుకు ప్రయత్నించిందని ముఖ్యమంత్రి సిద్దరామయ్య ఆరోపించారు. తన అభ్యర్థి గెలవడానికి జెడిఎస్‌కు 45 ఓట్లు కావాలని, అన్ని ఓట్లు ఆ పార్టీకి ఉన్నాయా అంటూ ఆయన ప్రశ్నించారు. తగినన్ని ఓట్లు లేనప్పటికీ తన అభ్యర్థిని ఎన్నికలలో నిలబెట్టి కాంగ్రెస ఎమ్మెల్యేలను ప్రలోభపెట్టేందుకు జెడిఎస్ ప్రయత్నించిందని ఆయన ఆరోపించారు. జెడిఎస్‌కు అంతరాత్మ ఉందా అంటూ ఆయన నిలదీశారు.

కష్టాల కొలిమి నుంచే నిఖార్సయిన జీవితం !

తిరుమల : కష్టాలు మనిషి ఎదుగుదలకు అవకాశం కల్పిస్తాయి...అక్కడే ఆలోచన ప్రజ్వలిస్తుంది. చైతన్యం వస్తుంది. తట్టుకోవడమెలాగో నేర్పిస్తుంది. వండివార్చిన జీవితం కన్నా కష్టాల కొలిమిలోనే రాటుదేలుతాం. పుట్టడం , గిట్టడం ..మధ్య మనిషి చేసుకొనే ఎంపికే జీవితం... ఎదురయ్యే కష్టాలను, సవాళ్లను తప్పించుకోవడంవల్ల ఒత్తిళ్లను, ఉద్రిక్తతలను తగ్గించుకోవచ్చుననే ఆలోచన తప్పు. బాధ్యతల నుంచి తప్పించుకోవడంవల్ల శాంతి చేకూరదు. ఎదుగుదలా ఉండదు. మనిషి బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తూ జీవనసమరంలో గెలుపు సాధించాలి. నిజమైన విజయం అంటే గొప్ప జీవితపాఠాన్ని నేర్చుకోవడం. కష్టాలు మనిషి ఎదుగుదలకు అవకాశం కల్పిస్తాయి. భగవంతుడికి సమర్పణ భావంతో పనిలో నిమగ్నమైతే, ఆ పక్రియలోనే గొప్ప ఉత్సాహం లభిస్తుంది. అంతకుమించి ఆనందం పొందే వీలుంటుంది. చేయాలను కున్నది మనిషి అంతరంగ భావన. ఇతరులు రకరకాలుగా అనుకోవచ్చు విమర్శనాస్త్రాలూ సంధించ వచ్చు. దాన్ని పట్టించుకుంటే అడుగు ముందుకు పడదు. పుట్టడం, గిట్టడం... మనిషి నిర్ణయించలేడు. ఒకటి జరిగిపోయింది. రెండోది జరగాల్సి ఉంది. ఈ రెండింటి నడుమ ప్రతిదీ మనిషి చేసుకునే ఎంపికే. జీవితం అనేది ఎంపికల పరంపర తప్పితే మరేమీ కాదు!



ఆధ్యాత్మికం

గ్రామదేవతలను పూజించడం తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయం

ఎమ్మెల్యే కేపీ.వివేకానంద

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్) గ్రామదేవతలను పూజించడం తెలంగాణ ప్రజల సంస్కృతి సంప్రదాయమని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానందు తెలిపారు. గాజులరామారం డివిజన్ బాలయ్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నగేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం 20వ వార్షికోత్సవ కార్యక్రమానికి డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి డివిజన్ బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విజయ రమ్ రెడ్డి ఇతర నేతలతో కలిసి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు హాజరైన ముఖ్య అతిథులకు ఆలయ మర్యాదలతో సాదరంగా ఆహ్వానించి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పురాణాల నుంచి మహిళలను గ్రామదేవతలు, శక్తి స్వరూపాలుగా పూజించడం భారతదేశ సంస్కృతిలో ఒక భాగమని, అమ్మవార్లను పూజించడం ద్వారా ప్రజలంతా చీడపీడలు తొలగి అష్టైశ్వర్యాలు సిద్ధించి, సుఖ సంతోషాలతో జీవిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి, డివిజన్ అధ్యక్షులు విజయరామ్ రెడ్డి, జగద్గిరిగుట్ట శ్రీ వెంకటేశ్వర దేవస్థానం ఆలయ కమిటీ చైర్మన్ వేణు యాదవ్, పాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, రషీద్ బెగ్, సూరారం డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, ఆలయ కమిటీ సభ్యులు గంగయ్య, శ్యాంసుందర్, గూగుల్ ప్రసాద్, పిఎస్ సాయిలు, రాము, హనుమంతు, గంగారాం, చిన్న,వీరన్న, మూసా ఖాన్, నారాయణ, అరుణ్, నవీన్, జునైధ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళ సేవాదళ్ అధ్యక్షురాలుగా గౌసియా బేగం

మల్కాజిగిరి, ఫిబ్రవరి 27(నినాదం న్యూస్): కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి బి బ్లాక్ మహిళా సేవాదళ్ అధ్యక్షురాలుగా నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సేవాదళ్ మహిళా చీఫ్ ఆర్గనైజర్ భవాని త్రివేది ఆమెకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలను అప్పగించిన మహిళా చీఫ్ ఆర్గనిజర్ కు ధన్యవాదములు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో మహిళా సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి మెమిన్ సఫియా, మేడ్చల్ జిల్లా మహిళా సేవాదళ్ అధ్యక్షురాలు వీణ మాధురి, తదితరులు పాల్గొన్నారు.

నూతన తహసిల్దారుగా పదవి బాధ్యతలు

ఆళ్లపల్లి ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్): ఆళ్లపల్లి మండల నూతన తాసిల్దార్‌గా ముజహిద్ మంగళవారం పదవి బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను తాసిల్దార్‌గా ఉన్నంతకాలం రైతులకు విద్యార్థులకు ,ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని విధాల సహకరిస్తామని నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటామని తెలిపారు

రేపు పాలేరు నియోజకవర్గంలో

మంత్రి పొంగులేటి పర్యటన

పాలేరు ఫిబ్రవరి 27(నినాదం న్యూస్): పాలేరు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరు నియోజక వర్గంలో బుధవారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా ఉదయం పది గంటలకు తిరుమలాయపాలెంలో ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలుర పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన చేసి, ఆ మండలానికి చెందిన కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తారని తెలిపారు. పదకొండు గంటలకు కూసుమంచిలోని క్యాంప్ కార్యాలయంలో కూసుమంచి మండలానికి చెందిన కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేయడంతో పాటు ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తానని పేర్కొన్నారు. మధ్యాహ్నం మూడు గంటలకు ఖమ్మం రూరల్ మండలం వెంకటగిరిలో మినీ క్రీడా మైదానానికి శంకుస్థాపన చేసి మండలంలోని కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తారని తెలిపారు. అలాగే సాయంత్రం ఐదు గంటలకు 59వ డివిజన్ దానవాయిగూడెంలో సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారని పేర్కొన్నారు. కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై మంత్రి పొంగులేటి పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

మల్లన్న దయతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలి

ఎమ్మెల్యే కేపీ.వివేకానంద

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ మెట్కానిగూడలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న స్వామి వారి జాతర కార్యక్రమానికి ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిమ గల దేవుడు మల్లన్నస్వామిని కొలవడం ద్వారా బాధలు తొలగి సుఖ సంతోషాలు చేకూరుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి, డివిజన్ అధ్యక్షులు విజయరామ్ రెడ్డి, జగద్గిరిగుట్ట శ్రీ వెంకటేశ్వర దేవస్థానం ఆలయ కమిటీ చైర్మన్ వేణు యాదవ్, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, సూరారం డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, ఆలయ కమిటీ సభ్యులు మల్లేష్ యాదవ్, బాలరాజు యాదవ్, గోపాల్ యాదవ్, సత్యనారాయణ యాదవ్, యాదగిరి యాదవ్, బాల మల్లేష్ యాదవ్, ఆంజనేయులు యాదవ్, నాగేష్ యాదవ్, భాస్కర్ యాదవ్, మహేష్ యాదవ్, సంపత్ యాదవ్, శివ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయండి

కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్

మల్కాజిగిరి, ఫిబ్రవరి 27(నినాదం న్యూస్): గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల అభివృద్ధి కొరకు నిధులను మంజూరు చేయాలని కోరుతూ మంగళవారం కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రాజు ను మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం ను అందజేశారు.

ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ లోని పలు కాలనీలలో సిసి రోడ్లు, డ్రైనేజి, తదితర మౌలిక సదుపాయాల కల్పనకు నిధులను మంజూరుచేయాలనీ కోరగా, వెంటనే స్పందించి జిహెచ్ఎంసి కమిషనర్ జోనల్ కమిషనర్ రవికుమార్ కు ఫోన్ ద్వారా నిధులు సూచించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాము యాదవ్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నవగ్రహ దేవాలయ విగ్రహ ప్రతిష్టలో ఎమ్మెల్యే

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ ఎన్టీఆర్ నగర్ పరిధిలో 20న శ్రీ ఓంకారే శ్వర శివ వీరాంజనేయ స్వామి గణపతి సహిత నవగ్రహ దేవాలయ విగ్రహ ప్రతిష్ట మహోత్స వం సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద కార్పొరేటర్ రావుల శేషగిరి, డివిజన్ వి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు విజయరామ్ రెడ్డి తో కలిసి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు అంజన్ గౌడ్, కస్తూరి బాలరాజు, కమలాకర్, ఫ్యాక్స్ డైరెక్టర్ శ్రీనివాస్ యాదవ్, డివిజన్ జనరల్ సెక్రెటరీ నవాబు, ఇబ్రహీం ఖాన్, వీరన్న, చందు, ఉపేందర్, ఆలయ కమిటీ సభ్యులు తదితర నాయకులు పాల్గొన్నారు.

చింతల్ రాయల్ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే ఉత్సవాలు

క్యాట్ వాక్, ఫ్యాషన్ షో వేడుకలతో ఆకట్టుకున్న విద్యార్థులు.

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ రాయల్ డిగ్రీ కళాశాలలో ప్రెషర్స్ డే ఉత్సవాలు మంగళవారం వైఎంఎస్ ఫంక్ష ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన క్యాట్ వాక్, ఫ్యాషన్ షో, తదితర కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు స్వాగతం పలుకుతూ పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. శనివారం విడుదలైన డిగ్రీ సెమిస్టర్‌లో 9.76/10 జిపిఏ సాధించిన విద్యార్థి, షబా తరణంని, ప్రియాంక, అఫ్షా 9.6 సాధించిన విద్యార్థులను ను సన్మానించారు. ఉత్తమ ఫలితాలు సాధించి అత్యధిక మార్కులు పొందిన కళాశాల విద్యార్థులకు యాజమాన్యం ఎటువంటి ట్యూషన్ ఫీజు లేకుండా ఉచిత విద్యను అందిస్తామని కళాశాల ప్రకటించింది. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మేనకా పాటిల్, డైరెక్టర్లు, సి.హెచ్ గోవిందరెడ్డి, ఎన్ .వెంకట్ రెడ్డి, జి.రమేష్ బాబు, కె .రామకృష్ణ, నల్ల జై శంకర్ గౌడ్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

ఇండ్లలలో పనిచేసే మహిళలను కార్మికులుగా గుర్తించాలి

- **ఇఎస్ఐ, పిఎఫ్, వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి**
- **సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్**

కాప్రా, ఫిబ్రవరి 27(నినాదం న్యూస్): ఇండ్లలో పనిచేసే మహిళ కార్మికులతో మంగళవారం ఈసీఐఎల్ లోని కమలానగర్ ఆఫీసులో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి జి శ్రీనివాసులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భాస్కర్ మాట్లాడుతూ ఇండ్లలో పాచిపని చేసి జీవనోపాధి పొందుతున్న మహిళలను కార్మికులుగా గుర్తించి ఈఎస్ఐపిఎఫ్ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇండ్లలో పనిచేసే కార్మికులు అంటేనే చులకనా భావంతో చూస్తున్నటువంటి పరిస్థితి ఉందని వారు కూడా ఆత్మాభిమానంతో జీవిస్తున్నారు అని చెప్పేసి అన్నారు వారికి ఎలాంటి రక్షణ భద్రత ఎలాంటి ఉపాధి అవకాశాలు లేక అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కొన్ని సందర్భాలలో వారిని దొంగలుగా చిత్రించి పోలీసు కేసులు పెట్టి అనేక చిత్రహింసలకు గురి చేసిన సంఘటనలు కూడా ఉన్నాయని, ఉదయం పొద్దున 6 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు పనిచేస్తూనే ఉండాల్సినటువంటి పరిస్థితిఅనేక ఇళ్లలో పని చేయడం వలన అనారోగ్య సమస్యల బారిన పడే అవకాశం ఉన్నదని అన్నారు వీరంతా పొట్ట చేత పట్టుకొని ఇతర జిల్లాల నుండి వచ్చి ఉపాధి అవకాశాలు లేక పాచి పనులు చేస్తూ జీవనాధారం చేసుకుంటూ ఉన్నారు. కావున వీరికి ప్రభుత్వం కార్మికులుగా గుర్తించి వారికి గుర్తింప కార్డులు ఇవ్వాలని వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలని ఈఎస్ఐపిఎఫ్ లాంటి సౌకర్యాలు కల్పించాలని ప్రజాపాలనలో ఉన్న ప్రభుత్వ పథకాలు అన్నిటిని కూడా వీరికి ముందు వరుసలో ఇవ్వాలి అని డిమాండ్ చేశారు అనంతరం స్నేహ ఇంటి పని వారాల సంక్షేమ సంఘము పేరుతో కమిటీని ఏర్పాటు చేశారు

నూతన కమిటీ

అధ్యక్షులుగా జి శ్రీనివాసులు ఉపాధ్యక్షులుగా టి.కవిత, కె.కళ్యాణి,ఎం. రేణుక,ఆర్. వినోద ప్రధాన కార్యదర్శిగా ఆర్.లావణ్య సహాయ కార్యదర్శులుగా ఎం పావని, ఈ. లక్ష్మి, ఓ.సులోచన,జె. లక్ష్మి,ఆర్.భార్గవి,టి.జయలక్ష్మి, ఏం. రేణుక కోశాధికారిగా కే అంజలి ఎన్నికైనారు.

కాంగ్రెస్ నూతన కమిటీ ఎన్నిక

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్‌రెడ్డి ప్రతిపాదించిన గాజులరామారం125 డివిజన్ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి ఆమోదంతో నూతన కమిటీ ఏర్పాటు చేశారు. డివిజన్ అధ్యక్షులుగా మొహమ్మద్ లాయక్, వైస్ ప్రెసిడెం ట్లుగా రహీం ఖాన్, మోయిన్, మున్నా, అంజద్, రెహానా బేగం వర్కింగ్ ప్రెసిడెంట్లుగా షేక్ కలీం, జి.కిష్టా రెడ్డి, బి.అనిల్ రెడ్డి, ఎండి. అమీర్ అలీ, జనరల్ సెక్రెటరీలుగా షేక్ అహ్మద్, డి.శ్రీనివాసరావు, జి.శ్రీలత జాయింట్ సెక్రెటరీలుగా ఎస్.కె అహ్మద్, కె. వెంకటేష్, సిహెచ్.వంశీ, అసిఫ్, అజర్, సెక్రటరీలుగా అసిఫ్ మౌలానా, జాఫర్, వహీద్, లక్ష్మి ట్రెజరర్ విజయ్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా గురు ప్రసాద్, శ్యామ్, సంగ్రామ్, బేబీ, భరత్, మహమ్మద్‌లు ఎన్నికయ్యారు. కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రతి ఒక్కరికి తెలియజేసి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలని కోరారు.

ఎల్లమ్మ తల్లి వార్షికోత్సవంలో ఎమ్మెల్యే, కార్పొరేటర్

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ బాలయ్య నగర్ ఎల్లమ్మ తల్లి అమ్మవారి 20వ వార్షికోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద, డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి, డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విజయ రామిరెడ్డితో కలిసి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఉత్సవాలకు హాజరైన ముఖ్య అతిథులను ఆలయ కమిటీ సభ్యులు ఆలయ మర్యాదలతో శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బిఆర్ఎస్ నాయకులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతి వేడుకలు

కాప్రా, ఫిబ్రవరి 27(నినాదం న్యూస్): స్వాతంత్ర యోధులు షహీద్ చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతి సందర్భంగా కమలానగర్ ఆఫిసు లో మంగళవారం తెలంగాణ ప్రజా సంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు అధ్యక్షత చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతి కార్యక్రమంను నిర్వహించారు. ముందుగా చంద్రశేఖర్ ఆజాద్ చిత్రపటానికి విజ్ఞాన నేత శివప్రసాద్, సామాజిక ఉద్యమ నాయకులు రాజమల్లు లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సమాధార్భంగా అధ్యక్షులు గొడుగు యాదగిరిరావు మాట్లాడుతూ చంద్రశేఖర్ ఆజాద్ స్వాతంత్ర పోరాటంలో పోరాట స్ఫూర్తితో తెల్లవారిని గడగడలాడించిన గొప్ప దేశభక్తుడు అని అన్నారు. సామాజిక ఉద్యమ నాయకులు జయరాజు మాట్లాడుతూ చంద్రశేఖర్ ఆజాద్ అసలు పేరు చంద్రశేఖర్ సీతారాం తివారి అయినప్పటికీ ఆజాద్‌గా అతి చిన్న వయసులోనే స్వాతంత్ర పోరాట స్ఫూర్తిని పొందారని చెప్పారు. జైలు జీవితం గడపడమే కాదు కొరడా దెబ్బలు లాంటి చిత్రహింసలకు కూడా గురయ్యారని, గాంధీజీ లాంటి స్వాతంత్ర పోరాట యోధుల స్ఫూర్తిని తీసుకొని స్వాతంత్రం సాధించాలంటే తెల్లవారిని తరిమికొట్టడమే చేయాల్సిన పనిగా నిర్ణయించుకొని పనిచేశారన్నారు. భగత్ సింగ్ సుఖదేవ్ లాంటి గదర్ వీరులతో కలిసి పని చేశారు. అనేక వీరోచిత కార్యక్రమాల్లో పాల్గొన్నారు. విప్లవ పోరాటంలో బ్రిటిష్ వారికి చిక్కకుండా అనేక రకాలుగా ఉద్యమాలు నిర్వహించారని, చివరకు బ్రిటిష్ వారికి చిక్కటం ద్వారా విప్లవజమానికి నష్టమని భావించి తన దగ్గర మిగిలిన ఒక్క తూటాతో బలిదానం చేసుకున్నారని ఆయన పోరాట స్ఫూర్తి ప్రజల్లో చైతన్యాన్ని రగిలించిందన్నారు. అతి పిన్న వయసు 25 సంవత్సరాలకే మన నుంచి దూరమైనప్పటికీ 93 సంవత్సరాలు నేటికీ గడిచిన ఇంకా భారత ప్రజలకి స్ఫూర్తిదాయకంగా ఉన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ విద్యావేత్త శివప్రసాద్ గారు, లక్ష్మయ్య గారు, ఏ ఆర్ వి ప్రసాద్ గారు, గిరీశం గారు, రాజమల్లు గారు, శారద గారు ప్రసంగించారు. అనంతరం సభికులందరూ చంద్రశేఖర్ ఆజాద్ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కే ఉన్నికృష్ణ, శ్రీనివాస్, గౌసియా, శ్రీనివాసులు, ఎం భాస్కర్ రావు, శోభ రాజమల్లు శారద, ఏ ఆర్ వి ప్రసాద్, గిరీశం, లక్ష్మయ్య, శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీ రోహిత్ రాజ్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక సందర్శన

ఆళ్లపల్లి ఫిబ్రవరి 27 నినాదం న్యూస్: మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన ఆళ్లపల్లి మండల స్థానిక పోలీస్ స్టేషన్ కొత్తగూడెం ఎస్పి రోహిత్ రాజ్ ఐపీఎస్, ఇల్లందు డిఎస్పి చంద్రబాబు ఆకస్మికంగా సందర్శించారు ఈ సందర్భంగా వారు స్థానిక ఎస్సై రతీస్ తో మాట్లాడుతూ మారుమూల ఏజెన్సీ గ్రామ ప్రజలకు పోలీస్ శాఖ వారు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగరాజు, ఏఎస్ఐ వెంకటరెడ్డి, కానిస్టేబుల్ శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

సేవాలాల్ మహారాజ్ జీవితం స్ఫూర్తిదాయకం

- ఇల్లందులో జయంతి ముగింపు వేడుక..
- ఘనంగా శోభాయాత్ర, మహా భోగ్ భండారో,సద్భావన్ సభ..

ఇల్లందు,ఫిబ్రవరి27(నినాదం న్యూస్): సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జీవితం స్ఫూర్తిదాయకమని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,మాజీ మంత్రి పోరిక బలరాం నాయక్,ఆదివాసి కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షులు తేజావత్ బెల్లయ్య నాయక్,జిల్లా కలెక్టర్ ప్రియాంక అల,ఎస్పీ రోహిత్ రాజ్ అన్నారు.మంగళవారం పట్టణంలోని జెకె సింగరేణి హైస్కూల్ గ్రౌండ్ లో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ముగింపు ఉత్సవాలు ఘనంగా జరిగాయి.మొదటిగా పట్టణ ప్రధాన రహదారిపై శోభాయాత్ర ద్వారా సభ ప్రాంగణానికి చేరుకొని సంపత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జ్యోతి ప్రజ్వలన చేసి భోగ్ భండారో,వింతీ కార్యక్ర మాలను ప్రారంభించారు.అనంతరం సభను ఉద్దేశించి ముఖ్య అతిథులు మాట్లాడుతూ..సంత్ సేవాలాల్ మహారాజ్ ఒక సంఘసంస్కర్త,బంజారాల ఆరాధ్యదైవం, ప్రకృతి ప్రేమికుడు,ఆధ్యాత్మిక గురువు, బంజారాల సంస్కృతి సంప్రదాయాల పరిరక్షకుడు, జాతి ఉద్ధారకుడని సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ ఆదర్శ పురుషు డని,జాతి ఐక్యత కోసం అందరం పాటుపడాలని పిలుపునిచ్చారు. దేవుడిగా భావించి సంత్ శ్రీ సేవాలాల్ మహారాజులు కొలుస్తారని ఆయన తెలిపారు.శ్రీ సేవాలాల్ మహారాజ్ ప్రకృతి వన్యప్రాణులు రక్షించడం ద్వారా మానవ జన్మ సార్థకత చేకూరాలని సూచించేవారన్నారు. సేవాలాల్ చూపించిన మార్గంలో పయనించాలన్నారు. లంబాడి, బంజారా తెగల జీవన విధానం బాగుపడటానికి ఆయన చేసిన కృషి ఎనలేనిదని అటువంటి మహనీయుడైన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జీవితం స్ఫూర్తిదాయకమన్నారు. ప్రతి బంజారా తెగలను తండా జీవితం వైపు మళ్ళించారని, మద్యం మాంసాన్ని మాన్పించే ప్రయత్నం చేశారని,తెగల అభివృద్ధికి దేశమంతటా ప్రచారం చేసి పశుపోషణ ద్వారా జీవనం సాగించాలని అందరినీ ఒక తాటిపై నిలిపి అవగాహన కల్పించిన గొప్ప వ్యక్తి సంపత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ అని కొనియాడారు.ఇటువంటి మహనీయుడి జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించటం అందులో తాము ముఖ్య అతిథులుగా పాలుపంచుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ కమిటీ సభ్యులు,బంజారాలు పాల్గొన్నారు.

అధికారిని అడ్డుకున్న విద్యార్థి సంఘ నేతలు

ఇల్లందు,ఫిబ్రవరి27(నినాదం న్యూస్): జిల్లా గిరిజన సంక్షేమ అధికారి డిడి మణెమ్మను ఇల్లందులో విద్యార్థి సంఘ నేతలు అడ్డుకున్నారు.మంగళవారం వైటిసిలో ఉపాధ్యాయుల ట్రైనింగ్ యొక్క సమావేశంలో ఆమె పాల్గొనగా ఆమెని అడ్డుకున్నారు.జిల్లావ్యాప్తంగా హాస్టల్ వర్కర్స్ సమ్మెకు పిలుపునివ్వడం,ఇంటర్ పరీక్షల ప్రారంభంతో విద్యార్థుల ఆకలి కేకలు ఎవరు పట్టించుకోవాలని ప్రశ్నించారు.తక్షణమే హాస్టల్ వర్కర్స్ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయాల ఎదుట ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.స్పందించిన అధికారి అతి త్వరలో హాస్టల్ వర్కర్స్ ఎదుర్కొంటున్న సమస్యను వారి డిమాండ్లను పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇవ్వడంతో విద్యార్థి సంఘ నేతలు ఆందోళనను విరమించారు.ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అభిమన్యు, వీరభద్రం,పిడిఎస్‌యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సాంబ,పృద్వి,కోశాధికారి గణేష్,ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి నాగకృష్ణ పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగికి గాయాలు

పెనుబల్లి ఫిబ్రవరి 27(నినాదం న్యూస్) పెనుమల్లి మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వృద్ధుడుకి తీవ్రగాయాలు అయ్యాయి. వియం బంజర్ గ్రామానికి చెందిన అటవీశాఖ విశ్రాంత ఉద్యోగి వేముల వెంకటేశ్వరరావు మామిడి తోటకు నీళ్లు పెట్టి తిరిగి ఇంటికి వస్తున్న క్రమంలో రంగరావు బంజర్ వద్ద గుర్తు తెలియని వాహనం డికోట్టడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రమాద ఘటనను గమనించిన స్థానికులు హైవే అంబులెన్స్‌లో పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్య కోసం కుటుంబ సభ్యులు సత్తుపల్లి ప్రైవేటు వైద్యశాలకు తరలించారు.శ్వరరావు మామిడి తోటకు నీళ్లు పెట్టి తిరిగి ఇంటికి వస్తున్న క్రమంలో రంగరావు బంజర్ వద్ద గుర్తు తెలియని వాహనం డింకోట్టడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రమాద ఘటనను గమనించిన స్థానికులు హైవే అంబులెన్స్‌లో పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్య కోసం కుటుంబ సభ్యులు సత్తుపల్లి ప్రైవేటు వైద్యశాలకు తరలించారు.

నాడు మాట ఇచ్చాడు...

నేడు నెరవేర్చాడు....

వేపకుంట్ల గ్రామ ప్రజల దాహార్తిని తీర్చిన మంత్రి తుమ్మల

ఖమ్మం ఫిబ్రవరి27:(నినాదం న్యూస్): త్రాగడానికి నీరు అల్లాడుతున్న రఘునాథపాలెం మండలం వేపకుంట్ల గ్రామ ప్రజల ఇబ్బందులను గ్రామ కాంగ్రెస్ నాయకులు ,మండల యస్సీ సెల్ అధ్యక్షుడు అర్వికట్ల ప్రేమ్ కుమార్, బండి నాగేశ్వర రావు, ఆర్వికట్ల సుధీర్, చల్లగుండ్ల శ్రీనివాసరావు, ఉప్పెర్ల రామయ్య ఆధ్వర్యంలో గత పదిహేను రోజుల క్రితం రాష్ట్ర వ్యవసాయ, సహకార, చేనేత, మార్కెటింగ్ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావుని కలిసి త్రాగు నీటి ఎద్దడిపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది. దానికి సానుకూలంగా స్పందించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణమే సమస్యను తీర్చాలని ఆదేశించారు. మంత్రి తుమ్మల ఆదేశానుసారం నేడు వేపకుంట్ల గ్రామంలో 7.5 హార్స్ పవర్ బోర్ మోటార్, పైపు లను అమర్చడం జరిగింది దీనితో గ్రామ ప్రజలు అడిగిన వెంటనే మా దాహార్తిని తీర్చిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారికి,అధికారులకు రుణపడి ఉంటామని, హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.

33 డివిజన్లలో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

కార్పోరేషన్ అభివృద్ధికి 2024 25 అభివృద్ధి బడ్జెట్, సాధారణ సమావేశంలో మేయర్

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్): నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 33 డివిజన్లో పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులు ప్రజల సౌకర్యార్థం చేపట్టవలసిన నూతన అభివృద్ధి పనులను చేపట్టి సకాలంలో పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని మేయర్ కొలను నీలా గోపాల్ రెడ్డి అధికారులకు సూచించారు.నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం సమావేశం హాల్ లో మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అధ్యక్షతన,కమిషనర్ రామకృష్ణారావు ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి బడ్జెట్ సమావేశం 2024-25, సాధారణ సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 2024-25 సంవత్సర అంచనా బడ్జెట్, 2023-24 సంవత్సర సవరణ బడ్జెట్ ను సభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది.ఈ సమావేశంలో ముఖ్యంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 2024-2025 బడ్జెట్ అంచనా 111.50 కోట్లు,దీనిలో భాగంగా పురపాలక సంఘం ఆదాయం నుండి జీతాలు,పొరుగుసేవల ఉద్యోగుల జీతాలు,పారిశుద్ధ్య నిర్వహణ,విద్యుత్ బిల్లులు, ఋణ వాయిదాల చెల్లింపులు, 10 శాతం నిధులను(పురపాలక సంఘం సొంత ఆదాయ వనరులు,పట్టణ ప్రగతి నిధులు, 15వ (యునైటెడ్) ఆర్థిక సంఘం నిధుల నుండి) హరితహారం గ్రీన్ బడ్జెట్ పనులకు 10 కోట్ల,71లక్షల, 25 వేలు కేటాయించడం జరిగింది.1/3 వ వంతు బడ్జెట్ కొత్తగా విలీనమైన ప్రాంతాలలో క్లిష్టమైన మౌలిక సదుపాయాల అవసరాలు, అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలు, బలహీన వర్గాల, మైనార్టీలు, మురికివాడల్లో నివసించే ప్రాంతాలకు, 13 కోట్ల,29 లక్షల,58 వేలు కేటాయించడం జరిగింది. బడ్జెట్ కేటాంపులు 2024-25 శాతాల వారీగా వివర ములు జీతం ఖర్చులు 14శాతం,పారిశుధ్యం ఖర్చులు 9శాతం, సీసీ ఛార్జీలు 2శాతం,రుణం తిరిగి చెల్లింపులు 4శాతం,గ్రీన్ బడ్జెట్ 10శాతం,ఇతర నిర్వహణలకు 22శాతం,బడ్జెట్ 1/3వ వంతు బ్యాలెన్స్ 13శాతం,ప్రజా సౌకర్యాలు 5శాతం,వార్డుల వారీగా పనులు 21శాతం, మున్సిపల్ జనరల్ పండ్స్ నుండి పలు అంశాలను ప్రస్తావించడం జరిగింది. దీనిలో భాగంగా రోడ్లు, డ్రైనేజ్, యు జి డి,పార్క్ లు,మంజీర వాటర్ లైన్స్,సీసీ ప్యాచ్ వర్క్స్,డంప్ యార్డ్,అన్నపూర్ణ పథకం,వీధి దీపాలు,లేక్ డెవలప్మెంట్స్,పబ్లిక్ టాయిలెట్స్,కల్వర్టు, వంటి పలు అంశాలను తీసుకోవడం జరిగింది. అదే విధంగా ఇంజనీరింగ్, పరిపాలన,పట్టణ ప్రణాళిక,హార్టికల్చర్,పారిశుద్ధ్యం,ఆరోగ్య పారిశుద్ధ్యం,వంటి విభాగాలకు సంబంధించి ప్రతిపాదనలు,అదే విధంగా కార్పొరేషన్ 33 డివిజన్ల పరిధిలో ఆయా డివిజన్ల వారీగా చేపట్టిన అభివృద్ధి పనులు,చేపట్టబోయే పలు నిర్మాణాభివృద్ధి పనులకు నిధులు,కావాల్సిన మౌళిక సదుపాయాలు, పెండింగ్ దశలో ఉన్న పనులు,వాటి పూర్తి,స్వచ్ఛ నిజాంపేట్ దిశగా చర్యలు,గృహ సముదాయాలు,కాలనీలు,బస్తీల్లో నెలకొన్న పలు సమస్యలు,వాటి పరిష్కారానికి కృషి,అదే విధంగా వీధి కుక్కల బెడద,ట్రాఫిక్ ఇబ్బందులు, దోమల ఫాగింగ్ తగు చర్యలు వంటి పలు కీలక ప్రధాన అంశాలపై ప్రజాప్రతినిధుల సలహాలు, సూచనలతో చర్చా సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో కార్పొరేటర్లు,కో ఆప్షన్ సభ్యులు, ఇంజనీరింగ్, శానిటేషన్,టౌన్ ప్లానింగ్, వాటర్ వర్క్స్,రెవిన్యూ,హార్టికల్చర్, ఎలక్ట్రికల్,ఇతర ముఖ్య విభాగాల సంబంధిత అధికారులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

దళ సభ్యుడు అరెస్ట్

-జిలేటిన్ స్టిక్స్,5 డిటోనేటర్లు స్వాధీనం..
-వివరాలను వెల్లడించిన సీఐ టి.కరుణాకర్..

ఇల్లందు,ఫిబ్రవరి 27(నినాదం న్యూస్): సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ అజ్ఞాత దళ సభ్యుడైన నాయిని కొమురయ్య అలియాస్ కొండన్నను అరెస్టు చేసి అతని వద్ద నుండి 5 జిలేటెన్ స్టిక్స్,5 డిటోనేటర్లను స్వాధీనం చేసుకున్నట్లు ఇల్లందు సిఐ టి.కరుణాకర్ తెలిపారు.మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ లి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు.ఈనెల 16న ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలోని పూసపల్లి అటవీ ప్రాంతంలో సాయుధ దళాల కోసం తిరుగుతుండగా ఈనెల 26న సాయంత్రం రొంపేడు గుడి సెంటర్ వద్ద ఓ వ్యక్తి అనుమానస్పదంగా కనిపించడం జరిగిందన్నారు.అతనిని ప్రశ్నించగా తడబడుతూ సరైన సమాధానం చెప్పకపోవడం వల్ల అనుమానం వచ్చి అతని సంచిని పరిశీలించగా అందులో జిలేటిన్ స్టిక్స్,డిటోనేటర్లు ఉన్నట్లు గుర్తించామని తెలిపారు.సిపిఐ(యంఎల్)న్యూడెమోక్రసి అశోక్ దళంలో దళ సభ్యుడిగా పని చేస్తున్నట్లు తెలిపారన్నారు.ఈనెల 16న పోలీసులను చూసి పారిపోయే క్రమంలో తన 8 యంయం రైఫిల్ వదిలి వెళ్ళినట్లు తెలిపారని పేర్కొన్నారు.అతడి వెంట ఉన్న 5 జిలేటెన్ స్టిక్స్,5 డిటోనేటర్లను తీసుకోని ఇల్లందు పార్టీ కార్యాలయానికి వస్తుండగా రొంపేడు వద్ద బస్ కోసం చూస్తున్నట్లు తెలిపారన్నారు.నాయిని కొమురయ్య అలియాజ్ లింగయ్యను అదుపులోకి తీసుకొని రిమాండ్ నిమిత్తం ఇల్లందు కోర్టుకు పంపడం జరుగుతుందన్నారు.ఇల్లందు ఎస్ఐలు,సిబ్బంది పాల్గొన్నారు.

పాతూరు రహదారికి తాత్కాలిక మరమ్మతులు

నినాదం శీర్షిక కథనం ఎఫెక్ట్

ఆళ్లపల్లి ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్): ఏజెన్సీ గ్రామాల రహదారులకు మోక్షం ఎప్పుడో అనే శీర్షిక కథనం గత నెల జనవరి 24 నినాదంలో దినపత్రికలో ప్రచురితమైన వార్త కథనానికి పారిశుద్ధ్య కార్యక్రమాల వారోత్సవాల్లో భాగంగా గ్రామసభలో పాతూరు గ్రామస్తులు రహదారి సమస్యను విన్నవించగా గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి స్పెషల్ ఆఫీసర్ ఎంపీవో శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి నాగరాజు పంచాయతీ ఇంజనీరింగ్ అధికారి ఏఈ అఖిల్ సంప్రదించి వారి సూచనల మేరకు పాతూరు రహదారికి తూములపై గ్రావెల్ పోసి తాత్కాలిక మరమ్మతులు పనులు చేపట్టగా ఎంపీడీవో రామదేవి పనులను పరివేక్షించారు.

డంపింగ్ యార్డ్ లో బోరు మోటర్ మాయం

ఆళ్లపల్లి ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్) 3రోజుల వ్యవధిలో మర్కోడు గ్రామపంచాయతీ పరిధి లోని స్మశాన వాటికలో గత కొన్ని నెలల క్రితం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నీటి సౌకర్యం కొరకు ఏర్పాటుచేసిన బోరు మోటార్‌ను దొంగలు మాయం చేసిన ఘటన ఆళ్లపల్లి మండలంలో మంగళవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది ఈ అంశం మరవక ముందే గత రెండు రోజుల క్రితం డంపింగ్ యార్డ్‌లో ఉన్నటువంటి ఫైవ్ హెచ్పి మోటార్‌ని గుర్తుతెలియని వ్యక్తులు దొంగలు మాయం చేశారు పంచాయతీ కార్యదర్శి నాగరాజు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

జిల్లా కలెక్టర్ ప్రియాంక అలాకు సన్మానం..

ఇల్లందు, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్): జిల్లా కలెక్టర్ డా.ప్రియాంక అలాను మంగళవారం సింగరేణి గెస్ట్ హౌజ్ లో మహిళ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోచికొండ శ్రీదేవి,ఎమ్మెల్యే సతీమణి కోరం లక్ష్మి,మహబూబాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాధ లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పల్లె ప్రజల ఆరోగ్యం పట్టదా..?

- అక్షరం రాని కొందరి ఆర్ఎంపీలదే హవ్వ.!
- పుట్టగొడుగుల్లా ఆర్ఎంపీల హాస్పిటల్లు
- నిబంధనలకు విరుద్ధంగా మందుల నిల్వలు
- సూదితో తగ్గితే ఓకే.. లేదంటే తగ్గే వరకు రావాలని ఆదేశాలు

కారేపల్లి, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్): జిల్లాలోని అతిపెద్ద గిరిజన ప్రాంతం సింగరేణి. 41 పంచాయతీలతో కారేపల్లి మండల ప్రజల ధనాన్ని కొందరు ఆర్ఎంపీలు నిలువెత్తు దోచుకుంటున్నారు. సుమారు 60 వేల జనాభా కలిగిన ఈ మండలంలో ఒక్కో ఆర్ఎంపి వైద్యుడు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ అందిన కాడికి దండుకుంటున్నారు.

అక్షరం రాకున్నా ఆంగ్లం మందులు

పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ఆర్ఎంపి వైద్యశాలలు పనిచేస్తున్న డాక్టర్లకు అక్షరం రాకున్నా ఆంగ్లం (ఇంగ్లీష్) మందులను ఇస్తున్నారు. ఇచ్చినవాళ్లు చదువుకున్నవారా...? వైద్యానికి అసలు అర్హులా..? కాదా..? అన్న విషయం సామాన్య ప్రజలకు తెలియకపోవడంతో రోగం వచ్చినా, నొప్పి వచ్చిన టక్కున ఆర్ఎంపీల వద్దకు పరుగులు తీస్తున్నారు జనం.

అర్హత లేకున్నా అన్ని వారై...

నిబంధనల ప్రకారం ఆర్ఎంపీ వైద్యులు అంటే ప్రథమ చికిత్స మాత్రమే చేసి అర్హతలు ఉన్న డాక్టర్ల వద్దకు పంపించాలి. కానీ మండలంలో వైద్యులు మాత్రం పీజీ పూర్తి చేసిన వైద్యుడి పాత్ర పోషిస్తూ వైద్యం నుండి మొదలు ఆపరేషన్ల వరకు చేస్తున్నారు, అంటే పరిస్థితి ఎక్కడికి వెళుతుందో అర్థం చేసుకోవచ్చు. తాము ఇచ్చినవే మందులు.. చేసిందే వైద్యం అంటూ వ్యవహరిస్తున్నారు.

ఆర్ఎంపీల పడక గదుల వైద్యశాలలు

జిల్లా వైద్య అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుండటంతో ఇదే అదునుగా భావిస్తున్న కొంతమంది ఆర్ఎంపీ వైద్యులు పెద్ద ఆసుపత్రిల పాత్రలు పోషిస్తున్నారు. సూదులు, చికిత్సలు చేయడానికి అనర్హులుగా ఉన్న ఆర్ఎంపీలు ఏకంగా 5 నుండి 10 పడకలను ఏర్పాటు చేసి వారి వైద్యం చేస్తూ రూ. వేల రూపాయలు దోచుకుంటున్నారు. ఇంతటితో ఆగకుండా పట్టణాలకు వెళ్తే రోగం నయమవుతుందని, ఫలానా వైద్యశాలకు వెళ్తే తొందరగా రికవరీ అవుతారని ఇక్కడ దోచుకున్నది సరిపోనట్టు పట్టణాలకు సిఫార్సు చేస్తూ అక్కడ నుండి కమిషన్లు కూడా పొందుతున్నట్లు బహిరంగంగా తెలిసిన రహస్యం.

మాకు నచ్చిన మందులు

స్టెరాయిడ్, కొన్ని ప్రైవేటు కంపెనీల మందులు ఆర్ఎంపీలు మెడికల్ షాపులను అనుసంధానంగా చేసుకొని అమ్మకాలు చేపడుతున్నారు. అసలు నిబంధనల ప్రకారం ఏ మందులు అమ్మకాలు సాగించాలి. ఏ మందులు సాగించకూడదు అనే నిబంధనలపై ప్రభుత్వ అధికార యంత్రాంగం నిగా వేస్తేనే దొంగలు ఎవరు..! దొరలు ఎవరు అనేది తెలుస్తుంది.

సర్టిఫికెట్లు ఒకరివి నడిపించేది మరొకరు

అసలు వైద్యం చేయడానికి అనర్హులుగా ఉన్న కొంతమంది ఆర్ఎంపీలు ఏకంగా మందుల షాపులను కూడా ఏర్పాటు చేసుకుంటున్నారు. నిబంధనల ప్రకారం బి ఫార్మసీ చేసిన యువతి, యువకులు ఎవరైనా వారి సర్టిఫికెట్ తో వారు మాత్రమే మెడికల్ షాపులు పెట్టుకోవడానికి అర్హులు. కానీ ఆర్ఎంపీలు బీఫార్మసీ చేసిన వారి నుండి సర్టిఫికెట్ నెలకు ఇంత ఇస్తాం అనే రూపంలో వారి సర్టిఫికెట్ ఏర్పాటు చేసుకొని మెడికల్ షాపులు నడిపిస్తున్నారు. ఆర్ఎంపీలకే అర్హత లేకుండా, మందులు ఇచ్చే వాళ్ళు కూడా అప్పర్ ప్రైమరీ ఎడ్యుకేషన్ కూడా పూర్తి చేసినవాళ్లు కాదు అంటే అతిశయోక్తి కాదు.

అర్హతలు గాలికి వదిలేసి

అర్హతలు, నియమ నిబంధనలు కొంతమంది ఆర్ఎంపీలు గాలికి వదిలేసి తాము చేసిందే వైద్యం అంటూ వారి పనులు సాగిస్తున్నారు. ఇదంతా తెలియని అమాయకపు ప్రజలు ఆర్ఎంపీల వలలో పడి జేబులు కాళీ చేసుకోవడంతోపాటు అప్పులు కొని తెచ్చుకుంటున్నారు.

జిల్లా యంత్రాంగం తనిఖీలు చేస్తేనే

ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ మండలం వ్యాప్తంగా ఆర్ఎంపీలు, మెడికల్ షాపులలో ముకుమ్మడి తనిఖీలు చేస్తే నిబంధనలకు విరుద్ధంగా వాళ్లు చేసే పనులు కళ్ళకు కట్టినట్టు కనిపిస్తాయి. పడక గదుల వైద్యశాలలు, విక్రయాలు చేపట్టకుండా ఉండాల్సిన రూ.వేల విలువ చేసే మందులు , సిరంజీలు కోకొన్నలుగా బయటకు వస్తాయి. ఇప్పటికైనా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ గిరిజన ప్రాంత ప్రజలు నష్టపోతున్న తీరును వివరించి వారి ఆరోగ్య పరిస్థితులు కాపాడాల్సిన అవసరం ఉంది.

చంద్రశేఖర్ ఆజాద్ జీవితం యువతకు స్ఫూర్తిదాయకం

కోదాడ టౌన్, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్)
బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి వెన్నులో వణుకుపుట్టించి, దేశ ప్రజా విముక్తి కోసం వీరోచితంగా పోరాడిన విప్లవ వీర కిషోరం చంద్రశేఖర్ ఆజాద్ పోరాట వారసత్వం, ఆయన నడిచిన మార్గమే నేటి యువతకు, దేశ ప్రజలకు, రైతులకు ఆదర్శం అని చంద్రశేఖర్ ఆజాద్ మార్గంలో పయనించినపుడే అన్ని రకాల దోపిడీ, పీడనల నుండి సామాజిక అసమానతల నుండి విముక్తి కలుగుతుందని ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్) జిల్లా ప్రధాన కార్యదర్శి ధరావత్ రవి, పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్ యువకులకు, విద్యార్థులకు పిలుపునిచ్చారు. కోదాడ పట్టణంలోని మంగళవారం చంద్రశేఖర్ ఆజాద్ 93వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రశేఖర్ ఆజాద్ బ్రిటీష్ వాడి దోపిడీ, దౌర్జన్యాలు, దేశ సంపదను దోచుకుపోవడం, ప్రజల పౌర ప్రజాస్వామిక హక్కులను, స్వేచ్ఛను కాలరాసే దుర్మార్గపు విధానాలకు వ్యతిరేకంగా కామ్రేడ్ భగత్ సింగ్, రాజగురువు, సుఖ్ దేవ్ లతో పాటు చంద్రశేఖర్ ఆజాద్ బ్రిటీష్ పరాయి పాలన అంతం కోసం, ప్రజల విముక్తి కోసం పోరాడిన తీరు అద్భుతం అని అన్నారు. నేటి యువత చంద్రశేఖర్ ఆజాద్ అడుగుజాడల్లో నడుస్తూ నేడు దశాబ్ద కాలంగా కేంద్రంలో అధికారంలో ఉన్న హిందూత్వ, మనువాద ఫాసిస్టు, ప్రజా, రైతు, కార్మిక, యువత వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న ఆర్ ఎస్ ఎస్, బీ జే పీ మతోన్మాద మోడీ ప్రభుత్వాన్ని కూలదయాలని పిలుపునిచ్చారు. బడా కార్పోరేట్ సంస్థలకు అనుకూలమైన, మల్టీ నేషన్ కంపెనీలకు ఊడిగం చేస్తున్న విధానాలకు వ్యతిరేకంగా పోరాట పటిమను పుణికి పుచ్చుకుని దేశ విముక్తి కోసం పోరాడాలని, దేశ రైతాంగానికి గతంలో మోడీ ఇచ్చిన అనేక హామీలలో ముఖ్యమైనది కనీస మద్దతు ధరలకు చట్టం చేయాలని డిమాండ్ చేస్తూ ప్రజాస్వామ్య బద్ధంగా పోరాడుతున్న రైతుల పట్ల అమానుషంగా, అప్రజాస్వామ్యంగా వ్యవహరిస్తూ, రైతులపై రకరకాల నిర్బంధపు చర్యలకు పాల్పడుతూ, రైతులను హత్యలు చేస్తున్న మోడీ ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ యువత ఉద్యమించాలని, రైతులకు, ప్రజలకు అండగా ఉండాలని, రైతులు సాగిస్తున్న న్యాయమైన పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యుపివైఎల్ నాయకులు పుల్లూరి సింహాద్రి చందర్రావు నాగరాజు భరత్ వేణు ఉదయ్ రహీం కిరణ్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సౌకర్యం కోసం ప్రత్యేక బస్సులు

- డిపో మేనేజర్, రాజీవ్ ప్రేమ్ కుమార్

చింతపల్లి, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్)
నేటి నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు రాసే విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సులను నడిపించనున్నట్లు దేవరకొండ డిపో మేనేజర్ రాజీవ్ ప్రేమ్ కుమార్ తెలిపారు. డిపో కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇంటర్మీడియట్ పరీక్షలు రాసే విద్యార్థుల కోసం ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమయానుకూలంగా బస్సులను నడిపించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. డిపో పరిధిలోని అన్ని బస్టాండు లలో హెల్ప్ లైన్ కోసం కంట్రోలర్ లను అందుబాటులో ఉంచినట్లు ఆయన తెలిపారు. పరీక్ష రాసేందుకు వెళ్లే విద్యార్థులు తమ హాల్ టికెట్ తో పాటు బస్సు పాసును కండక్టర్ కు చూపించాల్సి ఉంటుందని, బాలికలు ఆధార్ కార్డులు చూపించాల్సి ఉంటుందని ఆయన అన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

పరీక్షల దృష్ట్యా విద్యార్థులకు అవసరమైన రవాణా ఏర్పాట్లు...

కోదాడ, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్)
ఇంటర్ ఇంటర్మీడియట్ పరీక్షల నేపథ్యంలో కోదాడ డిపో పరిధిలో విద్యార్థులకు అవసరమైన రవాణా ఏర్పాట్లు చేయడం జరిగిందని కోదాడ డిపో మేనేజర్ డి. శ్రీ హర్ష గారు ప్రకటనలో తెలిపారు. బాలికలు ఆధార్ కార్డు చూపించి పరీక్ష కేంద్రం వరకుఉచితంగా ప్రయాణం చేయవచ్చు. సబ్సిడీ పాస్ కలిగిన బాలురు ఉచితంగా పరీక్ష కేంద్రం వరకు ప్రయాణించవచ్చు. ఎటువంటి సబ్సిడీ విద్యార్థులు సాధారణ చార్జి చెల్లించి ప్రయాణించవచ్చు. ఇట్టి సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకొని సురక్షితంగా పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని తెలిపారు. వివరాలకు కోదాడ హెల్ప్ డెస్క్ 9959226302, స్టేషన్ మేనేజర్:7382833558 కు సంప్రదించగలరు.

అయ్యగారిపల్లిలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

- ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధుల నుండి 15 లక్షలు మంజూరు
- ఇనుగుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కూరెల్లి సతీష్

కేసముద్రం, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్)
ఇనుగుర్తి మండలం అయ్యగారి పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ఎంజిఎంఆర్ఈజిఎస్ నిధుల నుండి మంజూరు అయిన 15 లక్షల విలువ చేసే సీసీ రోడ్లను మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ ఆదేశాల మేరకు సీసీ రోడ్లను కాంగ్రెస్ పార్టీ ఇనుగుర్తి మండల అధ్యక్షులు కూరెల్లి సతీష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్, అయ్యగారి పల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు మామిడి జనార్ధన్, ఏఈ.మానస రెడ్డి, అయ్యగారి పల్లి ఎంపిటిసి మాలోత్ మంజుల-మంగ్య నాయక్, అయ్యగారి పల్లి మాజీ సర్పంచ్ మామిడి శోభన్, మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మలిశెట్టి శ్యాం, మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు బానోత్ సూర్య నాయక్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టు రాజు, అయ్యగారి పల్లి మాజీ ఉపసర్పంచ్ మద్దికుంట్ల వెంకన్న,మాజీ వార్డ్ మెంబర్లు మార్క శ్యాంసుందర్, బొల్లు కృష్ణ, యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టం చరణ్ రెడ్డి, మండల కాంగ్రెస్ యూత్ ప్రధాన కార్యదర్శి చీకటి స్టాలిన్, గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మామిడి భద్రయ్య, గ్రామ యూత్ అధ్యక్షులు మార్క నరేష్, సీనియర్ నాయకులు తోట బుచ్చయ్య,మద్దికుంట్ల యాకన్న, మేకల యాకన్న, కొంతం శ్రీనివాస్, మార్క సూరయ్య, చీకటి కట్టయ్య, చీకటి అశోక్, మార్క సారయ్య, చీకటి మల్లయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి ఇంటర్ పరీక్షలు

- పరీక్షలకు సర్వం సిద్ధం
- జిల్లాలో పరీక్షలకు హాజరుకానున్న 35,346 మంది విద్యార్థులు
- నిమిషం ఆలస్యమైన అనుమతి లేదు
- పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్)
నేటి నుంచి జరిగే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణ కోసం సర్వం సిద్ధం అయ్యాయి. ఫిబ్రవరి 28 నుండి ప్రారంభమయ్యే పరీక్షలు మార్చి 19వ వరకు కొనసాగతాయి. పరీక్షకు జిల్లాలో 57 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. జిల్లాలో మొత్తం 35,346 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు. వీరిలో మొదటి సంవత్సరం జనరల్ విద్యార్థులు 14,965 మంది, 2,399 మంది ఒకేషనల్ విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. రెండవ సంవత్సరం రెగ్యులర్ జనరల్ విద్యార్థులు13,986 మంది, ప్రైవేట్ 1,804 మంది విద్యార్థులు, రెండవ సంవత్సరం ఒకేషనల్ రెగ్యులర్ 1,999 మంది విద్యార్థులు, ప్రైవేట్ 193 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారని జిల్లా ఇంటర్ విద్య అధికారి తెలిపారు. మొదటి సంవత్సరం మొత్తం విద్యార్థులు 17,364 కాగా రెండవ సంవత్సరం విద్యార్థులు 17,982 మంది ఉన్నారని తెలిపారు. పరీక్షల కోసం 16 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, 2 ఎయిడెడ్ జూనియర్ కళాశాలలు, 2 సాంఘిక సంక్షేమ జూనియర్ కళాశాలలు, 6 మోడల్ జూనియర్ కళాశాలలు, 2 మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలు, ఒక బీసీ సంక్షమ జూనియర్ కళాశాల, 26 ప్రైవేట్ జూనియర్ కళాశాలలు, ఒక ప్రభుత్వ ఉన్నత పాటశాల, ఒక ప్రైవేట్ పాఠశాల పరీక్షల నిర్వహణ కోసం ఉపయోగించనున్నారు. నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రం లోకి విద్యార్థులకు అనుమతించరని అధికారులు తెలిపారు. ఉదయం 8.30 గంటల వరకు విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని, పరీక్ష కేంద్రంలోకి సెల్ ఫోన్ లను, ఇతర ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ ను అనుమతించబోమని స్పష్టం చేశారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు సమయానికి చేరుకునే విధంగా జిల్లా కలెక్టర్ ఆదేశం మేరకు టి.ఎస్. ఆర్టీసి బస్సులు నడపడానికి ఆర్టీసి అధికారులు చర్యలు తీసుకున్నారు.
ప్రతి పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ విధించారు. అలాగే ప్రతి పరీక్ష కేంద్రం లో ఒక ఏ. ఎన్. ఏం. తో పాటు అవసరమైన మందులు అందుబాటులో ఉంచుతున్నామన్నారు. ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కు పాల్పడకుండా మూడు సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు, మూడు ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు పరీక్షల నిర్వహణ పర్యవేక్షిస్తారని తెలిపారు. పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేశామని విద్యార్థులు ఎలాంటి పుకార్లు నమ్మవద్దని జిల్లా ఇంటర్ అధికారి సూచించారు. పరీక్ష రాసే సమయంలో విద్యార్థిని, విద్యార్థులు ఎలాంటి ఒత్తిళ్లకు లోను కారాదని అన్నారు. బాగా చదివి ప్రతి ప్రశ్నకు సమాధానం రాయాలని సూచించారు. హాల్ టికెట్ ల పంపిణీ విషయంలో ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులకు హాల్ టికెట్ ఇవ్వకపోయినా ఆన్లైన్ ద్వారా కూడా డౌన్లోడ్ చేసుకుని పరీక్షలకు హాజరు కావచ్చని తెలిపారు. ఈ హాల్ టికెట్ పైన ప్రిన్సిపాల్ సంతకం అవసరం లేదని అన్నారు. టి.ఎస్. బీ . ఐ.ఈ ఆన్లైన్‌లో విద్యార్థులు హాల్ టికెట్ లు పొందవచ్చన్నారు.

విజయసాయి జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలి

- జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రఘురాజ్‌కు వినతి

నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్)
కళాశాల వార్షికోత్సవం సందర్భంగా కర్సాపాండెట్ సుబ్బారావు చేసిన డ్యాన్సులు విద్యార్థులకు తప్పుడు దారి పట్టించేలా ఉన్నాయని, ఇలాంటి పాటలను ఎంకరేజ్ చేస్తూన్న విజయ సాయి, షిర్డీ సాయి జూనియర్ కళాశాల గుర్తింపు రద్దు చేయాలని టివియువి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమావత్ లాల్ సింగ్ జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రఘురాజ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమావత్ లాల్ సింగ్, టి ఎస్ ఎఫ్ జిల్లా ఇంచార్జ్ మహేష్ రెడ్డి లు మాట్లాడుతూ విజయ సాయి, షిర్డీ సాయి జూనియర్ కళాశాల వార్షికోత్సవ దినోత్సవం రోజున విద్యార్థిని విద్యార్థులకు ఉద్దేశించి మంచి మార్గంలో వెళ్ళాలని, ఉన్నత విద్య గూర్చి సందేశం ఇవ్వాల్సిన కరస్పాండెంట్ సుబ్బారావు విద్యార్థుల ముందు పిచ్చి పాటలకు డాన్స్ చేస్తూ విద్యార్థులను తప్పుదోవ పట్టించిన కారణంగా విజయసాయి , షిరిడి సాయి జూనియర్ కళాశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో విద్యార్థి సంఘాలుగా ఆ కళాశాల ముందట ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.

బీజేపీ విజయసంకల్ప యాత్రను విజయవంతం చేయాలి

- డాక్టర్ కాళీ ప్రసాద్

పరకాల, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్)
బిజెపి సంకల్ప యాత్రను విజయవంతం చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరారు. మంగళవారం పరకాల పట్టణంలో బిజెపి పట్టణ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు మార్త బిక్షపతి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బిజెపి కాంటెస్ట్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పగడాల కాళీ ప్రసాదరావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయ్ చందర్ రెడ్డి, డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రపంచంలో భారతదేశం ఒక అగ్ర భాగాన నిలబడాలంటే దేశ ప్రధాని నరేంద్ర మోడీతోనే సాధ్యమని అన్నారు. విజయ సంకల్ప యాత్ర భద్రాది కొత్తగూడెం రామాలయం నుండి వరంగల్ భద్రకాళి టెంపుల్ వరకు జరుగుతుందని దానిని ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. పరకాల పట్టణంలో ఈనెల 29 సాయంత్రం కార్నర్ సమావేశం ఉంటుందని ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి పాల్గొన నున్నారు. ఈ సంకల్ప యాత్ర ముఖ్య ఉద్దేశం దేశంలో బిజెపి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించే ఉద్దేశంతో జరుగుతుందని దీనిలో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి ఏ పార్టీతో పొత్తు పెట్టుకోవట్లేదని తెలంగాణ రాష్ట్రంలో 17 పార్లమెంట్ సభ్యులను గెలుపొందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశంలో రామరాజ్య స్థాపనకు మోడీ తోనే సాధ్యమైతుందని అన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ కపట నాటకాలు ప్రజలకు తెలుసు అని అన్నారు. తెలంగాణ ప్రజలను మభ్యపెట్టి గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలందరూ ఈసడించుకుంటున్నారని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రానికి ఎన్ని అప్పులు చేసిందో ప్రజలందరికి తెలుసు అని గుర్తు చేశారు. దేశ రక్షణకు బిజెపితోనే సాధ్యమైతుందని ప్రతి ఒక్క పౌరుడు బిజెపి పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుజ్జ సత్యనారాయణ రావు,దేవునూరి మెగనాద్,మంద ఐలయ్య,అసెంబ్లీ కన్వీనర్ ములుక ప్రసాద్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్పీ జయంత్ లాల్,కార్యదర్శి ఏర్రం రామన్న, ప్రధాన కార్యదర్శులు గాజుల నిరంజన్,కుక్కల విజయ్,కౌన్సిలర్ కొలనుపాక బద్రయ్య, బేజ్జంకి పూర్ణచారి,రూరల్ అధ్యక్షులు పుట్ట రవీందర్, ఆకుల రాంబాబు దండు సురేష్,పాలకుర్తి తిరుపతి,దామ సతీష్ మార్త రాజబద్రయ్యా, సిరంగి సతీష్ మారెడుగొండ బాస్కరా చారి,బండి రవి, కాసగాని మంతెన సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

అభయాంజనేయ స్వామి దేవాలయంలో అన్నదానం

కోదాడ టౌన్, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్)
కోదాడ పట్టణంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో కొలువై ఉన్న అభయాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నెలవారి దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదానాన్ని దాతలు, ఆలయ కమిటీ సభ్యులు కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకురి అంజయ్య,ఆలయ సెక్రటరీ కోట తిరుపతయ్య, అన్నదాన నిర్వాహకులు దేవరశెట్టి హనుమంతరావు ఆలయ కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, సత్యం, బ్యాటరీ చారి, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలి

పరకాల, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్)
నడికూడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థినీ,విద్యార్థులకు రాగి జావ త్రాగడానికి స్టీల్ గ్లాసులు పంపిణీ చేశారు. అమెరికాలో డాటా సైంటిస్ట్ గా పని చేస్తున్న తాదూరి మిథున్ జన్మదినం సందర్భంగా ఆయన సతీమణి భావన వచ్చి పాఠశాలలో చదువుతున్న 84 మంది విద్యార్థులకు రాగి జావా త్రాగడానికి స్టీల్ గ్లాసులు అందజేశారు. అనంతరం భావన మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు శ్రద్ధగా, విని బాగా కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్, ఉపాధ్యాయులు పోలంపల్లి విజేందర్, నిగ్గుల శ్రీదేవి మిథున్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి దంపతులకు ఉపాధ్యాయుల, విద్యార్థుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యా వాలంటీర్ జ్యోతి, ఐఆర్పి రమేష్, అంగన్వాడి టీచర్ సంధ్య, భీముడు లక్ష్మి మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎక్సలెన్సీ అవార్డు 2024 అందుకున్న సీనియర్ జర్నలిస్టు మల్యాల బాలస్వామి

వనపర్తి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్)
ఎక్సలెన్సీ అవార్డు 2024 కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగాతెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, వికాస్ ఫార్మసీ కళాశాల చైర్మన్ రాందాస్ ల చేతులమీదుగా “అతిథి జాతీయ తెలుగు మాసపత్రిక ఎక్సలెన్సీ అవార్డు- 2024” సీనియర్ జర్నలిస్టుగా మల్యాల బాలస్వామి అందుకోవడం జరిగింది. అతిథి రాజకీయ, సామాజిక, సాంస్కృతిక, విద్యా మాసపత్రిక ఎడిటర్ ఎం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు ఉన్నత అధికారులు, ప్రొఫెసర్లు, వివిధ విద్యాసంస్థల ప్రముఖులు, జర్నలిస్టులకు ఈ అవార్డులను హైదరాబాదులోని రవీంద్ర భారతి మెయిన్ ఆడిటోరియంలో అందించినట్లు అవార్డు గ్రహీత మల్యాల బాలస్వామి తెలిపారు.

జిల్లా వాసి మీడియా అకాడమీ చైర్మన్‌గా ఎంపిక కావడం హర్షనీయం...

- కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన కోదాడ ఐజేయూ సభ్యులు...



కోదాడ, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్)
తెలంగాణ మీడియా అకాడమీ నూతన చైర్మన్ గా సూర్యాపేట జిల్లా కు చెందిన కె శ్రీనివాస రెడ్డి ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కోదాడ ఐజేయూ యూనియన్ సభ్యులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా ఐజేయూ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గింజల అప్పిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణా ప్రభుత్వం సీనియర్ జర్నలిస్ట్ అయిన కే. శ్రీనివాసరెడ్డి ని మీడియా అకాడమీ చైర్మన్ గా ఎంపిక చెయ్యడం శుభపరిణామమన్నారు . జర్నలిస్టుల సమస్యలు పూర్తిగా తెలిసిన వ్యక్తి కాబట్టి ముమ్ముందు జర్నలిస్టుల సమస్యలు ఒకదాని తర్వాత ఒకటి పరిష్కరించే దిశగా ప్రయత్నాలు ఉంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో జిల్లా దాడుల కమిటీ చైర్మన్ బాదే రాము , జిల్లా ప్రెస్ క్లబ్ కార్యదర్శి హరినాధ్ , దశరథ రెడ్డి లంకెల , సలిగంటి మురళి , మల్లికార్జున్ , పల్లపు శ్రీనివాస్ , వెంకటేశ్వర్లు , వాసు , దామోదర్ , శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

టీయూడబ్ల్యూజే ఐజేయు డైరీని ఆవిష్కరించిన కలెక్టర్ భవేష్ మిశ్రా

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్) జయశంకర్ భూపాలపల్లి జిల్లా టీయూడబ్ల్యూజే ఐజేయు నూతన సంవత్సర డైరీ ని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, అడిషనల్ కలెక్టర్ కే.వెంకటేశ్వర్లు,డి.పి.ఆర్.ఓ శ్రీనివాసరావులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో టి యు డబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు క్యాతం సతీష్ కుమార్, సామంతుల శ్యామ్, కోశాధికారి చింతల కుమార్ యాదవ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సామల శ్రీనివాస్, టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా

చౌటుప్పల్, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్) బిఆర్ఎస్ పార్టీ మండల ప్రచార కార్యదర్శి బోడిగే ఆనంద్ గౌడ్ ఆ పార్టీకి మంగళవారం రాజీనామా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 11 సంవత్సరాలుగా బిఆర్ఎస్ పార్టీలో పని చేస్తూ పార్టీ ఆదేశాల మేరకు తూచ చెప్పకుండా పార్టీ కోసం పార్టీ బలోపేతం కోసం పనిచేశానన్నారు. ఎంతో క్రమశిక్షణగాపార్టీలో పని చేసిన కావున నా యొక్క వ్యక్తిగత నిర్ణయం మేరకు రాజీనామా చేస్తున్నాను అని తెలిపారు.

సూక్ష్మ పరిశీలకుల పాత్ర కీలకం

GENERAL ELECTIONS
TO
HoP (Lok Sabha) - 2024
SURYAPET DISTRICT

సూర్యాపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్) జిల్లాలో రానున్న లోక్ సభ ఎన్నికల నిర్వహణలో సూక్ష్మ పరిశీలకుల పాత్ర కీలకమని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ వెంకట్రావు అన్నారు. మంగళవారం కలెక్టర్ సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలింగ్ రోజున పోలింగ్ బూతులలో ఎన్నికల ప్రక్రియ విధానాన్ని జాగ్రత్తగా పరిశీలించి విధులను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. విధులు నిర్వహించే సమయంలో గుర్తింపు కార్డులు కలిగి ఉండాలని అన్నారు. ఓటర్ గుర్తింపు కార్డు ఇతర సమానమైన గుర్తింపు కార్డులను తనిఖీ చేయాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ట్రైనింగ్ నోడల్ ఆఫీసర్ శ్రీధర్ రెడ్డి ఎల్డీఎం బాపూజీ, ఎన్నికల పర్యవేక్షకులు శ్రీనివాసరాజు, రమేష్ ,వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ ఇతరులు పాల్గొన్నారు.

అవాంతరాలు లేని విద్యుత్ సరఫరా కొనసాగించాలి

- విద్యుత్ డివిజనల్ ఇంజనీర్ విజయ్

కేసముద్రం, ఫిబ్రవరి 27, (నినాదం న్యూస్) విద్యుత్ సరఫరాలో ఎలాంటి అవాంతరాలు లేకుండా సరఫరాను అందించేందుకు సిబ్బంది కృషి చేయాలని ట్రాన్స్కో మానుకోట డివిజనల్ ఇంజనీర్ విజయ్ ఆదేశించారు. కేసముద్రం మండల కేంద్రంలో మంగళవారము విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలోని కేసముద్రం, ఇనుగుర్తి మండలాల విద్యుత్ సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పలు సూచనలు, ఆదేశాలు జారీ చేసారు. విద్యుత్ వినియోగదారులందరికీ నాణ్యమైన విద్యుత్ నిరంతరాయంగా అందించేలా సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. లైన్ల మరమ్మతులు, ట్రాన్స్ ఫార్మర్ల మరమ్మతులు జరిపే ముందు ఆయా వినియోగదారులకు, పై అధికారులకు విధిగా ముందస్తు సమాచారం ఇవ్వాలని, ఆ తర్వాతనే సదరు పనులు కొనసాగించాలని సూచించారు. త్వరలో జరగనున్న ఎస్ఎస్సీ, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల సమయంలో సిబ్బంది అందు బాటులో ఉండాలని, సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న గృహజ్యోతి పథకం ద్వారా అర్హులైన వినియోగదారులందరికీ లబ్ది చేకూరేలా చూడాలన్నారు. వినియోగదారులు కూడా విద్యుత్ సంస్థకు సహకరించాలని, ప్రతి వినియోగదారుడు మీటర్ ద్వారానే విద్యుత్ను వినియోగించుకోవాలని కోరారు. విద్యుత్ చౌర్యానికి పాల్పడవద్దన్నారు. సిబ్బంది కూడా విద్యుత్ చౌర్యాన్ని అరికట్టే చర్యలు తీసుకోవాలన్నారు. స్థానిక విద్యుత్ అధికారులు, సిబ్బంది విధుల పట్ల ఏమాత్రం నిర్లక్ష్యం ప్రదర్శించినా సహించేది లేదన్నారు. వినియోగదారుల పట్ల దురుసుగా వ్యవహరించవద్దని, సౌమ్యంగా మాట్లాడి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఏ డి ఇ శ్రీనివాసులు, ఏ ఇ రాజు, ఏ ఇ శశిధర్, ఏ ఏ వో రమేష్, సబ్ ఇంజనీర్ కరుణాకర్ , విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలు చేయాలి

- ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు
- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

GENERAL ELECTIONS
to
HoP - 2024
WANAPAR TRICT

వనపర్తి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్) ఫిబ్రవరి, 26న ఎన్నికల కమిషన్ ద్వారా మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఉప ఎన్నికల నిర్వహణకు ప్రకటన జారీ చేయడంతో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి(మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్)తక్షణం అమల్లోకి వచ్చిందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు. వనపర్తి జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేసేందుకు మంగళవారం ఉదయం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా ఎస్పీ, జిల్లా పోలీస్ అధికారులుజిల్లాఅధికారులు, మండల స్థాయి అధికారులతో కలెక్టర్ వెబెక్స్ సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఉప ఎన్నికలకు నియమావళి(మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్)ని పకడ్బందీగా అమలు చేయాలని 24/48/72 గంటల్లో తీసుకోవాల్సిన చర్యలు పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఒక అధికారి ఎలాంటి పక్షపాతం లేకుండా, పారదర్శకంగా ఎన్నికల విధులు నిర్వహించాలని సూచించారు. ఎన్నికల కోడ్ ను సమర్థంగా అమలు చేయడం అధికారుల బాధ్యత అని, ఎన్నికల కమిషన్ విడుదల చేసిన మార్గదర్శకాలను చదవి వాటిని తూ .చ.తప్పకుండా అమలు చేయాలన్నారు. కోడ్ అమల్లోకి వచ్చిన తొలి 24 గంటల్లో ప్రతి ప్రభుత్వ కార్యాలయం లోపల, బయట ఎలాంటి రాజకీయ సంబంధిత పోస్టర్లు, చిత్రాలు, ఫ్లెక్సీలు, హోర్డింగులు, క్యాలెండర్లు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ విషయంలో నోడల్ అధికారిగా ఆర్డీవో బాధ్యత వహించాలని చెప్పారు. కోడ్ అమల్లో ఉన్నప్పుడు స్థానిక సంస్థలకు సంబంధించి ఏవైనా సమావేశాలు నిర్వహించాలనుకుంటే తప్పనిసరిగా జిల్లా ఎన్నికల అధికారి నుంచి రాతపూర్వకంగా అనుమతి తీసుకోవాలని చెప్పారు. ప్రజాప్రతినిధులు ప్రభుత్వ వాహనాలను వ్యక్తిగత, రాజకీయ సంబంధిత పనులకు వినియోగించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అధికారులు రాజకీయ నాయకులను కలవడం కానీ, రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొనడం కానీ చేయవద్దు అన్నారు. ఎన్నికల క్యాంపెయిన్, రాజకీయ సమావేశాలను ఎస్.ఎస్. టి, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల ద్వారా వీడియో తీయించాలని సూచించారు. ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు అందరూ బాధ్యతతో పనిచేయాలని ఆదేశించారు. ఎన్నికల కోడ్ ను ఎవరైనా ఉల్లంఘిస్తే ఆర్.పి.యాక్ట్ 129 ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏవైనా సమస్యలు ఉంటే జిల్లా ఎన్నికల అధికారి దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. ఇటీవల నిర్వహించిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ఏవిధమైన ఎన్నికల కోడ్ ను అమలు చేయడం జరిగిందో అదే మాదిరి ఎన్నికల నియమావళిని ఎమ్మెల్సీ ఎన్నికలకు అమలు చేయాలని ఆదేశించారు. ఈ వెబ్ ఎక్స్ సమావేశంలో జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి , పోలీస్ అధికారులు, అన్ని శాఖల జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మజ్లీస్ పార్టీ నాయకులతో ప్రాణభయం

- దారుసాలంలో ఫిర్యాదు చేసినందుకే హత్యాయత్నం
- బాధితుడు మహమ్మద్ ఫారూక్





నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్) తన మడిగెలను అద్దెకు ఇవ్వగా ఓ వ్యక్తి దానికి సంబంధించిన అద్దెను చెల్లించకుండా కబ్జా చేశాడని ఈ విషయంలో ఎంఐఎం నాయకులు, రౌడీషీటర్లు జోక్యం చేసుకోవడంతో తాను దారుసాలంలో ఎంఐఎం అధినేతలకు ఫిర్యాదు చేయడంతో తనపై హత్యాయత్నం జరిగిందని, తనకు ప్రాణభయం ఉందని బాధితుడు మహ్మద్ ఫారూక్ అన్నారు. ఇటీవల కొందరు రౌడిల దాడిలో తీవ్రంగా గాయపడిన ఫారూక్ మంగళవారం తన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ నిజామాబాద్ మహ్మద్ పూర కాలనీకి చెందిన ఫారూక్ కు హైమద్ పూర కాలనీలో నాలుగు మడిగెలు ఉన్నాయి. అందులో రెండింటిని అబ్దుల్ రహీం అనే వ్యక్తికి అద్దెకు ఇచ్చాడు. పది సంవత్సరాల తర్వాత అద్దెలు చెల్లించడం లేదని దుకాణం ఖాళీ చేయాలని కోరడంతో అతను కోర్టును ఆశ్రయించాడని తెలిపారు. 2013లో కోర్టు స్టే విధించగా దానిని 2017లో రద్దు చేసినట్లు తెలిపారు. దానితో రహీం మజ్లీస్ పార్టీ నాయకులను సంప్రదించాడని తెలిపారు. మడిగెలను ఖాళీ చేయమంటే, దాడులు చేస్తామని చంపుతామని బెదిరించారు. రౌడీషీటర్ అవేజ్ దాదా, కార్పొరేటర్ తో కలిసి నాతో మాట్లాడారు. మూడు సంవత్సరాలలో మడిగెలు ఖాళీ చేస్తామని, మిగిలిన కిరాయి కూడా తిరిగి ఇస్తామని ఒప్పందం చేసుకుని రూ.60 అక్టోబర్ 30, 2022 వరకు టైమ్ తీసుకున్నారు. కాని అక్టోబర్ 30కి ముందే వెళ్లి మళ్లీ స్టే ఆర్డర్ తెచ్చారు. ఈ విషయమై అవేజ్ దాదా వద్దకు వెళితే ఎంఐఎం కార్పొరేటర్ 6 లక్షలు డిమాండ్ చేశారు. దీంతో నేను హైదరాబాద్ లో గల ఎంఐఎం కార్యాలయం దారుసలాంకు వెళ్లి పార్టీ ముఖ్యనేతలు అసవుద్దీన్ ఒవైసీ, అక్బరుద్దీన్ ఒవైసీలను కలవడం జరిగింది. దీంతో డిప్యూటీ మేయర్, ఎంఐఎం టౌన్ ప్రెసిడెంట్ షకీల్ అహ్మద్ కి సర్దిచెప్పమని అప్పజె కాని నాకు అక్కడ కూడా న్యాయం జరుగలేదు. ఇంటిని ఇచ్చేయమని వీరు కూడా బెదిరించారు. దీంతో మళ్లీ ఎంఐఎం ముఖ్యనేతల వద్దకు వెళ్లగా అక్బరుద్దీన్ ఓవైసీ ఈ వి కోర్టులో తేల్చుకోమని చెప్పారు. హతయిగల్లిలో వక్ఫ్బుర్డుకు సంబంధించిన భూమిని కబ్జా చేసుకుని జి౦3 బిల్డింగ్ కట్టుకున్నారు. జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, అసదుద్దీన్ ఓవైసీ వాళ్ల దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. దీంతో వారు నాపై కక్ష్య పెంచుకుని 13 ఫిబ్రవరి రాత్రి 11.30 గంటల సమయంలో కంఠేశ్వర్ సి ఎస్ ఐ చర్చి గ్రౌండ్ ఎదురుగా ఆటోనగర్ చెందిన రౌడీలు పంపించి చంపేందుకు ప్రయత్నించారు. రెండు చేతులు, రెండు కాళ్లు ఫ్యాక్చర్ అయ్యాయని ఆయన తెలిపారు. మొత్తానికి ఈ దాడులన్నీ డిప్యూటీ మేయర్ ఆధ్వర్యంలో జరిగాయని ఫారుక్ ఆరోపించారు తనకు ప్రాణహు ఉంది కావున పోలీసులు రక్షణ కల్పించాలని కోరారు.

పోలీసు అధికారుల సమీక్షా సమావేశం

సూర్యాపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్) దీర్ఘకాలిక పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే తెలిపారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నెలవారి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ..... గంజాయి పై ఉక్కు పాదం మోపాలని,సైబర్ మోసాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అదేవిధంగా ఫిబ్రవరి 16వ తేదీన లక్నోలో జరిగిన 67వ ఆలిండియా పోలీస్ డ్యూటీ మీట్ లో భాగంగా సూర్యాపేట జిల్లా పోలీసు విభాగానికి చెందిన నార్కోటిక్ డాగ్ రోలెక్స్ ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు ఇన్చార్జి అధికారులను అభినందించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ నాగేశ్వర రావు, ఆర్మ్డ్ రిజర్వ్ అదనపు ఎస్పీ జనార్దన్ రెడ్డి, ఆర్ఐ నరసింహ, ఆర్ఎస్ఐలు సురేష్ ,రాజశేఖర్ సిబ్బంది పాల్గొన్నారు.

కమాన్ చౌరస్తాలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

కరీంనగర్, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్) నగరంలోని కమాన్ చౌరస్తా లో మల్లికార్జున్ శైలజ ఆధ్వర్యంలో నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా మహాలక్ష్మి పథకంలో ఆరు గ్యారెంటీల స్కీమ్ భాగంగా మరో 2 గ్యారంటీలను ఈరోజు రేవంత్ రెడ్డి అమలు పరచడం జరిగింది. 500. సిలిండర్ 200యూనిట్స్ కరెంట్ బిల్ పేద, మధ్యతరగతి కుటుంబాలకు వెసులుబాటు జరుగుతుంది.అందులో భాగంగా రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్లు పంచడం జరిగింది. తెలంగాణలోని మహిళలు సంతోషం వ్యక్తపరచడం జరిగింది.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు బత్తిలి చంద్రయ్య, కుమార్, ప్రభాకర్ సుజాత, పద్మ, లావణ్య, లలిత, రజిత, సరోజన, మంజుల, లక్ష్మి, రాజ నాగేంద్ర శర్మ తదితర మహిళలు పాల్గొనడం జరిగింది.

పీవీ వారసులకు ఘన సన్మానం

భీమదేవరపల్లి, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్) భారత దేశాన్ని సరళీకృత విధానాల ద్వారా ప్రపంచ దేశాలకు దీటుగా అభివృద్ధి చేసిన ఘనత మాజీ ప్రధాని స్వర్గీయ పి.వి.నరసింహారావు కే దక్కుతుందని తెలంగాణ కరణం నియోగి బ్రాహ్మణ సంఘం అభిప్రాయపడింది. అధ్యక్షుడు బండారు రాంప్రసాద్ రావు ఆధ్వర్యంలో మహోన్నత వ్యక్తి పి.వి.కి భారత రత్న పురస్కారం ప్రకటించినందున వంగరలో పి.వి.కుటుంబ సభ్యులకు సత్కార కార్యక్రమాలతో పాటు,నివాళి కార్యక్రమాలు ఆ సంస్థ ఏర్పాటు చేసింది.తెలంగాణ జిల్లాలనుండి హాజరయిన పి.వి.అభిమానుల ఉద్దేశించి పి.వి.సోదరుడు పి.వి.మనోహర్ రావు మాట్లాడుతూ పి.వి.కి మొదటినుంచి గ్రామాభివృద్ధి పట్ల ఆసక్తి ఎక్కువగా వుండేదని నాడు వంగరకు కావలసిన కరెంటు, ఆసుపత్రి విషయంలో ఆయన చొరవ మరువరానిదని తెలిపారు. నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఆయను భారతరత్న ప్రకటించడం ఎంతో ఆనందాని ఇచ్చిందని తెలిపారు. యంయల్సీ వాణీదేవి మాట్లాడుతూ పి.వి.దేశానికి సేవలను నేటితరం తెల్సుకునేందుకు వీలుగా పి.వి.పుట్టిన లక్నేపల్లి గ్రామంలో స్మారకాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. గత బి అర్ ఎస్ ప్రభుత్వం ఆయన శతజయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించిన సంగతి గుర్తు చేశారు. పి.వి.గ్లోబల్ పౌండేషన్ చేర్మన్ ప్రభాకర్ రావు మాట్లాడుతూ పి.వి.కి భారతరత్న ప్రకటన వెలువడగానే వేలాదిమంది తమకు అభినందనలు తెలిపారని,ఆయనకు నివాళి పేరిట వంగరలో ఒక కార్యక్రమం నిర్వహించాలని తెలంగాణ కరణం బ్రాహ్మణ సంఘం సభ్యులు కోరగానే తాను దానకి ఆమోదం తెలిపి కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.నాన్న గారి పేర ఒక మ్యూజియం ఏర్పాటు చేసి దానిలో ఆయన వాడిన వస్తువులు భద్రపరచి రానున్న తరానికి వారి గురించి తెలియచేసే భాద్యతలు తీసుకున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పి.వి.తో వున్న అనుబంధాని పి.వి.మనుమలు సుభాష్,రాఘవేంద్ర కాశ్యప్ వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామిక వేత్తలు నరేంద్ర,కె.వి.ప్రదీప్, మణిగండ్ల సీతయ్య గుప్తా, బక్షి శ్రీధర్ రావు,బంధువులు మదన్ మోహన్,శరత్,వామన్ రావు,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

గృహజ్యోతి పథకానికి మిర్యాలగూడ డివిజన్‌లో 63% అర్హులు..

- విద్యుత్ డిఈ వెంకటేశ్వర్లు

మిర్యాలగూడ, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్) గృహ జ్యోతి పథకం మిర్యాలగూడ డివిజన్లో పకడ్బందీగా అమలు చేయనున్నట్లు మిర్యాలగూడ విద్యుత్ డిఈ. వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని 13 మండలాలలో 1,33,674 మంది విద్యుత్ గృహ వినియోగదారులు ఉన్నారని, అందులో ఆహార భద్రత రేషన్ కార్డులు ఆధార్ నెంబర్ లింక్ చేసుకొని డివిజన్ వ్యాప్తంగా 84,220 మంది (63 శాతం) గృహ వినియోగదారులు ఉచిత విద్యుత్ ప్రయోజనం పొందనున్నారని తెలిపారు. డివిజన్ వ్యాప్తంగా గృహ జ్యోతి పథకం కింద రేషన్ కార్డు ఉన్నవారికి నెలకు 200 యూనిట్ ఉచిత కరెంటు పొందనున్న వివరాలు ఇలా ఉన్నాయి. మిర్యాలగూడ వన్ టౌన్ లో 25,934 మంది గృహ వినియోగదారులు ఉండగా 12,729 మంది ఉచిత విద్యుత్ ప్రయోజనం పొందనున్నారు. మిర్యాలగూడ టౌన్-2, పరిధిలో 14,760 మంది గృహ వినియోగదారులు ఉండగా 9,075 మంది గృహ వినియోగదారులు ఉచిత ప్రయోజనం పొందేందుకు అర్హులన్నారు. మిర్యాలగూడ మండలం లో 15,669 గృహ మంది వినియోగదారులు ఉండగా 11623 మంది వినియోగదారులు ఉచిత ప్రయోజనం పొందనున్నారని తెలిపారు. అడవి దేవులపల్లి లో 3128 గృహ వినియోగదారులు, 2621 (ఉచిత ప్రయోజనం) దామరచర్ల మండలంలో 11024 మంది గృహవినియోగదారులు, 79 31 (ఉచిత ప్రయోజనం) మాడుగుల పల్లి మండలంలో 7,832 మంది గృహ వినియోగదారులు, 6559 (ఉచిత ప్రయోజనం) త్రిపురారం మండలంలో 8,234 మంది గృహ వినియోగదారులు 6,668 మంది ఉచిత ప్రయోజనం పొందనున్నారు. వేములపల్లి మండలంలో 53 79 మంది గృహ వినియోగదారులు 42 19 (ఉచిత ప్రయోజనం) హాలియా (అనుముల) మండలం లో 11737 గృహ వినియోగదారులు 65 44 ఉచిత ప్రయోజనం పొందన్నారు. నాగార్జునసాగర్ మండలంలో 44 91 మంది గృహ వినియోగదారులు 1,950 ఉచిత ప్రయోజనం పొందుతున్నారు. నిడుమనూరు మండలంలో 91 38 మంది గృహ వినియోగదారులు 67 16 మంది ఉచిత ప్రయోజనం పొందనున్నారు. పెద్దవూర మండలంలో 66 74 మంది గృహ వినియోగదారులు 44 84 మంది ఉచిత విద్యుత్ ప్రయోజనం పొందనున్నారు. తిరుమలగిరి సాగర్ మండలంలో 4556 మంది గృహ వినియోగదారులు 3083 మంది ఉచిత విద్యుత్ ప్రయోజనం పొందనున్నారని డి ఈ. వెంకటేశ్వర్లు తెలిపారు. డివిజన్ వ్యాప్తంగా 200 యూనిట్ ఉచిత విద్యుత్ ప్రయోజనం పొందేందుకుగాను రేషన్ కార్డు ఆధార్ నెంబర్ లింక్ చేయించుకున్న వారు 63% శాతం వరకు ఉన్నారని, రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు ఈ నెల 29 వరకు అర్హులైన వారందరూ రేషన్ కార్డ్ ఆధార్ లింక్ చేయించుకోవాలని, ప్రభుత్వం కల్పిస్తున్న లబ్ధిపొందవచ్చునని ఆయన తెలిపారు. గృహలక్ష్మి పథకం ఇండ్లలో కిరాయి ఉన్నవారికి కూడా "గృహజ్యోతి' వర్తిస్తుందన్నారు. మిర్యాలగూడ డివిజన్ వ్యాప్తంగా విద్యుత్ కు కొదవలేదని నిరంతరం విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు వ్యవసాయానికి సరిపడా విద్యుత్ సరఫరా నిరంతరంగా కొనసాగించేందుకు తగిన చర్యలుతీసుకుంటున్నామన్నారు. విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా నిరంతరం విద్యుత్ సరఫరా చేసేందుకు కృషి చేస్తున్నామని డి ఈ వెంకటేశ్వర్లు తెలిపారు. అధికారుల అనుమతి తీసుకోకుండా సిబ్బంది "ఎల్ సి" తీసుకోకూడదని ఆదేశాలు జారీ చేశామన్నారు. వేసవికాలం దృష్టి పెట్టుకొని విద్యుత్ సరఫరా చేయనున్నట్లు తెలియజేశారు.

నెంబర్ లేని వాహనాలు కనపడితే సీజ్ చేస్తాం..

- ప్రతి వాహనానికి సంబంధించిన అనుమతి పత్రాలు ఉండాలి
- సెల్‌ఫోన్ మాట్లాడుతూ, త్రిబుల్ రైడ్ చేసిన కేసు నమోదు చేస్తాం
- మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తాం
- ట్రాఫిక్ రూల్స్ పాటించండి పోలీసుకు సహకరించండి
- జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవి

జమ్మికుంట, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్)
అనుమతి పత్రాలు లేని వాహనాలను సీజ్ చేస్తామని నెంబర్ ప్లేట్ లేకుండా వాహనం రోడ్డుపై కనబడితే వాహనాన్ని సీజ్ చేయడంతో పాటు కేసు నమోదు చేస్తామని జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవి తెలిపారు. మంగళవారం ఉదయం పట్టణంలోని చౌరస్తాలో ఆయన వాహనాల తనిఖీ నిర్వహిస్తూ నెంబర్ ప్లేట్ లేని వాహనాలను సెల్ఫోన్ మాట్లాడుతూ నడుపుతున్న వాహనదారులను ఆపి వారిని పోలీస్ స్టేషన్కు తరలించారు.

దాదాపు 30 వాహనాలను పోలీస్ స్టేషన్ కు తరలించి వాహనదారులకు కౌన్సిలింగ్ నిర్వహించిన సీఐ రవి. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రతి వాహనానికి నెంబర్ ప్లేట్ కచ్చితంగా ఉండాలని ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి వాహనానికి సంబంధించిన వాహన డాక్యుమెంట్లు అందుబాటులో ఉంచుకోవాలని ప్రతి ఒక్కరు కచ్చితంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాల్సిందేనని దీనిని ఎవరు ఉల్లంఘించిన కఠినంగా శిక్షిస్తామని ఇందులో ఎలాంటి అనుమానాలు అక్కర్లేదని ఆయన వాహనదారులకు సూచించారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలు రోడ్లపై కనబడితే కచ్చితంగా కేసులు నమోదు చేస్తామని మొదటిసారి కౌన్సిలింగ్ ఇచ్చి పంపిస్తున్నానని భవిష్యత్తులో ఇది పునరావృతం కాకూడదని ఆయన అన్నదారులను హెచ్చరించారు. ఇకపై ద్విచక్ర వాహనంపై త్రిబుల్ రైడ్ చేస్తే కేసు నమోదు చేస్తామని అలాగే మైనర్లకు వాహనాలు ఇస్తే వాహన యజమానిపై కేసు నమోదు చేస్తామని సెల్ఫోన్ మాట్లాడుతూ ప్రయాణం చేయడం మంచిది కాదని మీరు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తే పోలీస్ మీకు సహకరిస్తుందని పాటించకుంటే మాత్రం పోలీస్ తన పని తను చేసుకోబోతుందని ఆయన అన్నారు. వాహనదారులందరికీ కౌన్సిలింగ్ అనంతరం నెంబర్ ప్లేట్లు తెప్పించి వాహనాలకు బిగించి పంపించారు.

సిఐ నిర్ణయంతో పట్టణ ప్రజల్లో హర్షం వ్యక్తం

సీఐ వరగంటి రవి జమ్మికుంట పట్టణ సీఐ గా బాధ్యతలు తీసుకున్న తర్వాత ట్రాఫిక్ రూల్స్ పై గాని పార్కింగ్ విషయంపై గాని సిఐ తీసుకుంటున్న నిర్ణయాలు పట్టణ ప్రజల్లో సంతోషాన్ని కలిగిస్తున్నాయని పట్టణ ప్రజలంటున్నారు. ఒక్కరికి కూడా బాధ్యతలు లేకుండా పోతుందని చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వడం ఒక్కొక్క బండి మీద ముగ్గురు పోవడం ఇలాంటి ఘటనలతో ప్రమాదాలు జరగడం ఆ తర్వాత తల్లిదండ్రులు బాధపడడం జరుగుతుందని సిఐ తీసుకున్న నిర్ణయంతో ప్రతి ఒక్కరు బాధ్యతతో ఉంటారని ఆ భయం వాహనదారులలో కనబడుతుందని పట్టణ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

అబ్దుల్ కలామ్‌చౌక్‌లో బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం

కరీంనగర్, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్)
తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ పై కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా నేడు యూత్ కాంగ్రెస్ కరీంనగర్ రూరల్ మండల అధ్యక్షుడు మొహమ్మద్ షాహనవాజ్ అధ్వర్యంలో బొమ్మకల్ ఫ్లై ఓవర్ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ చౌరస్తా లో బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు అబ్దుల్ రెహ్మాన్, కరీంనగర్ సిటీ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ ఎ మోహసీన్ మండల మైనారిటీ ప్రెసిడెంట్ షహభాజ్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కో అర్డినేటర్ రాజ్ యాదవ్, సందీప్, మహమ్మద్ పాషా,ఇమ్రాన్, ఖలీమ్, జాకీ, అస్లం తదితరుల పాల్గొన్నారు.

మహిళా సమాఖ్య సంఘాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనదే...

- జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్ రావు

జమ్మికుంట, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్)
మహిళా సమాఖ్య సంఘాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మన పైనే ఉందని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కెళ్ళపల్లి రాజేశ్వరరావు అన్నారు.మంగళవారం జమ్మికుంట పాత మున్సిపల్ కార్యాలయంలో జీవనజ్యోతి పట్టణ సమాఖ్య మహాసభ నిర్వహించారు.ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు,కమిషనర్ ఎండీ ఆయాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తక్కెళ్ళపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ ఎవరో వస్తారు ఏమో చేస్తారని ఎదురు చూడకుండా మన కాళ్ళ మీద మనం నిలబడాలని ఆయన అన్నారు. శిక్షణ పొందిన మహిళా సంఘాల సభ్యులకు లోన్ సౌకర్యంతో పాటు రా మెటీరియల్ అందజేస్తారని తెలిపారు. పట్టణ పారిశుధ్యం మహిళల చేతుల్లోనే ఉందని అన్నారు. ప్రతి ఒక్క కుటుంబంలో మహిళా సంఘాల సభ్యులు ఉంటారని పట్టణ అభివృద్ధికి వంద శాతం పన్నులు కట్టే విధంగా కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిఎంసి శ్రీవాణి,ఏడీఎంసి మల్లిశ్వరి, సిఎల్అర్పిలు జ్యోతి, మంజుల, సరళ, అర్పిలు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన ఏంఎవిఐ పురుషోత్తం

కరీంనగర్ రూరల్, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్)
ఇటీవల కరీంనగర్ జిల్లా రవాణాశాఖ ఉప కమిషనర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన పురుషోత్తం మంగళవారం నాడు మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్చం అందజేశారు. వీరి వెంట మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్లు రవికుమార్, చక్రవర్తి లు కూడా ఉన్నారు.

బండి సంజయ్ ప్రజాహిత 2 యాత్రను విజయవంతం చేయండి

- కేంద్రంలో రాబోయేది బిజెపి ప్రభుత్వమే..
- బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు

జమ్మికుంట, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్)
కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ నిర్వహించే ప్రజాహిత2 యాత్రను విజయవంతం చేయాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు అన్నారు. మంగళవారం అపర భద్రాద్రి ఇల్లంతకుంట మండల కేంద్రంలో బిజెపి మండలాధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు సంత్ రావు మాట్లాడుతూ, కేంద్రంలో రాబోయేది బిజెపి ప్రభుత్వమే అని దేశ ప్రజలందరూ కూడా ప్రధాని నరేంద్ర మోడీని మళ్లీ ప్రధాని చెయ్యాలనే ఆకాంక్షతో ఉన్నారని ఆయన అన్నారు. ఈనెల 29 గురువారం రోజున మండలంలోని మల్యాల గ్రామం నుండి ప్రజాహిత యాత్ర మొదలవుతుందని అక్కడి నుంచి మొదలైన యాత్ర ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఏర్పాటు చేసే సభతో ముగుస్తుందని ఆయన తెలిపారు. అనంతరం అక్కడ నుండి సిరిశాడు సీతపేట బూజునూరు వంతడుపుల గ్రామాల మీదుగా యాత్ర కొనసాగుతుందని ఈ యాత్రకు బిజెపి కార్యకర్తలు నాయకులు భారీగా హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. రాబోయే పార్లమెంటు ఎన్నికలలో బండి సంజయ్ ను భారీ మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపాలని జిల్లాలోనే అత్యధిక మెజార్టీ హుజూరాబాద్ నియోజకవర్గం లో ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గం ఇన్చార్జ్ మాడ గౌతంరెడ్డి మండల ప్రధాన కార్యదర్శులు బైరెడ్డి రమణారెడ్డి అరెల్లి శ్రీనివాస్ జిల్లా కార్యవర్గ సభ్యులు ముక్కుల రమేష్ నల్ల లింగారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్ ఎండి షఫీ కంకణాల సురేందర్ రెడ్డి మహిళా మోర్చా అధ్యక్షురాలు తాళ్ల లావణ్య గుత్తికొండ రాంబాబు బట్ట పవన్ రెడ్డి కందాల రాజేందర్ ఎంపి రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నేత సాయిని రవి ఆధ్వర్యంలో సంబరాలు

జమ్మికుంట, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్)
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం ఏర్పాటైన 80 రోజుల్లోనే నాలుగు పథకాలను అమలు చేయడం గొప్ప విషయమని యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు సాయిని రవి అన్నారు. మంగళవారం కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు పథకాలలో భాగంగా రెండు పథకాలను మంగళవారం చేవెళ్లలో ప్రారంభిస్తున్న సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో సుమారు 300 మంది కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు గుదిబండగా మారిన గ్యాస్ బండ ధరను 1200 నుండి తగ్గించి 500 కే ఇవ్వడంతో తెలంగాణ ఆడపడుచులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. విద్యుత్ బిల్లుల భారంతో తలను పట్టుకుంటున్న పేదల కష్టాన్ని అర్థం చేసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డు ఉన్నవారికి 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్తును ఇవ్వడం దానిని కూడా మంగళవారం ప్రారంభించడం శుభసూచకమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు రేణుక శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 100 రోజుల్లోనే ఆర్ గ్యారంటీలను అమలు చేస్తానని ఇచ్చిన మాట ప్రకారం 80 రోజుల్లోనే నాలుగు పథకాలను అమలు చేస్తుందని మిగతా రెండిటిని కూడా త్వరలోనే పూర్తి చేస్తుందని ఆమె అన్నారు. గత ప్రభుత్వాలు మాట ఇవ్వడం తప్ప చేసిన సందర్భాలు లేవని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఆటబిడ్డలకు అంటగా నిలబడి వారి కష్టాన్ని చూసి సిలిండర్ ధర తగ్గించడంతోపాటు 200 యూనిట్ల విద్యుత్తు కూడా ఉచితంగా ఇవ్వడం ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ నాయకులు మొల్లుగురి సదయ్య గూడెం సారంగపాణి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొనగంటి మల్లయ్య యూత్ కాంగ్రెస్ నాయకులు సజ్జు గడ్డం దీక్షిత్ పూదరి శివకుమార్ గౌడ్ పలువురు మహిళా నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

మతిభ్రమించి మాట్లాడుతున్న ఎంపీ బండి సంజయ్

- మంత్రి పొన్నం ప్రభాకర్ ను విమర్శిస్తే సహించేది లేదు
- పార్లమెంట్లో బీసీల గురించి ఎప్పుడైనా మాట్లాడావా సంజయ్
- బండి సంజయ్‌పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు.
- స్త్రీని గౌరవించలేని నీకు రేపు నియోజకవర్గంలో ఎలా తిరుగుతావు
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇంగిలే రామారావు

జమ్మికుంట, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్)
కరీంనగర్ బిజెపి పార్లమెంటు సభ్యుడు బండి సంజయ్ కుమార్‌కు మతిభ్రమించిందని దానితో ఆయన ఏం మాట్లాడుతున్నాడో అర్థం కాక కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని ప్రజలు తలలు పట్టుకుంటున్నారని ఇల్లంతకుంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇంగలే రామారావు అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ పై ఎంపీ బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్లో బండి సంజయ్ కుమార్ పై కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామారావు ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ స్త్రీని గౌరవించలేని ఒక వ్యక్తి హిందూ మతాన్ని అడ్డం పెట్టుకొని రాజకీయ పబ్బం గడుపుతున్న బండి సంజయ్ ఒక తల్లి గురించి మాట్లాడేటప్పుడు నీకు నీ తల్లి గుర్తుకు రాలేదా అని ఆయన అన్నారు. భారతదేశంలో స్త్రీని ఏ విధంగా గౌరవిస్తారో ఒక ఎంపీగా మీకు తెలియదా ఒక ఉన్నతమైన స్థానంలో ఉండి హిందూ సాంప్రదాయాల గురించి మాట్లాడే బిజెపి పార్టీలో నీలాంటి అసమర్ధ నాయకుడు ఉండడం సిగ్గుచేటని ఆయన మండిపడ్డారు. ఏ ఒక్కరోజు కూడా బీసీల గురించి పార్లమెంట్లో మాట్లాడండి నువ్వు బీసీల సమస్యలపై రాష్ట్ర అసెంబ్లీలో మాట్లాడిన బీసీ నేత హుస్నాబాద్ ఎమ్మెల్యే మంత్రి పొన్న ప్రభాకర్ గౌడ్ పై సభ్య సమాజం తలదించుకునే విధంగా నువ్వు మాట్లాడిన మాటలను మేము ఖండిస్తున్నామని నువ్వు బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. స్త్రీని గౌరవించే భారతదేశంలో ఒక స్త్రీ గురించి అసభ్యకరంగా మాట్లాడిన నిన్ను రానున్న పార్లమెంటు ఎన్నికల్లో మహిళలు మీకు తగిన గుణపాఠం చెబుతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని కాంగ్రెస్ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బండి సంజయ్ వ్యక్తిత్వ విద్వేషాలను మానుకోవాలి

కరీంనగర్, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్)

రాజకీయాల్లో ఉన్న ప్రతి ఒక్కరు ప్రజాస్వామ్యంగా ఉండాలని బండి సంజయ్ వ్యక్తిగత విద్వేషాలను మానుకోవాలని కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ పత్రిక విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పారు. రాజకీయాల్లో ప్రత్యర్థులుగా ఉండాలి కానీ..శత్రువులుగా ఉండొద్దని పదవులు వస్తుంటాయి పోతుంటాయి కానీ మనిషికి వ్యక్తిత్వం ముఖ్యమన్నారు.ఓ తల్లిపై బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు సరికాదని పేర్కొన్నారు.

రైల్వే స్టేషన్ ప్లాట్‌ఫారంపై గుర్తుతెలియని వ్యక్తి మృతి...

జమ్మికుంట, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్)



మంగళవారం ఉదయం జమ్మికుంట రైల్వే స్టేషన్ ప్లాటుఫారం నెంబర్ 1 పై గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు రామగుండం రైల్వే హెడ్ కానిస్టేబుల్ గంగారపు తిరుపతి తెలిపారు. మృతుని వద్ద జమ్మికుంట గవర్నమెంట్ హాస్పిటల్ ఓపి చిట్టి లభించిందని,ఆ ఓపీ చిట్టిలో అతని పేరు సాగర్ తండ్రి పేరు జితేందర్ జమ్మికుంట వయసు (50) సంవత్సరాలు అని ఉన్నదని ఇది తప్ప ఆతని వద్ద ఏలాంటి ఆధారాలు కానీ గుర్తింపు కార్డులు కానీ లేవని తెలిపారు. మృతుడు అనారోగ్యం వలన మృతి చెంది ఉండవచ్చని భావిస్తున్నట్లు ఆయన తెలిపారు.మృతుడు బ్లూ కలర్ ఫుల్ షర్ట్ దానిపై పసుపు రంగు నిలువు గీతల డిజైన్ కలదు, బ్లాక్ లోయర్ ప్యాంటు ధరించి ఉన్నాడని తెలిపారు. రామగుండం ప్రభుత్వ రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ గంగారపు తిరుపతి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఏమైనా వివరాలు తెలిసినచో ఫోన్ నంబర్లు 9949304574, 8712658604 కి తెలుపాలని ఆయన తెలిపారు.

సామాజిక అంశాలపై జిల్లా పోలీస్ కళ బృందంచే అవగాహన

జగిత్యాల, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్)
జిల్లా ఎస్పీ శ్రీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని తోబ్రారావు పేటలో పోలీస్ కళాబృందం వారు మూఢ నమ్మకాలు, ఆత్మహత్యల నివారణ, రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నియమాలు, గల్ఫ్ ఏజెంట్ ల మోసాలు, సైబర్ మోసాలు,నివారణ పై అవగాహన, సీసీ కెమెరాల ఆవశ్యకత గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమం భాగంగా ఎస్సై శ్యామ్ రాజ్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో అన్ని గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.గ్రామంలో ఏ సంఘటన జరిగిన వెంటనే తెలుస్తోంది అని తెలిపారు, సిసి కెమెరాలు ఏర్పాటు సహకరించలని గ్రామస్థులను కోరారు.తల్లిదండ్రులు పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని అన్నారు. యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకూడదని, ప్రభుత్వం, పోలీస్ తరపున అన్ని విధాల సహాయహకారులు ఉంటాయని అన్నారు. వాహన దారులు తాగి డ్రైవింగ్ చేయవద్దని, లైసెన్స్ లేకుండ వాహనాలు నడపవద్దని, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ఆవశ్యకత గురించి వివరించారు.గ్రామాల్లో అనుమానస్పదంగా వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు వున్న పోలీస్ స్టేషన్ కు తెలియపరచాలని తెలిపారు. గ్రామంలో చిన్న చిన్న తగాదాలకు పోయి జీవితం నాశనము చేసుకొవద్దని, నేరరహిత గ్రామాలుగ చేయడానికి ప్రజలు కృషి చేయాలనీ సూచించారు. మంత్రాలు తత్రాలు ముడనమ్మకాలు నమ్మవద్దని, గ్రామాల్లో ఏ సమ్యస వున్న వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలుపాలన్నారు,లేదా 100 నెంబర్ కు ఫోన్ చేస్తే నిమిషాల్లో పోలీసులు తమ వద్దకు వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్యామ్ రాజ్, గ్రామ ఎంపీటీసీ,మాజీ సర్పంచ్, పోలీసు సిబ్బంది, పోలీస్ కళా బృందం సభ్యులు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎంపీ బండి సంజయ్‌పై కాంగ్రెస్ పార్టీ నేతల ఫిర్యాదు

జమ్మికుంట, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్)
ప్రజాహితయాత్రలో రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పై కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు హుజురాబాద్ మండల, పట్టణ కాంగ్రెస్ నాయకులు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు మంగళవారం హుజురాబాద్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. హుజురాబాద్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన వారిలో హుజూరాబాద్ పట్టణ అధ్యక్షురాలు యేముల పుష్పలత, మండల అధ్యక్షురాలు లంకదాసరి లావణ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు ఆలేటి సుశీల, సొల్లు సునిత, మల్లీశ్వరి, కడారి తిరుమల, లక్ష్మి, రాధ తదితరులున్నారు.

మధుమేహ వ్యాధిగ్రస్తులు దానిమ్మ తినొచ్చా..తినకూడదా?

డాక్టర్లు ఏం చెబుతున్నారో తెలుసా?

పండ్లు ఆరోగ్యకరం అనడంలో సందేహం లేదు. కానీ కొన్ని వ్యాధులు ఉన్నవారికి పండ్లు కొన్ని ప్రతికూల ప్రభావాలను కలిగిస్తాయి. మధుమేహ వ్యాధిగ్రస్తులకు మరియు మధుమేహం వచ్చే ప్రమాదం ఉన్నవారికి దానిమ్మ ఒక ఆరోగ్యకరమైన ఎంపిక, కానీ మితంగా తీసుకుంటే మాత్రమే. దానిమ్మపండు గురించి మరియు మధుమేహంపై వాటి ప్రభావాల గురించి మీరు తెలుసుకోవలసిన ప్రతిదీ ఈ పోస్ట్‌లో చూడవచ్చు. దానిమ్మ ఎందుకు? దానిమ్మలో సహజంగా పోషకాలు పుష్కలంగా ఉన్నాయి, ఇది మొత్తం ఆరోగ్యం, జీవక్రియ, రోగనిరోధక శక్తి మరియు చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది మరియు ఇన్సులిన్ నిరోధకతతో బాధపడుతున్న వారికి కూడా మంచిది. రాత్రిపూట ఈ లక్షణాలు రక్తపోటుకు ప్రమాదకర హెచ్చరిక సంకేతాలు..!! మీ రోజువారీ ఆహారంలో దానిమ్మపండును చేర్చుకోవాలని ఆరోగ్య నిపుణులు సిఫార్సు చేయడానికి కారణం, ఆక్సీకరణ ఒత్తిడి మరియు వాపుతో పోరాడటానికి సహాయపడే అధిక యాంటీఆక్సిడెంట్ కంటెంట్. అంతే కాకుండా, ఇందులో రక్తం గడ్డకట్టడానికి మరియు ఎముకల ఆరోగ్యానికి సహాయపడే విటమిన్ కణ విభజనకు ఫోలేట్ మరియు రక్తపోటును నియంత్రించడానికి పొటాషియం వంటి ఖనిజాలు ఉన్నాయి. అంతే కాకుండా, రాగి ఉనికి ఎర్ర రక్త కణాల నిర్మాణం మరియు జీవక్రియ విధులకు మద్దతు ఇస్తుంది. మీ రోజువారీ ఆహారంలో దానిమ్మను చేర్చుకోవడానికి మరికొన్ని కారణాలు ఉన్నాయి. తక్కువ గ్లైసెమిక్ సూచిక దానిమ్మలు తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ కలిగి ఉంటాయి, అంటే అవి రక్తంలో చక్కెర స్థాయిలపై తక్కువ ప్రభావాన్ని చూపుతాయి. తక్కువ ఆహారాలు సాధారణంగా మధుమేహ వ్యాధిగ్రస్తులకు మంచివి ఎందుకంటే అవి రక్తంలో గ్లూకోజ్ నెమ్మదిగా పెరగడానికి కారణమవుతాయి. యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి దానిమ్మ పండులో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి, ముఖ్యంగా పాలీఫెనాల్స్, మంటను తగ్గించడం మరియు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడం వంటి ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉండవచ్చు. ఫైబర్ కంటెంట్ దానిమ్మ డైటరీ ఫైబర్ యొక్క మంచి మూలం, ఇది చక్కెర శోషణను మందగించడం మరియు ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరచడం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. విటమిన్లు మరియు ఖనిజాలు దానిమ్మపండులో విటమిన్ సి మరియు కె పొటాషియం వంటి అవసరమైన విటమిన్లు మరియు ఖనిజాలు ఉన్నాయి, ఇవి మొత్తం ఆరోగ్యానికి మేలు చేస్తాయి. తినాల్సిన మొత్తం మధుమేహ వ్యాధిగ్రస్తులకు దానిమ్మపండ్లు ఆరోగ్యకరమైన ఆహారంలో భాగం అయినప్పటికీ, వాటిని మితంగా తీసుకోవాలి. దానిమ్మతో సహా ఏదైనా పండ్లను పెద్ద మొత్తంలో తినడం రక్తంలో చక్కెర స్థాయిలను పెంచడానికి దోహదం చేస్తుంది. పండులా తినాలా లేక జ్యూస్ లా తాగాలా? పండ్ల రసాల కంటే మొత్తం పండ్లను నేరుగా తినడ మంచిది, ఎందుకంటే మొత్తం పండ్లలో చక్కెర శోషణను మందగించే ఫైబర్ ఉంటుంది. మొత్తం పండు కంటే దానిమ్మ రసంలో చక్కెర ఎక్కువ మరియు ఫైబర్ తక్కువగా ఉండవచ్చు.

నినాదం నిఖార్సైన జర్నలిజం అవని
www.ninadam.co.in

ఆరేండ్ల చిన్నారులకు మధుమేహం వస్తుందా ?

వస్తే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి



మా పాప వయసు ఆరేండ్లు. తరచూ మూత్రానికి వెళ్తుంది. నీళ్లు బాగా తాగుతుంది. నీరసంగా ఉంటున్నది. ఈ లక్షణాలను బట్టి, డయాబెటిస్ కావచ్చని అంటున్నారు. ఇది నిజమేనా? ఇంతచిన్న వయసులో మధుమేహం వస్తుందా? ఓ పాఠకురాలు రకరకాల కారణాలతో చిన్నపిల్లలకు కూడా మధుమేహం రావచ్చు. మధుమేహం రెండు రకాలు. టైప్ వన్ డయాబెటిస్, టైప్ టు డయాబెటిస్. పిల్లల్లో చాలావరకు టైప్ వన్ డయాబెటిస్ లక్షణాలు కనిపిస్తుంటాయి. డాక్టర్ సిఫారసు ప్రకారం ఇన్సులిన్ ఇవ్వడమే దీనికి పరిష్కారం. భోజనం విషయంలోనూ జాగ్రత్తలు తీసుకోవాలి. తగిన పోషకాహారం ఇవ్వాలి. నిత్య వ్యాయామమూ అవసరమే. ఇలాంటివారు జీవితాంతం ఇన్సులిన్ తీసుకోవాల్సి ఉంటుంది. అతిసున్నితమైన సిరంజీలు అందుబాటులోకి వచ్చాయి కాబట్టి, పెద్దగా నొప్పి అనిపించదు. పిల్లలకు మధుమేహం ఉన్న విషయాన్ని ఉపాధ్యాయుల దృష్టికి తీసుకెళ్లాలి. దీనివల్ల, ఇన్సులిన్ హెచ్చుతగ్గుల ప్రభావంతో వచ్చే హైపోగ్లైసీమియా తదితర వ్యాధుల లక్షణాలను గమనించినప్పుడు మన దృష్టికి తీసుకొస్తారు. అదే సమయంలో పిల్లలకు ఆరోగ్యకర జీవనశైలిని పరిచయం చేయాలి. మీరు భయపడాల్సిన అవసరం లేదు. మధుమేహం ఉన్న పిల్లలు కూడా మిగిలిన వారిలా సాధారణ జీవితం గడపడం సాధ్యమే. తక్షణం మీరు పీడియాట్రిక్ ఎండోక్రైనాలజిస్టును సంప్రదించి చికిత్స ప్రారంభించండి. అదే తగ్గిపోతుందనే నిర్లిప్తతతోనో, చిట్కా వైద్యంతోనో ఇన్సులిన్ ఇవ్వడంలో అజాగ్రత్త వహిస్తే.. డయాబెటిస్ కీటోఎసిడోసిస్ లాంటి ప్రాణాంతక సమస్యలూ ఎదురుకావచ్చు.

సరిగా నిద్ర పట్టట్లేదా.. పడుకునే ముందు ఈ పానీయాలు

తీసుకోండి!

నిద్ర కేవలం విశ్రాంతి మాత్రమే కాదు. శరీరానికి, మనసుకు రీచార్జ్ టైమ్. తగినంత నిద్ర లేకపోయినా, ఆ నిద్రలో తగినంత గాఢత లేకపోయినా.. మానసిక, శారీరక సమస్యలు తప్పవు. అందుకే బాగా నిద్ర పట్టేందుకు రాత్రి పడుకునేముందు కొన్నిరకాల పానీయాలు తీసుకోవాలని చెబుతున్నారు నిపుణులు. గోరువెచ్చటి పాలు... అనాదిగా పెద్దలు చేస్తున్న సూచనే ఇది. ఇందుకు శాస్త్రీయమైన కారణాలు లేకపోలేదు. పాలలోని ట్రిప్టోఫాన్ అనే రసాయనం నిద్రను, మానసిక ప్రశాంతతను నియంత్రించే సెరటోనిన్, మెలటోనిన్ హార్మోన్లను ప్రేరేపిస్తుంది. నిద్రను ఆహ్వానిస్తుంది. చేమంతి టీ... ఈమధ్య కాలంలో ప్రాచుర్యంలోకి వస్తున్న పానీయమిది. ఇందులోని ఎపిజెనిన్ అనే రసాయనం మెదడు సేదతీరేలా చేస్తుంది. దాంతో ఒత్తిడి తగ్గి, నిద్ర పట్టేస్తుంది. వలేరియన్ టీ.. ఆయుర్వేదంలో జటామాంసిగా పిలిచే వలేరియన్‌కు మత్తెక్కించే లక్షణం ఉంది. నిద్రలేమిని, ఒత్తిడిని తగ్గించి శరీరం విశ్రాంత స్థితికి చేరుకునేలా చేస్తుంది. కషాయాలు... లావెండర్, నిమ్మ, కృష్ణ కమలం లాంటి ఔషధ మొక్కలతో రూపొందించిన కషాయాలు కూడా నిద్రకు మేలుచేస్తాయి.

ముఖంపై నల్ల మచ్చలు పోయి, ముఖం మెరిసిపోవాలంటే... ఇంట్లోనే ఇలా చేసుకోండి..!

మీ ముఖంపై నల్ల మచ్చలను తగ్గించుకోవాలనుకుంటున్నారా? హైపర్పిగ్మెంటేషన్ అని పిలువబడే ఈ మచ్చలు తరచుగా చాలా ఎక్కువ సూర్యరశ్మి కారణంగా ఏర్పడతాయి. అయినప్పటికీ, అవి వృద్ధాప్యం, హార్మోన్ల అసమతుల్యత, గర్భం, మొటిమలు మరియు కొన్ని మందుల వల్ల కూడా సంభవించవచ్చు. కారణంతో సంబంధం లేకుండా, మీరు వైద్యం ప్రక్రియను వేగవంతం చేయడానికి మరియు మీ చర్మం యొక్క సంతులనం మరియు ప్రకాశాన్ని మెరుగుపరచడానికి వివిధ రకాల ఇంటి నివారణలను ఉపయోగించవచ్చు. 18 సంవత్సరాల తర్వాత రాహు-బుధ సంయోగం: ఈ 3 రాశులకు భారీగా ధన లాభం..ఐశ్వర్య వృద్ధి..గుడ్ టైం స్టార్ట్ ! మీరు మీ వంటగదిలో సులభంగా కనుగొనగలిగే పోషకాలు అధికంగా ఉండే పదార్థాలతో తయారైన హైపర్‌పిగ్మెంటేషన్ కోసం ఇంట్లో స్క్రబ్‌లను తయారు చేయడం ఉపయోగకరమైన సాంకేతికత. ఈ కథనంలోని స్క్రబ్‌లు సంతోషకరమైన స్వీయ-సంరక్షణ అనుభవాన్ని అందించడమే కాకుండా సహజంగా డార్క్ స్పాట్‌లను తేలికపరుస్తాయి. వోట్మీల్, పాలు మరియు తేనె స్క్రబ్ ఒక గిన్నెలో 1 టేబుల్ స్పూన్ ఓట్ మీల్, 1 టేబుల్ స్పూన్ తేనె మరియు పాలు వేసి బాగా కలపాలి. పాలలోని లాక్టిక్ యాసిడ్ మీ ముఖంపై హైపర్పిగ్మెంటేషన్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. ఈ స్క్రబ్‌ను మీ ముఖం మరియు మెడపై సున్నితంగా అప్లై చేసి, మీ చేతివేళ్లతో 30 నుండి 40 సెకన్ల పాటు మసాజ్ చేయండి. 10 నిముషాలు అలాగే ఉంచి తర్వాత నీటితో శుభ్రం చేసుకోవాలి. సున్నితమైన చర్మానికి ఈ స్క్రబ్ చాలా మంచిది. శివరాత్రి నాడు అరుదైన యోగం: ఈ 3 రాశులకి శివానుగ్రహంతో అదృష్టం.. బాగా డబ్బు సంపాదిస్తారు కాఫీ స్క్రబ్ ఒక టీస్పూన్ మెత్తగా రుబ్బిన కాఫీ తీసుకోండి. 1 టేబుల్ స్పూన్ ఆలివ్ ఆయిల్ లేదా కొబ్బరి నూనె వేసి బాగా కలపాలి. కొబ్బరి నూనె చర్మానికి పోషణనిస్తుంది మరియు నల్ల మచ్చలను పోగొట్టడంలో సహాయపడుతుంది. ఈ స్క్రబ్‌ను సున్నితంగా మసాజ్ చేయండి. 15 నిమిషాల తరువాత, నీటితో శుభ్రం చేసుకోండి. ఇది కలయిక చర్మానికి ఉత్తమంగా పనిచేస్తుంది. ఉన్ని పిండి మరియు అర టీస్పూన్ పెరుగు తీసుకోండి. పసుపులో చర్మాన్ని కాంతివంతం చేసే గుణాలు ఉన్నాయి, ఇవి హైపర్‌పిగ్మెంటేషన్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. అన్ని పదార్థాలను కలిపి కలపాలి. ఈ స్క్రబ్‌ను 30 నుండి 40 సెకన్ల పాటు మసాజ్ చేసి, నీటితో శుభ్రం చేసుకోండి. ఈ స్క్రబ్ టాన్ తొలగించడానికి మరియు హైపర్పిగ్మెంటేషన్‌తో పోరాడటానికి గ్రేట్ గా సహాయపడుతుంది. అరటి వోట్మీల్ స్క్రబ్ పండిన అరటిపండును తీసుకుని మెత్తగా చేయాలి. అరటిపండు ఫెయిర్ స్కిన్ టోన్ సాధించడంలో సహాయపడే పోషకాలను కలిగి ఉంటుంది. దీనికి, ఒక టీస్పూన్ గ్రౌండ్ వోట్స్ జోడించండి. మందపాటి పేస్ట్ చేయండి. ఈ మిశ్రమాన్ని మీ ముఖంపై 30 సెకన్ల పాటు సున్నితంగా మసాజ్ చేయండి. 15 నిమిషాలు ఆరనివ్వండి, ఆపై కడిగేయండి. ఈ స్క్రబ్ హైపర్‌పిగ్మెంటేషన్‌ను వదిలించుకోవడానికి మరియు మెరిసే చర్మాన్ని సాధించడానికి గొప్పగా పనిచేస్తుంది. షుగర్ మిల్క్ హనీ స్క్రబ్ రెండు టీస్పూన్ల తేనె తీసుకోండి. తేనెలో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉన్నాయి. ఇది మచ్చలు మరియు నల్ల మచ్చలను తొలగించడంలో సహాయపడుతుంది. ఒక టేబుల్ స్పూన్ పాలు మరియు 2 టేబుల్ స్పూన్ల చక్కటి గ్రాన్యులేటెడ్ చక్కెర జోడించండి. ముఖానికి అప్లై చేసి మసాజ్ చేయాలి. దీన్ని 15 నిమిషాల పాటు అలాగే ఉంచి తర్వాత కడిగేయాలి. ఇది మచ్చలకు బాగా పనిచేస్తుంది. స్ట్రాబెర్రీ యోగర్ట్ స్క్రబ్ అరకప్పు స్ట్రాబెర్రీలను మెత్తగా చేసి దానికి ఒక కప్పు పెరుగు కలపండి. స్ట్రాబెర్రీలలో సాలిసిలిక్ యాసిడ్ ఉంటుంది, ఇది హైపర్పిగ్మెంటేషన్ మరియు డార్క్ స్పాట్‌లను తగ్గిస్తుంది. బాగా కలుపు. గోరువెచ్చని నీటితో కడిగే ముందు ముఖాన్ని సున్నితంగా మసాజ్ చేసి 15 నిమిషాల పాటు అలాగే ఉంచండి. ఈ స్క్రబ్ బ్రేక్‌అవుట్‌లతో పోరాడుతుంది

నినాదం నిఖార్సైన జర్నలిజం మార్కెట్

తొలిరోజే ఐపీవో ధమాకా లాభాలు.. చిన్న ఐపీవో పెద్ద లిస్టింగ్ గెయిన్స్..

DEEM
ROLL-TECH
LIMITED

ఫిబ్రవరి నెల దాదాపు ముగింపుకు వచ్చిన సమయంలో నేడు దేశీయ స్టాక్ మార్కెట్లలోకి ఒక ఐపీవో అడుగుపెట్టింది. కొత్త వారం వచ్చిన ఐపీవో తొలిరోజే ఇన్వెస్టర్లకు ఊహించని లాభాలను తెచ్చిపెట్టింది. ఇప్పుడు మనం మాట్లాడుకోబోతున్నది ఎస్ఎమ్ఈ కేటగిరీలో నేడు లిస్ట్ అయిన డీమ్ రోల్ టెక్ కంపెనీ ఐపీవో గురించే. కంపెనీ షేర్లు ఇష్యూ ధర కంటే 55 శాతం ప్రీమియం రేటు వద్ద నేడు ఎన్ఎస్ఈ ఎస్ఎమ్ఈ కేటగిరీలో జాబితా అయ్యాయి. దీంతో స్టాక్ రూ.200 రేటు వద్ద లిస్ట్ అయ్యి సూపర్ రాబడును మ్నెదటి రోజే ఇన్వెస్టర్లకు అందించింది. రిటైల్ ఇన్వెస్టర్ల కోసం ఫిబ్రవరి 20న తెరచుకున్న ఐపీవో ఫిబ్రవరి 22న ముగిసింది. రియల్ సక్సెస్ వాస్తవానికి కంపెనీ ఒక్కో షేరుకు తన ఇష్యూ ప్రైస్ బ్యాండ్ గరిష్ఠ ధరను రూ.129గా నిర్ణయించింది. రిటైల్ ఇన్వెస్టర్ల పెట్టుబడి కోసం కంపెనీ లాట్ పరిమాణాన్ని 1000 షేర్లుగా నిర్ణయించింది. దీంతో పెట్టుబడిదారులు కనీసం రూ.1,29,000 ఇన్వెస్ట్ చేయాల్సి వచ్చింది. తాజా ఐపీవో ద్వారా కంపెనీ మార్కెట్ల నుంచి రూ.29.26 కోట్లను విజయవంతంగా సమీకరించింది. ఇందుకోసం పెట్టుబడిదారులకు 22.69 లక్షల తాజా ఈక్విటీ షేర్లను జారీ చేసింది. డీమ్ రోల్ టెక్ కంపెనీ ప్రమోటర్లు జ్యోతి ప్రసాద్ భట్టాచార్య, దేవ్ జ్యోతి ప్రసాద్ భట్టాచార్య. ఐపీవో ఇష్యూకి ముందు ప్రమోటర్లకు కంపెనీలో 92.18 శాతం వాటాను ఉండగా.. అది ఇప్పుడు 67.12 శాతానికి తగ్గింది. కంపెనీ త్రైమాసిక ఫలితాలను పరిశీలిస్తే.. సెప్టెంబర్ 2023 త్రైమాసికంలో మొత్తం లాభం రూ.371.83 కోట్లుగా నమోదైంది. ఇష్యూ ఓపెన్ అయిఉన్న మూడు రోజుల కాలంలో ఐపీవో 226 సార్లు సబ్‌స్క్రయిబ్ చేయబడింది. చివరి రోజున అంటే ఫిబ్రవరి 22న మొత్తం సబ్‌స్క్రిప్షన్ 256.55 సార్లు అందుకుంది. రిటైల్ కేటగిరీ 180.50 సార్లు సబ్‌స్క్రయిబ్ చేయబడింది.

బ్యాంకు మేనేజర్ ఫ్రాడ్.. రూ.15. కోట్లకు టోకరా..అసలేం జరిగిందంటే..!

आय सी आय सी आय बँक
ICICI Bank
Sherly Road Branc

భారత సంతతి అమెరికన్ మహిళ.. ఐసీఐసీఐ బ్యాంకులో మదుపు చేసిన రూ.13.5 కోట్ల సొమ్మును సంబంధిత బ్యాంక్ మేనేజర్ స్వాహా చేశాడు. వాటిని మోసపూరిత కార్యక్రమాల్లో ఖర్చు చేశాడని శ్వేతా శర్మ బీబీసీకి చెప్పారు. అమెరికాలోని తన బ్యాంకు ఖాతా నుంచి ఐసీఐసీఐ బ్యాంకుకు రూ.13.5 కోట్లు ట్రాన్స్‌ఫర్ చేశానని, వాటిని ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాల్లో పెట్టుబడి పెట్టాలని భావించినట్లు బీబీసీకి శ్వేత శర్మ తెలిపారు. తన భర్తతో కలిసి భారత్‌కు తిరిగొచ్చిన తర్వాత ఫ్రెండ్ ద్వారా సదరు బ్యాంకు మేనేజర్‌ను కలుసుకున్నట్లు చెప్పారు. అమెరికాతో పోలిస్తే భారత్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాల్లో పెట్టుబడి పెట్టడం వల్ల 5.5-6 శాతం వడ్డీ లభిస్తుందని బ్యాంకు మేనేజర్ నమ్మ బలికాడని శ్వేతా శర్మ చెప్పారు. కానీ, నాకు అతడు 'ఫేక్ స్టేట్‌మెంట్లు, నా బ్యాంకు ఖాతా పేరిట ఫేక్ ఈ-మెయల్ ఐడీ నకిలీవి క్రియేట్ చేశాడని, బ్యాంకు నోటిపికేషన్లు ఏమీ రాలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగేండ్ల కాలం (2019 సెప్టెంబర్-2023 డిసెంబర్) మధ్య తమ జీవితమంతా పొదుపు చేసిన రూ.13.5 కోట్లు పొదుపు చేస్తే మెచ్యూరిటీ తేదీ నాటికి రూ.16 కోట్లు అవుతుందని అంచనా వేసినట్లు తెలిపారు. కానీ గత నెలలో మెరుగైన రిటర్న్స్ కోసం పెట్టిన పెట్టుబడుల్లో ఆ మనీ తుడిచి పెట్టుకుపోయిందని అదే బ్యాంకుశాఖ మరో అధికారి చెప్పారని శ్వేతా శర్మ ఆవేదన వ్యక్తం చేశారు. సదరు బ్యాంకు అధికారిని సస్పెండ్ చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఐసీఐసీఐ అధికార ప్రతినిధి చెప్పారు. ఢిల్లీ పోలీసుల ఆర్థిక నేరాల విభాగం (ఈఓడబ్ల్యూ) అధికారులకు ఫిర్యాదు చేశామని, ఢిల్లీ పోలీసు ఆర్థిక నేరాల విభాగం అధికారుల నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని బ్యాంకు అధికారి ప్రతినిధి చెప్పారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకి రిజర్వు బ్యాంక్ షాక్..

దేశంలోని అన్ని బ్యాంకులు, సహకార బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, ఎన్‌బీఎఫ్‌సీలు, ఫిన్‌టెక్ కంపెనీల సమ్మతిని ఆర్‌బీఐ చురుకుగా పర్యవేక్షిస్తోంది. దీనికి ముందు ఫిన్‌టెక్ స్టార్టప్ కంపెనీ పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ ఇటీవల కఠిన చర్యలు తీసుకున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తాజాగా.. నిబంధనలను ఉల్లంఘించినందుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్, సిటీ యూనియన్ బ్యాంకులపై రూ.3 కోట్ల వరకు జరిమానా విధించినట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెల్లడించింది. వివరాల్లోకి వెళితే.. 2014 డిపాజిటర్ ఎడ్యుకేషన్ అవేర్‌నెస్ ఫండ్ స్కీమ్‌కు సంబంధించిన నిబంధనలను ఉల్లంఘించినందుకు రిజర్వు బ్యాంక్ తాజాగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు రూ.2 కోట్ల జరిమానా విధించింది. అదే విధంగా క్రెడిట్ వర్గీకరణ నిబంధనలు కస్టమర్ సైన్స్ విధానాలపై మార్గదర్శకాలను పాటించనందుకు సిటీ యూనియన్ బ్యాంక్‌కు రూ.66 లక్షల జరిమానా విధించబడింది. ఇక చివరగా ప్రభుత్వ యాజమాన్యంలోని కెనరా బ్యాంకుకు రూ.32.30 లక్షల జరిమానా విధించింది. ఒడిశాలోని రూర్కెలాలో ఉన్న ఓషన్ క్యాపిటల్ మార్కెట్స్ అనే ఆర్థిక సంస్థ రెగ్యులేటరీ నిబంధనలను పాటించనందుకు రూ.16 లక్షల జరిమానా విధిస్తున్నట్లు రిజర్వు బ్యాంక్ తాజాగా ప్రకటించింది. అయితే ఈ జరిమానాలు సంస్థలు తమ కస్టమర్లతో జరిపిన లావాదేవీలు మరియు ఆర్థిక లావాదేవీలకు సంబంధించినవి కాదని ఆర్‌బీఐ స్పష్టం చేసింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిబంధనలను పాటించకపోవడంతో గత నెల రోజులుగా తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ నాన్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్, బోర్డు డైరెక్టర్ల పదవి నుంచి పేటీఎం వ్యవస్థాపకుడు విజయ్ శేఖర్ శర్మ సోమవారం రాజీనామా చేశారు. భారతదేశపు మూడవ అతిపెద్ద చెల్లింపు ఆపరేటర్ అయిన పేటీఎం, దాని లావాదేవీలను కొనసాగించడానికి యాక్సిస్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్సీ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యెస్ బ్యాంక్‌లతో జతకట్టాలని యోచిస్తోంది.

నష్టాల్లోనే మొదలై..

లాభాల్లో స్టాక్ మార్కెట్లు..

దేశీయ బెంచ్ సూచీలు మంగళవారం నష్టాల్లో మొదలయ్యాయి. ప్రపంచ మార్కెట్లలోని ప్రతికూల పవనాలు దేశీయ మార్కెట్లపై ప్రభావం పడింది. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ నష్టాల్లో ప్రారంభమైంది. 72,723.53 పాయింట్ల వద్ద ట్రేడింగ్ మొదలైంది. స్టాక్ ఆ తర్వాత కోలుకున్నది. ప్రస్తుతం 35 పాయింట్ల లాభంతో 72,825.13 పాయింట్ల వద్ద ట్రేడవుతున్నది. ఇవాళ ఇప్పటి వరకు 72,660.13 పాయింట్ల కనిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. 72,839.67 పాయింట్ల గరిష్ఠానికి చేరుకున్నది. నిఫ్టీ సైతం నష్టాల్లోనే మొదలైంది. 20.15 పాయింట్ల లాభంతో 22,124.75 పాయింట్ల వద్ద కొనసాగుతున్నది. టీసీఎస్, గ్రాసిమ్, ఐచర్ మోటార్స్, సిప్లా, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ లాభాల్లో కొనసాగుతుండగా.. ఓఎన్‌జీసీ, యూపీఎల్, బజాజ్ ఫైనాన్స్, యాక్సిస్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు నష్టాల్లో కొనసాగుతున్నాయి. మరో వైపు ఆసియా మార్కెట్లు సైతం నష్టాల్లోనే కొనసాగుతున్నాయి.

మరో టాటా ఐపీవో!.. 16000 కోట్ల నిధుల సమీకరణే లక్ష్యం

పబ్లిక్ ఇష్యూకు రాబోతున్న టీపీఈఎం
రూ.16,000 కోట్ల నిధుల సమీకరణే లక్ష్యం



న్యూఢిల్లీ, : తమ ఎలక్ట్రిక్ వాహన (ఈవీ) విభాగాన్ని సైతం దేశీయ స్టాక్ మార్కెట్లలోకి ప్రవేశ పెట్టాలని టాటా గ్రూప్ యోచిస్తున్నది. టాటా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ లిమిటెడ్ (టీపీఈఎం)ను వచ్చే 12-18 నెలల్లో పబ్లిక్ ఇష్యూకు తీసుకురావాలని భావిస్తున్నట్టు సమాచారం. 1-2 బిలియన్ డాలర్ల (గరిష్ఠంగా రూ.16,300 కోట్లు) నిధుల సమీకరణే లక్ష్యంగా ఈ ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీవో) రావచ్చని చెప్తున్నారు. అయితే దేశంలో ఈవీల మార్కెట్‌నుబట్టి, కంపెనీ ఈవీలకున్న గిరాకీ ఆధారంగా దీనిపై స్పష్టత వచ్చే వీలుందన్న అంచనాలు వినిపిస్తున్నాయి. ఈ ఐపీవో సొమ్మును సంస్థ విస్తరణకు పెట్టుబడిగా వినియోగించనున్నారు. ఇక ఇప్పటికే టాటా గ్రూప్‌నకు చెందిన అనేక కంపెనీలు భారతీయ స్టాక్ మార్కెట్లలో ట్రేడ్ అవుతున్న విషయం తెలిసిందే. టీసీఎస్, టాటా మోటర్స్, టాటా పవర్, టాటా స్టీల్, టాటా కెమికల్స్, టైటాన్ ఇలా ఎన్నో ఉన్నాయి. డిమాండ్ ఎక్కువే.. టాటా మోటర్స్ అనుబంధ విభాగమే టీపీఈఎం. పన్నులపై రాయితీలను అందిస్తుండటంతో ఎక్కువమంది వీటి కొనుగోలుకు ముందుకొస్తున్నారు. తెలంగాణలో అప్పటి కేసీఆర్ ప్రభుత్వం కూడా ఈవీల వినియోగానికి తమ వంతుగా మద్దతునిచ్చిన సంగతి విదితమే. 10 మాడళ్లు.. దేశీయ విద్యుత్తు వాహన మార్కెట్‌లో తమకున్న అగ్రస్థానాన్ని నిలబెట్టుకోవాలని చూస్తున్న టాటా మోటర్స్.. వచ్చే 3-4 ఏండ్లలో సంస్థ పోర్ట్‌ఫోలియోలో 10 ఎలక్ట్రిక్ కార్లుండాలని భావిస్తున్నది. ఈ క్రమంలోనే మరిన్ని మాడళ్ల ఆవిష్కరణకు సిద్ధమవుతున్నది. అలాగే మార్కెట్‌లో ప్రత్యర్థి సంస్థల నుంచి వస్తున్న పోటీని తట్టుకోవడానికి వాహన ధరల్నీ తగ్గిస్తూ వ్యూహాత్మకంగా ముందుకెళ్తున్నది. ఇటీవలే కోమెట్ మాడల్ ధరను ఎంజీ సంస్థ తగ్గించడంతో.. టియాగో ఈవీ ధర కూడా రూ.7.9 లక్షల నుంచి మొదలవుతున్నది. నెక్సాన్‌పై రూ.1.2 లక్షల వరకు, టియాగోపై రూ.70,000ల వరకు తగ్గింపును సంస్థ ఇచ్చింది.

పెద్దల అహం-పేదోడికి సంకటం..!

కొమరం భీమ్ ఆసిఫాబాద్, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్)
కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ఎదుట సుమారు 40 సంవత్సరాలుగా సాంబు అనే వ్యక్తి టీ స్టాల్ నిర్వహిస్తున్నాడు. ఇ న్ని రోజులపాటు ఎటువంటి ఇబ్బందులు లేకుండా టీ స్టాల్ ను నిర్వహించాడు. కాగా ఈ టీ స్టాల్ కు కొద్ది దూరంలోనే జిల్లా పోలీస్ కార్యాలయం నిర్మించి, ప్రారంభించారు. జిల్లా కేంద్రం కావడంతో టీ స్టాల్కు వచ్చే వారి సంఖ్య పెరిగింది. రద్దీగా ఉంటుంది. టీ తాగడానికి వచ్చేవారు తమ మోటార్ బైక్లను టీ స్టాల్ ముందే పార్కింగ్ చేస్తున్నారు. ఇదే టీ స్టాల్ ముందు జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ ప్రతిరోజు ఉదయం వాకింగ్ చేస్తారు. టీ స్టాల్ వద్ద ఉదయం నుండే రద్దీ ఉండడంతో టీ స్టాల్ తొలగించాలని జిల్లా ఎస్పీ మౌకిక ఆదేశాలు జారీ చేశారు. అయితే గతంలో ఈ టీ స్టాల్ పై తాహాసిల్దార్ కు అప్పటి సబ్ కలెక్టర్ లకు కొంత మంది ఫిర్యాదులు చేశారు. అప్పటి సబ్ కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ స్వయంగా తానే ఆ టీ స్టాల్ వద్దకు వచ్చి పరిశీలించి ఫిర్యాదులపై విచారణ జరిపారు. టీ స్టాల్ నిర్వాహకుడికి ఇదే జీవనాధారం అని తెలుసుకొని జీవో నెంబర్ 59 కింద ఆ స్థలాన్ని క్రమబద్ధిన్చుకోమని సూచించారు. మానవీయ కోణంలో ఓ పేదవాడి జీవనోపాధి కోల్పోకుండా చట్టప్ర కారం ఆ స్థలంలో టీ స్టాల్ నిర్వహించుకొనుటకు ఆదేశాలు ఇచ్చారు. ఆర్ టీ స్టాల్ స్థలంను క్రమబద్ధించుకొని ఆ స్థలంలో నూతనంగా షెడ్డు నిర్మించుకొని టీస్టాల్ ప్రారంభించాడు. ప్రారంభించిన మరునాడు సెక్యూరిటీ సమస్య అంటూ జిల్లా ఎస్పీ షెడ్డు ని మూసి వేయించాడు. పాత స్థలంలోనే టీస్టాల్ నిర్వహిస్తున్నాడు.కానీ టి స్టాల్ వద్ద ఇద్దరు పోలీస్ కానిస్టేబుల్స్ విధులు నిర్వహిస్తున్నారు.అక్కడికి వచ్చే మోటార్ బైక్ లకు ఫైన్ లు వేస్తున్నారు.దాంతో టి స్టాల్ వద్దకు రావడానికి వినియోగదారులు భయపడుతున్నారు.టి స్టాల్ నిర్వాహకుడి కి నష్టం కలిగిస్తున్నది. టీ స్టాల్ వ్యాపారం కొనసాగక ఇబ్బందులకు గురవుతున్నారు.ఈ విషయం పట్ల ఆందోళనకు గురైన టి స్టాల్ నిర్వాహకుడు,అధికార పార్టీ నాయకులను కలసి తన జీవనోపాధి కి ఇబ్బంది ఎదురౌతుందన్న విషయం వారికి తెలిపాడు.జిల్లా ఎస్పీ లాంటి ఉన్నతాధికారి ,తన లాంటి అర్భకుడిని లక్ష్యంగా చేసుకొని సెక్యూరిటీ అంటూ పొట్టకొడుతున్నరని అవేదన వ్యక్తం చేశాడు.స్థానిక అధికార పార్టీ నాయకులు ఎటువంటి హామీ ఇవ్వకపోవడంతో,స్థానిక బి.అర్ .ఎస్ .ఎమ్మెల్యే కోవా లక్ష్మి కి మొరపెట్టుకున్నాడు.టి స్టాల్ నిర్వహణ విషయమై జిల్లా ఎస్పీ కి ఫోన్ చేసి చెప్పడానికి ప్రయత్నించారు.బిజీ పనుల వలన ఎమ్మెల్యే ఫోన్ కు సమాధానం ఇవ్వలేదని సమాచారం. కాగా మంగళవారం రోజున టి స్టాల్ ముందు నుండి అటుగా వెళ్తు , ఎమ్మెల్యే కోవా లక్ష్మి అక్కడ అగారు.టి స్టాల్ నిర్వాహకుడి కుమారులు ఎమ్మెల్యే దగ్గరికి వెళ్లి అక్కడ విధులు నిర్వహిస్తూ,అధికారుల ఆదేశాల మేరకు పోలీస్ కానిస్టేబుల్ మోటార్ బైక్ ల ఫోటోలు తిస్తు,ఫైన్ లు వేస్తున్నా విషయం తెలియజేశారు. ఆ కానిస్టేబుల్ ను పిలిచి ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు.గతంలో తాను ఎమ్మెల్యే గా ఉన్నపుడు ఈ జిల్లా పోలీస్ కార్యాలయం ప్రజలకు అందుబాటులో ఉంటుందని ఇక్కడ స్థలం ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఇలా సామన్యులకు ఇబ్బంది ఎదురవుతుందని అనుకుంటే , ఊరి బయట స్థలం కేటాయించే వాళ్ళామని అన్నారు.టి స్టాల్ గత 40 సం"లుగా నడుపుతున్నారని ,అతని పొట్టకొట్టకుడదని అన్నారు.కాదు కూడదు సెక్యూరిటీ సమస్య అంటూ ఇబ్బంది పెడితే తాను ఇక్కడే ధర్నా చేస్తానని హెచ్చరించారు.హైదరాబాద్ లో కుమారి ఆంటీ లాంటి సంఘటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మానవీయ కోణంలో ఆలోచించి కుమారి ఆంటీ వ్యాపారం కొనసాగనిచ్చారు.ఇక్కడ మాత్రం పెద్దల అహం పేదోడి జీవనోపాధిని దెబ్బతీస్తున్నాది.పెద్దలకు ఒక న్యాయం పేదలకు ఇంకో న్యాయమా అని స్థానికులు అంటున్నారు.

స్పోర్ట్స్ పాఠశాలలో 5వ తరగతి ప్రవేశం కొరకు దరఖాస్తుల ఆహ్వానం

పెద్దపల్లి, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్)
స్పోర్ట్స్ పాఠశాలలో 5వ తరగతి ప్రవేశం కోసం ఆసక్తి గల గిరిజన బాల, బాలికలు తమ దరఖాస్తులను జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి, కరీంనగర్ కార్యాలయంలో సమర్పించాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి పి.నతానియల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజన సంక్షేమ శాఖ అర్హత గల గిరిజన విద్యార్థిని, విద్యార్థులను వాటర్ స్పోర్ట్స్ అకాడమీ బోయిన్ పల్లి, హైదరాబాద్, మోడల్ స్పోర్ట్స్ పాఠశాల జాతర్ల బాలుర (ఆదిలాబాద్ జిల్లా), కిన్నెరసాని బాలుర (బి.డి. కొత్తగూడెం జిల్లా), ఉట్నూర్ బాలుర (ఆదిలాబాద్ జిల్లా), కొత్తగూడ బాలుర (మహబూబాబాద్ జిల్లా). ఆసిఫాబాద్ బాలికలు (కె. బి ఆసిఫాబాద్ జిల్లా), కాచనపల్లి బాలికలు (బి.డి. కొత్తగూడెం జిల్లా) పాఠశాలలలో 2024-25 సంవత్సరమునకు గాను 5వ తరగతి లో ప్రవేశాల కొరకు ధరఖాస్తుల స్వీకరిస్తుందని తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని ఆసక్తి గల గిరిజన బాల, బాలికలు తమ దరఖాస్తులు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి, కరీంనగర్ కార్యాలయ పని వేళల్లో సమర్పించాలని, విద్యార్థుల వయస్సు 2024 ఆగస్టు 31 నాటికి (9) నుండి (11) సంవత్సరాల లోపుఉండాలని , జిల్లా స్థాయి కమీటి ద్వార దేహ దారుడ్య పరీక్షల అనంతరం ఎంపిక చేయబడుతుందని, కరీంనగర్ జిల్లాలో మార్చి 4 నుంచి 6 వరకు ఎంపిక ప్రక్రియ ఉంటుందని, ఇతర వివరాలకు ఫోన్ నెంబర్ 9059175379 నందు సంప్రదించాలని పి.నతానియల్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

బెల్లంపల్లిలో బాడీ బిల్డింగ్ పోటీలు

మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్)
బెల్లంపల్లి పట్టణంలో మార్చి 3న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బాడీ బిల్డింగ్ పోటీలను నిర్వహిస్తున్నట్లు బెల్లంపల్లి స్కై జిమ్ నిర్వాహకులు పన్నాల సదానందం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ పోటీల్లో మిస్టర్ ఐరన్ మ్యాన్(ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా),మిస్టర్ బెల్లంపల్లి పోటీలను స్థానిక నెంబర్ 2 గ్రౌండ్స్ లో నిర్వహించనున్నట్లు అయన తెలిపారు.ఆసక్తి గల క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొనవచ్చుని ఆయన తెలిపారు.వివరాలకు 9059540130 సెల్ నెంబర్ లో సంప్రదించాలని అయన కోరారు.

అమ్మ ఒడి ఆధ్వర్యంలో అన్నదానం

మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్)
అమ్మ ఒడి ఎన్ జి ఒ అన్నదాత ప్రాజెక్టు,టెక్నో డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని చౌరస్తా వద్ద మంగళవారం అన్నదాన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.దాతలు చందుపట్ల చంద్రయ్య,రాజేశ్వరి లు చందుపట్ల అరుణ జ్ఞాపకార్థం భర్త చందుపట్ల సమ్మయ్య కుటుంబ సభ్యులు ఈ అన్నదాన కార్యక్రమం విజయవంతం చేశారు.బెల్లంపల్లి పట్టణంలో కాంట చౌరస్తాలోని యాచకులకు, నిరుపేదలకు ,కూలీలకు, బాటసారులు సుమారు 200మందికి అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవస్థాపకులు అజ్మీరా మోహన్,జిల్లా బ్రాంచ్ మేనేజర్,టెక్నో డాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ హనుమాండ్ల మధుకర్, సభ్యులు హనుమాండ్ల సువర్ణ,నారాయణ,యండి యూసఫ్, చందుపట్ల లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు

ఇంటర్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

- **ఫిబ్రవరి 28 నుంచి మార్చి 16 వరకు ఇంటర్ పరీక్షలు**
- **జిల్లాలో 24 పరీక్ష కేంద్రాల ఏర్పాటు**
- **జిల్లా ఇంటర్మీడియట్ జిల్లా నోడల్ అధికారి కల్పన**

పెద్దపల్లి, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్)
జిల్లాలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 28 నుండి మార్చి 16 వరకు జరగనున్న ఇంటర్ పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని అన్నారు. జిల్లాలో 5213 మంది ఫస్ట్ ఇయర్ విద్యార్థులు, 5891 మంది సెకండ్ ఇయర్ విద్యార్థులు మొత్తం11,104 మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలకు హాజరవుతున్నారని, వీరి కోసం 24 పరీక్షా కేంద్రాల్లో ఏర్పాటు చేశామని, వీటిలో 16 ప్రభుత్వ, 8 ప్రైవేటు జూనియర్ కళాశాలలు ఉన్నాయని తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్ పరీక్షలు జరుగుతాయని, ఒక్క నిమిషం ఆలస్యమైనా విద్యార్థులను పరీక్షా కేంద్రాలకు అనుమతించమని, ప్రతి పరీక్ష కేంద్రానికి ఒక చీఫ్ సూపరింటెండెంట్, ఒక డిపార్ట్మెంట్ ఆఫీసర్లు నియమించామని , పరీక్షా కేంద్రాలను పర్యవేక్షించడానికి ఒక ఫ్లయింగ్ స్క్వాడ్, నాలుగు సిట్టింగ్ స్క్వాడ్ , జిల్లా పరీక్షల కమిటీ బృందం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

ప్రతి పరీక్ష కేంద్రంలో అవసరమైన వసతులను సమకూర్చడం జరిగిందని, పరీక్షా కేంద్రాల్లో మంచినీటి సౌకర్యం, విద్యుత్ సౌకర్యం, టాయిలెట్ సౌకర్యం, సీసీ కెమెరాలు, ఫ్యాన్స్, లైట్స్ ఏర్పాటు చేశామని, ప్రతి పరీక్షా కేంద్రంలో ప్రశ్నా పత్రాలను తెరిచే ప్రదేశాల్లో సీసీ కెమెరాలు అమర్చడం జరిగిందని అన్నారు. విద్యార్థులు సులభంగా పరీక్ష కేంద్రాన్ని చేరుకోవడానికి సెంటర్ లోకేషన్ యాప్ ని ఏర్పాటు చేశామని, ప్రైవేట్ యాజమాన్యాలు హాల్ టికెట్లను ఇవ్వని సందర్భంలో ఇంటర్మీడియట్ బోర్డు వెబ్సైట్లో హాల్ టికెట్లు ఉంచడం జరిగిందని, విద్యార్థులు వీటిని డౌన్లోడ్ చేసుకొని నేరుగా పరీక్షా కేంద్రానికి హాజరు కావచ్చునని, వీటి పైన ప్రిన్సిపల్ సంతకం లేకపోయినా అనుమతిస్తారని అన్నారు.విద్యార్థులందరూ సకాలంలో అనగా 8 గంటలకే పరీక్షా కేంద్రానికి చేరుకొని ప్రశాంతంగా పరీక్షల్ని రాయాలని పెద్దపల్లి ఇంటర్మీడియట్ విద్యాధికారి కల్పన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

భవిష్యత్తు నిధి ప్రయోజనాలు తెలియజేయడానికే నిధి ఆప్కే నిఖత్

- **పెద్దపల్లి జిల్లా ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ ఏనుగు మోహన్ రెడ్డి**

సుల్తానాబాద్, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్)
ఉద్యోగుల భవిష్యత్తునిధి ప్రయోజనాలు,లాభాలు తెలియజేయడానికే నిధి ఆప్కే నిఖత్ కార్య క్రమం చేపట్టడం జరిగింది అని పెద్దపల్లి జిల్లా నో డల్ అధికారి,ఎన్ ఫోర్స్మెంట్ అధికారి ఏనుగు మోహన్ రెడ్డి స్పష్టం చేశారు.ఈ మేరకు మండ ల కేంద్రంలో మంగళవారం సుల్తానాబాద్ రైస్ మిల్ పారిశ్రామిక ప్రాంతంలో పెద్దపల్లి జిల్లా ఎన్ ఫోర్స్ మెంట్ అధికారి ఏనుగు మోహన్ రెడ్డి, శ్రీ కాంత్ రెడ్డి సీనియర్ అసి స్టెంట్ ఎన్ ఫోర్స్ మెం ట్ అధికారి ఆధ్వర్యంలో రైస్ మిల్ కార్మికుల స మస్యలపైన రైస్ మిల్ అసోసియేషన్ వద్ద పీఎ ఫ్ సమస్యలపై అవగాహన సదస్సు నిర్వహించా రు.ఈ సందర్భంగా 1952 పిఎఫ్ స్కీం,1971 ఫె న్షన్ స్కీం,1976 ఎంప్లాయిస్ లింక్డ్ ఇన్సూరెన్స్ స్కీం,1995 పెన్షన్ స్కీం కింద యజమానులు స కాలంలో పిఎఫ్ చెల్లింపులపై అవగాహన కల్పిం చారు.అనంతరం కేవైసీ ఇన్ఫర్మేషన్,తదితర పి ఎఫ్. అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షులు ఎర్రవెల్లి పు రుషోత్తం రావు, కార్యదర్శి జయపాల్ రెడ్డి, జిల్లా అధ్యక్షు లు తిరుపతి రెడ్డి, సిఐటియు పెద్దపల్లి జిల్లా సహాయ కార్య దర్శి తాంద్రఅంజయ్య, సిఐటియు మండల రైస్ మిల్ గుమస్తాల సంఘం అధ్యక్షులుమాతంగిరాయమల్లు,హరికిషన్, బండారి రమేష్, వల్సరాజమౌళి, నారాయణ, రాజు, రవి, శీను,స్వామి,సంపత్,ప్రశాంత్ కార్మికులు పాల్గొన్నారు.

క్రీడలకు సింగరేణి అధిక ప్రాధాన్యం

రామగిరి, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్)
సింగరేణి సంస్థ క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇస్తుందని ఆర్జీ-3 జీఎం ఎన్. సుధాకర రావు అన్నారు. రామగుండం -3 అండ్ అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ అధ్వర్యంలో 2022-23 ఆర్థిక సంవ్సరానికి గాను ఏరియా స్థాయిలో నిర్వహించిన వివిధ క్రీడలలో విజేతలుగా నిలిచి రీజియన్ స్థాయి క్రీడలలో పాల్గొన్న వివిధ గనులు, విభాగాలకు చెందిన క్రీడా కారులకు మంగళవారం జీఎం కార్యాలయ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో క్రీడా దుస్తులను అర్జీ -3 జీఎం ఎన్. సుధాకర రావు పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ క్రీడాకారులకు కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని, కోల్ ఇండియా స్థాయిలో రాణించి సంస్థ పేరును ఉన్నత స్థాయిలో నిలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎ.ఐ.టి.యు.సి బ్రాంచ్ సెక్రటరీ ఎం.ఆర్.సి. రెడ్డి, ఐ.ఎన్.టి.యు.సి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి, ఏరియా అధికారుల సంఘం అధ్యక్షుడు సి.హెచ్.వెంకట రమణ, ఎస్.వో.టు. జీఎం జి. రఘు పతి, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, డి. వై.పి.ఎం గుర్రం శ్రీహరి, స్పోర్ట్స్ గౌరవ కార్యదర్శి వి.సునీల్ ప్రసాద్, స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ బి.వెంకటేశ్వర్లు లతో పాటు ఇతర అధికారులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఒత్తిడిని అధిగమిస్తే విజయం తథ్యం

సిర్పూర్, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్)
పోలీసులు-మీకోసం కార్యక్రమంలో భాగంగా మంగళవారం సిర్పూర్ (టి) మండలం లోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలుర పాఠశాలలో పదో తరగతి పరీక్షలు రాస్తున్న మండలం లోని విద్యార్థినీ- విద్యార్థులకు జిల్లా ఎస్పీ కె సురేష్ కుమార్ ఐపిఎస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు పరీక్ష సామగ్రి ని అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ కె సురేష్ కుమార్ ఐపిఎస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ... కృషి, తపన, పట్టుదల, సమయపాలన విజయానికి ముఖ్య సూత్రాలు అవుతాయని అన్నారు. ఎక్కడో మారుమూల గ్రామంలో పుట్టిన తాను కనీసం బస్ సౌకర్యం కూడా లేని ఊరి నుంచి మూడు కిలోమీటర్లు నడిచి వెళ్ళి చదివానని, ఆ పట్టుదలతో ఇప్పుడు మన జిల్లాకు ఎస్పీ గా చేస్తున్నానని అన్నారు. దీనంతటికీ చదువే ప్రధాన కారణమని పేర్కొన్నారు. చదువు జ్ఞానాన్ని పెంచుతుందని అన్నారు. ప్రతీ ఒక్కరూ గొప్ప లక్ష్య సాధనకై ఆలోచన చేయాలన్నారు. లక్ష్యం సాధించడానికి ఒత్తిడిని అధిగమించి ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు. తన మీద తనకు నమ్మకం ఏర్పడ్డప్పుడే అనుకున్నది సాధంచకలుగుతారు అని ఉద్బోధించారు. ప్రశాంత చిత్తం పరీక్షల్లో విజయానికి నాంది పలుకుతుందని అన్నారు. ఎటువంటి భయం, ఒత్తిడి లేకుండా, ధైర్యంగా పరీక్షలు రాయాలని సూచించారు. విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. అనంతరం సుమారు 575 మంది విద్యార్థులకు పరీక్షల మెటీరియల్ అయిన పరీక్ష ప్యాడ్, కాంపాస్ బాక్స్, పెన్నులు అందించి, ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈ కార్యక్రమంలో కాగాజ్ నగర్ డిఎస్పీ కరుణాకర్, కౌటల సిఐ సాదిక్ పాషా, సిర్పూర్ (టి) ఎస్ఐ దీకొండ రమేశ్, సోషల్ వెల్ఫేర్ స్కూల్ ప్రిన్సిపల్స్, తదితరులు పాల్గొన్నారు.

కౌటాల పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

సిర్పూర్, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్)
కౌటాల పోలీస్ స్టేషన్ను మంగళవారం కొముురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కే.సురేష్ కుమార్ ఐపిఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ రికార్డులను, స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల ఫిర్యాదులపై సత్వరమే స్పందించాలని అన్నారు. మండలంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గ్రామాల్లో సిసి కెమెరాల ఏర్పాటుపై గ్రామస్తులకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ఆర్థిక, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అనంతరం రిసెప్షన్, లాకప్, మెన్ బ్యారక్, టెక్నికల్ రూంలను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. పోలీస్ సిబ్బంది యొక్క విధులు మరియు వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాగాజ్ నగర్ డీఎస్పీ కరుణాకర్, కౌటాల సిఐ సాదిక్ పాషా, కౌటాల ఎస్సై మధుకర్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రెండు గ్యారెంటీల ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే విజ్జన్న

సుల్తానాబాద్, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్)
తెలంగాణ సచివాలయంలో మరో రెండు గ్యారంటీల అమలుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శ్రీకా రంచుట్టారు. ఈ మేరకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్,5 వందలలకే గ్యాస్ సిలిండర్ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రే వంత్ రెడ్డితో పెద్దపల్లిఎమ్మెల్యే చింతకుంట విజ యరమణరావు,రాష్ట్ర మంత్రులు పాల్గొన్నారు.

ఎస్ఎస్సీ పరీక్షలు ఉజ్వల భవిష్యత్తుకు మైలురాయి

సుల్తానాబాద్, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్)
పదవతరగతి పరీక్షలు విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తుంది అని మానసిక వై ద్యురాలు సాద్వి మైతిలి,ఎన్ సి డి కౌన్సిలర్ న రేష్ లు సూచించారు.ఈ మేరకు ప్రభుత్వ ఆసు పత్రి సూపరిండెంట్ డాక్టర్ రమాదేవి ఆదేశాల మేరకు మంగళవారం జడ్పీహెచ్ఎస్ పాఠశాల లో పదవ తరగతి విద్యార్థులకు మానసిక ఒత్తిడి తగ్గించడానికి అవగాహన సదస్సు నిర్వహిం చారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు ఉ జ్వల భవిష్యత్తు కోసంసహాయపడతాయని, చదువుతోపాటు సమయ పాలన,పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యమే అని అన్నారు. అదేవిధంగా 9, 10 వ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు మాన సిక ఒత్తిడిని తగ్గించి,మనోధైర్యంకల్పించారు. పరీక్షలు రాసేటప్పుడు ఒత్తిడికి గురికాకుండా ఉం డడానికి పలు సూచనలను తెలిపారు.ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శార ద తోపాటు పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థు లు పాల్గొన్నారు.

సెంట్రల్ లో ఔర్ ఏక్ బార్ మోదీ సర్కార్

- **మోదీ మూడోసారి ప్రధాని కావాలని మాతంగి హనుమయ్య పాదయాత్ర**

పెద్దపల్లి, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్)

దేశంలో మరొకసారి నరేంద్ర మోడీ ప్రభుత్వం హైట్రిక్ కొట్టబోతుందని బిజెపి దళిత నేత మాతంగి హనుమయ్య పేర్కొన్నారు. భారత ప్రధానిగా నరేంద్ర మోడీ అఖండ విజయం సాధించాలని కోరుతూ పాదయాత్ర చేపట్టారు. మంగళవారం పెద్దపల్లి పరిధిలోకి పాదయాత్ర చేరుకున్న సందర్భంగా బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హనుమయ్య మాట్లాడుతూ నరేంద్ర మోడీ యువ సంఘటన ఆధ్వర్యంలో పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో పాదయాత్ర చేస్తున్నట్లు తెలిపారు. భారత కీర్తి పతకాన్ని విశ్వ వాప్తం చేసిన మోడీని ప్రధానిగా చేయడంలో ప్రతి ఒక్కరు తమ భాగ్యస్వామ్యాన్ని అందించాలని ఈ సందర్భంగా హనుమయ్య కోరారు. బిజెపి పార్టీ తనకు అవకాశం ఇస్తే పెద్దపల్లి పార్లమెంట్ స్థానం నుండి పోటీ చేస్తానని ఆయన ప్రకటించారు.

నినాదం
నిఖార్సైన జర్నలిజం

బుధవారం ⁝ తెలంగాణ
28-2- 2024
www.ninadam.co.in

నరకయాతన

- రోడ్డు నిర్మాణం ఎప్పుడు పూర్తయ్యేనా...?
- ఆగిన కోదాడ- వాయిల సింగారం రోడ్డు పనులు...
- రోడ్డు నిర్మాణం కోసం ఎదురుచూస్తున్న సుమారు 20 గ్రామాల ప్రజలు
- మట్టి పోసి కంకర వేసి నిలిపివేసిన పనులు
- రోడ్డుపై దుమ్ము ధూళి లేస్తుండడంతో నరకయాతన పడుతున్న ప్రయాణికులు..

కోదాడ, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్): దేవుడు వరమిచ్చినా పూజారి కనికరించలేదు అన్న చందాన మారింది అనంతగిరి మండల వాయిల సింగారం తో సుమారు 20 గ్రామాల పరిస్థితి పరిస్థితి. వాయిల సింగారం తో పాటు పలు గ్రామాల ప్రజలు పనుల నిమిత్తం కోదాడ పట్టణానికి వెళ్లాలన్న, రహదారి పూర్తిగా దెబ్బతిని ప్రయాణికులకు ఆయా గ్రామాల ప్రజలకు ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడుతున్నాయి . రహదారి ఎక్కడ ఆక్కడ గుంతలు తేలి, రాళ్లు తేలి ఉండడంతో రహదారి నిర్మాణం జరపాలని గత కొన్ని సంవత్సరాలుగా అధికారుల చుట్టూ పాలకుల చుట్టూ తిరిగారు. ఏట్టకేలకు గత ప్రభుత్వంలో కోదాడ నుండి వాయిల సింగారం గ్రామం రహదారి వరకు మెయింటినెన్స్ రూరల్ రోడ్స్ ఫండ్స్ నుండి సుమారు 2 కోట్లతో మేర వ్యయంతో నిర్మాణానికి మోక్షం లభించడంతో ప్రజలు ఇక తమకు రవాణా కష్టాలు తీరిపోయినట్లే అని సంబర పడ్డారు. దానికి అనుగుణంగా 12 నెలల క్రితం నిర్మాణం కోసం పనులు ప్రారంభించారు. ఆ తర్వాత నిర్మాణ పనులు మొదలయ్యాయే కానీ ఇప్పటికీ రోడ్డు నిర్మాణం పూర్తి కాకపోవడంతో ప్రజలకు నిరాశే ఎదురవుతోంది.

కాంట్రాక్టర్ అలసత్వం.. ప్రయాణం నరకప్రాయం... రోడ్డు నిర్మాణ పనులు చక చక ప్రారంభం కావడంతో ఇక త్వరలోనే పనులు పూర్తి అవుతాయని ప్రజలు ఆశగా ఎదురు చూశారు. . కానీ ఒక అడుగు ముందుకు వేస్తే పది అడుగులు వెనక్కి అన్నట్లుగా మారింది రోడ్డు నిర్మాణ పనులు. రోడ్డు తవ్వి మట్టి పోసి, కంకర వేసి ఆపారు. అక్కడినుంచి ఒక్క అడుగు కూడా ముందుకే కదల్లేదు పనులు. దీంతో ప్రజలకు ఏం జరిగిందో అర్థం కాక నాయకుల చుట్టూ మళ్ళీ తిరగడం ప్రారంభించారు..కాంట్రాక్టర్ నిర్మాణ పనులు ఆపేసి 12 నెలలకు పైన అయ్యింది. పైగా ఇప్పటివరకు వేసిన కంకర రోడ్డు పైన రోజు నీటిని కొట్టడం వల్ల ఆ రోడ్డు కాస్త గుంతలమయం అయింది. దీంతో ఆ రోడ్డు మీద ప్రయాణం ఎప్పటిలానే మారింది. రోడ్డు నిర్మాణం అవుతుంది అని సంతోషపడాల?? లేదా వేస్తున్న కొత్త రోడ్డు గుంతలు మాయం అయి ప్రయాణం ఇబ్బంది అవుతుంది అని బాధపడాల?? అని అయోమయ పరిస్థితిలో ప్రజలు ఉన్నారు. ప్రస్తుతం దుమ్ముదులి లేస్తూ ఉండడంతో అటువైపుగా వచ్చే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.

ఎడతెరిపి లేకుండా తిరుగుతున్న మున్సిపాలిటీ వాహనాలు... అసలే రోడ్డు లేక ఇబ్బందులు పడుతున్న సింగారం, వెంకట్రాపురం గోల్ తండా గ్రామాల ప్రజలకు మరో సమస్యగా మున్సిపాలిటీ డంపింగ్ యార్డ్ మారింది. వెంకటాపురం గ్రామ శివారులో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడంతో ఈ డంపింగ్ యార్డ్ తీసేయాలని గతంలో అనేక మార్లు ప్రజలు ధర్నాలు చేశారు అయినప్పటికీ ఎటువంటి ఫలితం లేదు. ఈ రహదారి గుండానే నిత్యం మున్సిపాలిటీ వాహనాలు తిరుగుతూ ఉండడంతో దుమ్ముదులి లేచి ద్విచక్ర వాహనాల దారులపై కండ్లల్లో పడి ప్రతి రోజు నరకం చూస్తున్నామని వాపోతున్నారు. మున్సిపాలిటీ వాహనాలలో తీసుకొస్తున్న చెత్త కూడా రహదారిపై ఎక్కడపడితే అక్కడ పడుతూ ఉండడంతో దుర్వాసనతో ప్రజలు హరిగోశపడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి త్వరితగతిన రోడ్డు నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలి...

- భరత్, వాయిల సింగారం గ్రామస్తుడు

కోదాడలోని వాయల సింగారం రోడ్డు పూర్తిగా దెబ్బ తినడంతో అధికారులు తాత్కాలికంగా కంకరపై డస్ట్ పోసి వదిలేశారు. దీంతో వాహనదారులు, కాలినడకన వెళ్లే వారిపై రాళ్లు ఎగిరి పడుతున్నాయి. విపరీతంగా దుమ్ము లేచి అసౌకర్యానికి గురవుతున్నాం.. అధికారులు దృష్టి సారించి పూర్తిస్థాయిలో రోడ్డు నిర్మాణం చేయాలి.

త్వరలోనే పనులు మొదలుపెడతాం...

- పంచాయత్ రాజ్ ఏఈ, హర్ష

అతి త్వరలోనే మళ్లీ పనులు మొదలు పెడతాం. కాంట్రాక్టర్ కు ఇప్పటికే నోటీసులు జారీ చేశాం. స్థానిక ఎంపీపీ సైతం ఇదే విషయం మా దృష్టికి ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. కాంట్రాక్టర్ కూడా పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశాలు ఇచ్చాం.

నేను ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటా

- దమ్ముంటే నా సవాల్‌కు సిద్ధమా - మంత్రి పొన్నం ప్రభాకర్‌కు బండి సంజయ్ కుమార్ సవాల్
- రాముడిని కించపరిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని స్పష్టీకరణ - ప్రజాహిత యాత్రను అడ్డుకోవాలనుకుంటే ఖబడ్దార్
- 6 గ్యారంటీలను అమలు చేసే దమ్ములేక అరాచకాలు సృష్టిస్తారా - బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్

కరీంనగర్, ఫిబ్రవరి 27(నినాదం న్యూస్): ప్రజాహిత యాత్రకు అడ గడుగునా అడ్డంకులు సృష్టిస్తూ అరాచకాలు సృష్టించేందుకు యత్నిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్ కు సవాల్ విసిరారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి నేను ఏం చేశానో ప్రజలకు వివరిస్తూ ఎన్నికల్లోకి వెళుతున్నా. కేంద్రం ఎన్ని నిధులిచ్చిందో, మోదీ ఏం చేశారో చెబుతున్నా రాముడు అయోధ్యలో పుట్టారనడానికి ఆధారాలేమిటని కించపర్చే వారిని ప్రశ్నిస్తూ జనంలోకి వెళుతున్నా. మీకు దమ్ముంటే ఇదే మీ విధానాలతో, మీ నినాదాలతో ఎన్నికల్లోకి వెళ్లండి. కరీంనగర్ లో నేను ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటా. రాజకీయాల నుండి శాశ్వతంగా తప్పుకుంటా. కాంగ్రెస్ అభ్యర్థి ఓడిపోతే నువ్వు మంత్రి పదవికి రాజీనామా చేసి శాశ్వతంగా రాజకీయాల నుండి తప్పుకునేందుకు సిద్ధమా దమ్ముంటే నా సవాల్ ను స్వీకరించాలి" అంటూ బండి సంజయ్ కుమార్ సవాల్ విసిరారు. 6 గ్యారంటీలను అమలు చేయడం చేతగాక ప్రశాంతంగా ప్రజాహిత యాత్ర చేస్తుంటే కాంగ్రెస్ మూకలను పంపి విధ్వంసం సృష్టించాలనుకుంటే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని పొన్నం ప్రభాకర్ ను హెచ్చరించారు. గతంలో రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు పొన్నం ప్రభాకర్ ఆయనను తీవ్రంగా వ్యతిరేకించారని ఇప్పుడు కూడా ఇలాంటి విధ్వంసాలకు పాల్పడుతూ అరాచకాలు సృష్టిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తేలా చూస్తున్నారని మండిపడ్డారు. రేవంతన్నా పొన్నం పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో మలిదశ ప్రజాహిత్ర 2వ రోజు బొమ్మెనపల్లిలో ప్రారంభమై రాములపల్లెలోకి ప్రవేశించింది. ఈ సందర్భంగా హుస్నాబాద్ లో కాంగ్రెస్ మూకలు బీజేపీ ఫ్లెక్సీలు చింపివేస్తూ, బండి సంజయ్ దిష్టిబొమ్మలను దగ్ధం చేస్తున్న విషయాన్ని మీడియా ప్రతినిధులు ప్రస్తావించారు. అట్లాగే పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలు, ప్రజాహిత యాత్రను కాంగ్రెస్ అడ్డుకోనేందుకు చేస్తున్న యత్రాలను మీడియా ప్రస్తావించడంతో బండి సంజయ్ తీవ్రంగా స్పందించారు. ఆయనేమన్నారంటే ప్రజాహిత యాత్రను ప్రశాంతంగా కొనసాగిస్తున్నాం. మేం చేసిన అభివృద్ధి, మోదీ ప్రభుత్వం చేసిన పనులను, కేంద్రం ఈ నియోజకవర్గానికి వెచ్చించిన నిధులను వివరిస్తూ ప్రజాహిత యాత్రను కొనసాగిస్తున్నాం. కానీ ఇక్కడున్న మంత్రి ప్రతిసారి హల్ చల్ చేయాలని చూస్తున్నడు. ప్రతిదాంట్లో ఇన్ వాల్వ్ అవుతున్నడు. నాకో డౌటొస్తుంది. గతంలో రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ఆయనను వ్యతిరేకించారు. ఇప్పుడు సీఎంగా ఉన్నందున ప్రజలను రెచ్చగొడుతూ ఇట్లాంటి పనులు చేస్తున్నడేమో అనుమానం వస్తోంది. రేవంతన్నా జాగ్రత్తగా ఉండు నేనేమన్నా రాముడు అయోధ్యలో పుట్టారనడానికి ఆధారాలేందని అడిగే వాళ్లను అడిగిన రాముడు అయోధ్యలోనే పుట్టారని చరిత్ర చెబుతోంది. సాక్షాత్తు సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. అయినా ఆధారాల్లేందని వితండ వాదం చేస్తున్న వాళ్లను నేనడుగుతున్న మీరు మీ అమ్మకే పుట్టారనడానికి ఆధారాలేంది? అట్లాగే నేను కూడా మా అమ్మకే పుట్టాననడానికి ఆధారాలేంది అక్కడున్న నర్స్, డాక్టర్లు చెబితేనే కదా తెలిసేది నేను నిన్న కూడా అదే చెప్పిన అందులో తప్పేముందన్నారు.

మార్నింగ్ వాక్... రోగాలకు చెక్

వెల్గటూర్, ఫిబ్రవరి27 (నినాదం న్యూస్): ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు పెద్దలు.కానీ నేటి ఆధునిక జీవన శైలిలో శారీరక పటుత్వం కోల్పోతున్నారు నేటి యువత.ఉరుకుల పరుగుల జీవితం.. కాలంతో పోటీ పడుతూ సాగే జీవనం.. ఆధునిక యుగంలో జనాల నడత మారుతున్నది.నడకకు ప్రాధా న్యం పెరుగుతున్నది. పట్నాలకే పరిమితమైన ఉదయం పూట నడక పల్లెల్లోనూ తెల్లవారక ముందే రోడ్లు మైదానాలు యువత, వృద్ధులు, మహిళలు అనే తేడా లేకుండా సందడిగా కనిపిస్తున్నాయి. పల్లెల్లోనూ ఎముకలు కోరికే చలిని సైతం లెక్క చేయకుండా వేకువ జామునే నడకకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఆరోగ్యంగా ఉండటం కోసం, అలసట నుండి విముక్తి కోసం,రోగాల భారిన పడకుండా శారీరక పటుత్వం కోసం నడక వైపు మొగ్గు చూపుతున్నారు.ఇలాంటి తరుణంలో ప్రజల్లో మార్పు స్పష్టంగా కనిపిస్తుంది. నడక పై ప్రజల్లో ఉత్సాహం పెరుగుతుంది.వెల్గటూర్ మండల కేంద్రంలో తెల్లవారు జామునే జగిత్యాల రోడ్,కోటిలింగాల రోడ్ లలో ఉదయం పూట నడకరుల గుంపులు దర్శనమిస్తున్నాయి. యువకులు, వృద్ధులు, మహిళలు మార్నింగ్ వాక్ తో తమ ఆరోగ్యాలను కాపాడుకుంటున్నారు. ఉదయం పూట నడకతో రోజంతా ఉల్లాసంగా గడుపుతామని,వయసు రీత్యా వచ్చే వ్యాధులను అదుపులో ఉంచుకోవచ్చని మార్నింగ్ వాకర్స్ పేర్కొంటున్నారు.

మార్నింగ్ వాక్‌తో ఆరోగ్యం

- బుసార్తి గంగారాం

గత కొన్నేళ్లుగా మార్నింగ్ వాక్ చేస్తున్నాను. ముఖ్యంగా చలి కాలంలో ఉదయం పూట నడక ఆరోగ్యానికి చాలా మంచిది.నాతో పాటు చాలా మంది ఉదయమే మార్నింగ్ వాక్ చేస్తుంటాం.ఆహ్లాద కరమైన వాతావరణంలో అందరం కలిసి ప్రతీ రోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తాం.అనారోగ్యం భారిన పడకుండా ఉండాలంటే నడకే మంచిది.

ప్రియుడితో అక్ష ప్రేమపెళ్లి



'యువత', 'రైడ్' చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన అక్ష పార్దసాని పెళ్లి పీటలెక్కింది. తన ప్రియుడితో ఏడడుగులు వేశారు. బాలీవుడ్ సినిమాటోగ్రాఫర్ కౌశల్‌ని ఆమె ప్రేమ వివాహం చేసుకున్నారు. గతేడాది వీరి నిశ్చి తార్థం జరగ్గా.. ఫిబ్రవరి 26న గోవాలో డెస్టినేషన్ వెడ్డింగ్ చేసుకున్నారు. ఈ ఫొటోలను షేర్ చేసిన అక్ష.. 'మా ప్రార్థనలు ఫలించాయి. మేమిద్దరం ఒక్కటయ్యాం. దేవుడి దయతో పాటు మా ఇరు కుటుంబాల ఆశీర్వాదాలు మాకె ప్పుడూ ఉంటాయి' అని ఇన్‌స్టాలో క్యాప్షన్ పెట్టారు. దీంతో నెటిజన్లు, సెలబ్రిటీలు నూతన జంటకు శుభాకాంక్షలు చెబుతున్నారు. వీరి వివాహంలో పెళ్లి కొడుకు ఎంట్రీ ఫన్నీగా ఉండడంతో నెటిజన్లు సరదా కామెంట్స్ పెడు తున్నారు. కౌశల్ సినిమాటోగ్రాఫర్ కావడంతో మండపానికి కెమెరా క్రేన్‌పై ఎంట్రీ ఇచ్చాడు. దీంతో ఈ వీడియోలు ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. 'కెమెరా మ్యాన్ అనిపించుకున్నావ్', 'డిఫరెంట్ థాట్ ఇది' అంటూ కామెంట్స్ పెడుతున్నారు. చిన్నతనంలోనే మోడలింగ్ రంగంలోకి అడుగుపెట్టిన అక్ష.. ఇప్పటి వరకు 75కు పైగా వాణిజ్య ప్రకటనల్లో నటించారు. సినిమాలపై ఆసక్తితో 2004లో 'ముసాఫిర్' అనే చిత్రంతో బాలనటిగా ఇండస్ట్రీలో అడుగుపెట్టారు. మలయాళ చిత్రం 'గోల్'తో హీరోయిన్ గా పరిచయమైంది. తెలుగులో 'యువత', 'రైడ్', 'కందిరీగ', 'బెంగాల్ టైగర్', 'డిక్టేటర్', 'రాధా' వంటి చిత్రాల్లో నటించి మెప్పించారు. దక్షిణాదిలో మొత్తం 16 కు పైగా సినిమాల్లో నటించారు. ప్రస్తుతం బాలీవుడ్‌లో పలు వెబ్ సిరీస్‌లతో బిజీగా ఉన్నారు.

శరవేగంగా గేమ్‌ఛేంజర్ నిర్మాణం: మార్చి 27న రానున్న అప్‌డేట్

స్టార్స్ బర్త్‌డే వేడుకలు అంటే అభిమానుల కోలాహలం మామూలుగా ఉండదు. అదే రోజు అభిమానులకు తమ చిత్రాల అప్‌డేట్‌లతో ట్రీట్ ఇస్తుంటారు స్టార్ హీరోలు. ప్రచార చిత్రాలు, ఫస్ట్ లుక్, గ్లింప్స్, సింగిల్స్ పేరుతో రకరకాల అప్‌డేట్స్ అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపుతుంటారు. మార్చి నెలలో రామ్‌చరణ్ పుట్టినరోజు వస్తోంది. ఈ సందర్భంగా ఆయన నటిస్తున్న చిత్రాలకు సంబంధించి హంగామా షురూ కానుంది. మార్చి 27న రామ్‌చరణ్ పుట్టినరోజు సందర్భంగా 'గేమ్ ఛేంజర్' నుంచి తాజా అప్‌డేట్ రానుందని తెలుస్తోంది. శంకర్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమా చిత్రీకరణ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతోంది. సినిమాను ఈ ఏడాదిలోనే విడుదల చేయడానికి సన్నాహాలు జరుగు తున్నాయి. దసరా లేదా దీపావళి పండుగల సమయంలో విడుదల చేసే అవకాశం ఉందని నెట్టింట వార్తలు వైరల్ అవుతున్నాయి. అది ఎప్పుడనే విషయంపై చరణ్ పుట్టినరోజున స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే రామ్‌చరణ్ నటిస్తున్న గేమ్ ఛేంజర్' చిత్రానికి సంబంధించి పలు వార్తలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. 'గేమ్ ఛేంజర్' సినిమా గేమ్ ఛేంజింగ్ మూమెంట్ కానుందని, 'ఇందులో రామ్‌చరణ్ మాస్, క్లాస్, రగ్డ్, అఫీషియల్ ఇలా ఒక మనిషి జీవితంలో ఎన్ని రకాలుగా ఉండగలడో అన్ని రకాలుగా ఈ చిత్రంలో కనిపిస్తాడు' అని రచయిత సాయి మాధవ్ బుర్రా ఓ ఇంటర్వ్యూలో చెప్పిన వీడియో క్లిప్ ట్రెండ్ అవుతోంది. మరో నటి కారుణ్య గేమ్ ఛేంజర్ నెక్స్ట్ లెవల్‌లో ఉంటుందని తెలిపారు. ఈ చిత్రాన్ని శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్‌రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. బ్లాక్‌బస్టర్ 'ఆర్ఆర్ఆర్' తర్వాత మెగా పవర్‌స్టార్ రామ్‌చరణ్ హీరోగా శంకర్ దర్శకత్వంలో ప్రస్తుతం గేమ్ చేంజర్ సినిమా రాబోతున్న సంగతి తెలిసిందే. ఈ పొలిటికల్ డ్రామాకి సంబంధించిన అప్‌డేట్‌ల కోసం రామ్‌చరణ్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం చరణ్ పుట్టినరోజు సందర్భంగా మార్చి 27న గేమ్ ఛేంజర్ సినిమాను విడుదల చేసే అవకాశం ఉందని తెలిసింది. త్వరలో దీనిపై అధికారిక ప్రకటన రానుందట. కాగా కియారా అద్వానీ ఈ చిత్రంలో కథానాయికగా నటిస్తుండగా, అంజలి, శ్రీకాంత్, ఎస్‌జె సూర్య, నవీన్ చంద్ర వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

అందం ఆరబోసిన... రుహానీ శర్మ

రుహానీ శర్మ తెలుగునాట ఇప్పుడు ఎక్కువగా చేస్తున్న నటి ఈ ముద్దుగుమ్మనే. సుశాంత్ హీరోగా వచ్చిన చిలసౌ చిత్రంతో తెలుగు ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఈ హిమాచల్ సుందరి ఆ తర్వాత హిట , నూటొక్క జిల్లాల అందగాడు, హర్, డర్టీ హరి వంటి చిత్రాలతో పాటు సంక్రాంతికి విడుదలైన సైంధవ్, మార్చిలో విడుదల కానున్న ఆపరేషన్ వాలంటైన్ చిత్రాలలోను నటించింది. గ్లామర్ విషయంలో ఎలాంటి మోహమాటం లేని ఈ అమ్మడు హీరోయిన్ గానే చేస్తా అని మడి కట్టుకోని కూర్చోకుండా వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ వెళ్తోన్న ఈ చిన్నది ప్రస్తుతం తెలుగులో బిజీ ఆర్టిస్ట్‌గా మారింది. ఆమె హీరోయిన్‌గా నటించిన శ్రీరంగ నీతులు త్వరలో విడుదల కానుండగా మరో నాలుగైదు చిత్రాలు, వెబ్ సిరీస్‌లు లైన్‌లో పెట్టింది. ఇక తను చేసే పాత్రల్లో అవసరమైతే అంతకుమించి అనేలా అంగాంగ ప్రదర్శనలు, ఇంటిమేట్ సన్నివేశాలలోనూ ఎలాంటి జంకు లేకుండా నటించడం ఈ అమ్మడి ప్రత్యేకత. ఇప్పటికే తన గ్లామర్ షోతో, బోల్డ్ యాక్టింగ్‌తో తనకంటూ సపరేటు అభిమాన వర్గాన్ని సంపాదించుకున్న రుహనీ. సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది. నిత్యం తను పాల్గొనే ఫొటో షూట్లతో పాటు, విహారయాత్రల ఫొటోలను, షేర్ చేస్తూ కుర్రకారుకు నిద్రను దూరం చేస్తోంది. తాజాగా కాసేపటి క్రితం అంతకుమించి అనేలాంటి ఫొటోలను షేర్ చేయగా ఆ ఫొటోలు సోషల్‌మీడియాకు పట్టిన బూజును దులిపేస్తున్నాయి.

సినిమా నినాదం

టాలీవుడ్‌లో డ్రగ్స్ కలకలం

రాడిసన్‌కు వెళ్లిన మాట వాస్తవమేనన్న క్రిష్

టాలీవుడ్‌లో డ్రగ్స్ కలకలం మరోసారి తెరపైకి వచ్చింది. గచ్చిబౌలి రాడిసన్ హోటల్ డ్రగ్స్ కేసులో పలువురు సినీ ప్రముఖుల పేరు తెరపైకి వస్తున్నాయి. ఇప్పటికే హీరోయిన్ కుషిత కళ్ళపు చెల్లెలు లిషి గణెలిష్ పేరు వెలుగులోకి వచ్చింది. తాజాగా టాలీవుడ్ దర్శకుడు క్రిష్ జాగర్లమూడి పేరు కూడా తెరపైకి వచ్చింది. రాడిసన్ డ్రగ్స్ కేసు వ్యవహారంలో 9 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. వీరందరికీ కొకైన్ విక్రయించిన అబ్బాస్ అలీపై కూడా గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు నిర్వహించిన దాడుల్లో మంజీరా గ్రూప్ డైరెక్టర్ వివేకానంద అనే వ్యక్తితో పాటు పలువురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వివేకానంద నిర్వహించిన పార్టీలో దర్శకుడు క్రిష్ ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. డ్రగ్స్ పెడ్లర్ అబ్బాస్ ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో కూడా క్రిష్ పేరు ఉన్నట్లు తేలింది. అయితే దీనిపై క్రిష్ స్పందించారు. 'నేను ఆ హోటల్‌కు వెళ్లిన మాట నిజమే. స్నేహితుల్ని కలవ డానికి మాత్రం వెళ్లాను. సాయంత్రం అరగంట ఉండి 6.45 నిమిషాలకు నేను హోటల్ నుంచి బయటకు వచ్చేశాను. ఈ విషయం పోలీసులు కూడా తెలియజేశాను. దీనిపై నన్ను ఒక స్టేట్‌మెంట్ అడిగారు అని క్రిష్ తెలిపారు. అయితే టాలీవుడ్ తారల డ్రగ్స్‌పై పోలీసులు దృష్టి సారించడం కలకలం రేపుతోంది. ఎప్పుడు ఎవరి పేరు బయటకు రానుందో అని ఉత్కంఠగా ఉంది.

మహాభారతంతో మొదలు కానున్న కల్కి కథ

ప్రభాస్ కథానాయకుడిగా నటిస్తున్న సోషియో ఫాంటసీ చిత్రం 'కల్కి 2898 ఏడీ' నిర్మాణం నుంచే ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నది. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ తుదిదశకు చేరుకుంది. మే 9న ప్రేక్షకుల ముందుకురానుంది. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టీజర్ గ్లింప్స్‌తో పాటు ఇటీవల విడుదల చేసిన 'జస్ట్ ది వార్మ్ అప్' వీడియోకు అద్భుతమైన స్పందన లభించింది. తాజాగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న చిత్ర దర్శకుడు నాగ్‌అశ్విన్ సినిమా టైటిల్‌తో పాటు కథాంశంలోని ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు. ఈ సినిమా కథ మహాభారత కాలంలో మొదలై 2898 కాలంలో ముగుస్తుందని చెప్పారు. గతంలో ప్రారంభమై భవిష్యత్తులో ముగుస్తుంది కాబట్టి ఈ టైటిల్ పెట్టామని తెలిపారు. ఆయన మాట్లాడుతూ '6000 సంవత్సరాల కాల వ్యవధిలో జరిగే కథ ఇది. భూత, భవిష్యత్ కాలాలను ఆవిష్కరిస్తూ ఓ సరికొత్త ప్రపంచాన్ని సృష్టించాం. ప్రతి సన్నివేశంలో భారతీయత ఉట్టిపడుతుంది. హాలీవుడ్ సైన్స్ ఫిక్షన్ చిత్రం 'బ్లేడ్ రన్నర్'తో ఈ సినిమాకు ఎలాంటి పోలికలు ఉండవు. ఈ సినిమా ఛాయలు ఏమాత్రం కనిపించకుండా జాగ్రత్తలు తీసుకున్నాం' అని చెప్పారు. ఈ చిత్రంలో అమితాబ్‌బచ్చన్, కమల్‌హాసన్, దీపికా పడుకోన్ వంటి అగ్ర తారలు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741